ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-2-2026 సోమవారం సంపుటి: 31 సంచిక: 362 పేజీలు: 12 వెల: 6.50

మహిళా సంఘాల బలోపేతానికి 'షీమార్ట్'లు

9లో

ఐదు మెడికల్ హబ్‌లు, లక్ష ఎహెచ్‌పిలు

ఉన్నత విద్య కోసం మరో పథకం

పావలా వడ్డీకే రూ.10లక్షల రుణం



విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు మరో పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఇది ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులుగా వరంగా మారుతుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.

ఉన్నత విద్య కోసం విద్యార్థులు రుణాలు తీసుకోవడానికి ఎటువంటి సెక్యూరిటీ అవసరం లేకుండా, పావలా వడ్డీకే రుణాలను ప్రభుత్వం అందిస్తుందని, ఆ పావలా వడ్డీ భారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ప్రస్తుతం దీనిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం కోసం కసరత్తు చేస్తున్నారు.ఇప్పటికే ఏపీలోని విద్యార్థులకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ క్రమంలోనే కేంద్రం అమలు చేసే పీఎం విద్యాలక్ష్మి పథకంతో దీనిని అనుసంధానం చేసి విద్యార్థులకు వెసులుబాటు కల్పించనున్నారు.

కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం అందుబాటులోకి తీసుకు వచ్చిన పీఎం విద్యాలక్ష్మి పథకం కింద పదిలక్షల రూపాయల వరకు లోన్ తీసుకోవచ్చు.

నాలుగున్నర లక్షల లోన్ పైన ప్రభుత్వమే వడ్డీని భరిస్తుంది. ఇక ఈ లోన్ విషయంలో అర్హత ఉన్న వారికి మూడు విడతల్లో రుణాలను ఇస్తుంది. వీరికి మూడు విడతల్లో రుణాలు మంజూరు కానీ పక్షంలో 15 రోజులలోగా ఈమెయిల్ ద్వారా సమాచారం అందుతుంది.

ఈ పథకం కింద విదేశాలలో విద్యను అభ్యసించాలి అనుకునే వారు కూడా దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది.

3 కర్తవ్యాల కొత్త పద్దు



ఆదివారం పార్లమెంటుకు బడ్జెట్‌ను సమర్పిస్తున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

ధరలు తగ్గేవి..

విదేశీ పర్యాటక ప్యాకేజీలు, విదేశీ విద్య, సోలార్ ప్యానెల్స్, కేన్సర్ తదితర ప్రాణాధార 17 ఔషధాలు, అణు విద్యుత్ పరికరాలు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, భారత్‌లో తయారయ్యే స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లెట్లు

పెరిగేవి..

విలాసవంతమైన వాచ్‌లు, ఆల్కహాల్, సిగరెట్లు, పాన్ మసాలా, కాఫీ రోస్టింగ్ యంత్రాలు, కొన్ని రకాల ఎరువులు, కెమెరాలు. ఆదాయం వివరాలు సరిగా చూపని వారికి విధించే జరిమానా 100% పెంపు

2026-27 కేంద్రబడ్జెట్‌లో 6 కీలకరంగాల్లో సంస్కరణలు

మొత్తం బడ్జెట్: రూ.53.47లక్షల కోట్లు

రెవెన్యూ వసూళ్లు: రూ.35.33లక్షల కోట్లు

ద్రవ్యలోటు: 4.3%గా అంచనా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1: కొత్త ఆర్థికసంవత్సరానికి గాను ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ రూ.53.47 లక్షలకోట్లతోకూడిన బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించారు. గత ఏడాది బడ్జెట్ అంచనాలతోపోలిస్తే స్వల్పంగా బడ్జెట్ స్వరూపం మారింది. ఆదాయ వనరులు రూ.35,33,150 కోట్లు కాగా మూలధన రాబడులే రూ.18,14,165 కోట్లుగా ఉన్నాయి. ఈ మొత్తం రాబడులు 53,47,315 కోట్లుగా పద్దుల్లో పేర్కొన్నారు.ఇక మొత్తంవ్యయం కూడా గత యేడాదితో పోలిస్తే సమాంతరంగాపెరుగుతూ వచ్చింది. గత ఏడాది బడ్జెట్ సవరణ అంచనాల్లో రూ. 49,64,842 కోట్లుగా ఉంటే ఈ ఏడాది బడ్జెట్ అంచనాలు రూ.53,47,315 >>2

ఇది సంస్కరణల ఎక్స్‌ప్రెస్

బడ్జెట్‌పై ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: "నేటి బడ్జెటు చరిత్రాత్మకమైందనీ, దేశ మహిళల సాధికార భావనకు ఇది అద్దం పడుతోందనీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్ణించారు. భవిష్యత్తుకు రోడ్ మ్యాప్‌గా నిలుస్తుందని చెప్పారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. చరిత్రాత్మక బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మహిళా ఆర్థిక మంత్రిగా వరుసగా తొమ్మిదో సారి దేశ బడ్జెటును ప్రవేశపెట్టి, రికార్డును నెలకొల్పారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ప్రధాని మోడీ తన స్పందనను >>2

ఎపికి భారీ కేటాయింపులు

విజయవాడ,ఫిబ్రవరి 1, ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ అభివృద్ధికి తాజా బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారీగానే నిధులు కేటాయించారు. అమరావతి రాజధాని అభివృద్ధికి (ఏడీబీ నిధులు) రూ.1128.91 కోట్లు.అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కోసం (జపాన్ నిధులు) రూ.432.09 కోట్లు ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్టులకు రూ.500.99 కోట్లు ఏపీ పట్టణ మంచి, మురుగు నీటిపారుదల నిర్వహణకు రూ.800 కోట్లు ప్రకృతి వ్యవసాయానికి రూ.155.32 కోట్లు రహదారులు, వంతెనల పునర్‌నిర్మాణం కోసం రూ.350 కోట్లు కేటాయించారు.కేంద్ర బడ్జెట్‌లో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీకి సంబంధించి పలు కీలక ప్రకటనలను చేశారు. ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేందుకు చర్యలు తీసుకుంటామని నిర్మలా సీతారామన్ తెలిపారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం 4 రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ మేరకు బడ్జెట్ ప్రసంగంలో ఆమె పేర్కొన్నారు. ఏపీ, ఒడిశా, కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో ప్రత్యేక మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్ నెలకొల్పుతామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మైక్రోవేవ్ , సోలార్ ప్యానళ్లు, క్యాన్సర్ ఔషధాలపై పన్నులు తగ్గిస్తున్నామన్నారు. సెంట్రల్ ఎక్సైజ్ నుంచి బయో గ్యాస్ ద్వారా ఉత్పత్తి అయ్యే సీఎన్ జీకి >>2

దిశను మార్చే బడ్జెట్

భారతీయుల ఆశలకు అనుగుణంగా ఉంది

ప్రధాని మోడీ, ఆర్థికమంత్రికి అభినందనలు

రైల్వేకారిడార్‌లతో ముఖ్య నగరాల అభివృద్ధి

కుప్పంలో మీడియాతో సిఎం చంద్రబాబు

కుప్పం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం యొక్క నూతన బడ్జెట్ దేశం యొక్క దిశ, గతి మార్చేలా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో సిఎం చంద్రబాబునాయుడు మీడియా సమావేశంలో ప్రసంగించారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్ భారతీయుల ఆశలకు అనుగుణంగా ఉందని దూరదృష్టితో రూపొందించిన బడ్జెట్ అని సిఎం హర్షం వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహ దపడుతుందన్నారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువతకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ,ఆర్థికమంత్రిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త బడ్జెట్‌తో దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.సంపద సృష్టితో జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పాలసీలకు నూతన బడ్జెట్ వెసులుబాటు కల్పించేలా ఉందన్నారు. రాష్ట్రానికి సంబంధించి మూడు హైస్పీడ్ రైల్ కారిడార్‌లు రావడం శుభపరిణామమన్నారు. హైదరాబాద్ - బెంగళూరు, హైదరాబాద్ -చెన్నై, బెంగళూరు - చెన్నై కారిడార్‌లతో రాజధాని అమరావతి, తిరుపతి నగరాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. హైస్పీడ్ రైల్ కారిడార్‌లో తిరుపతి కనెక్టివిటీకై కేంద్రాన్ని కోరుతామని సిఎం పేర్కొన్నారు. డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్‌లో సైతం ఎపి ఉందన్నారు. దీంతో బీచ్‌శ్యాండ్, మిన రల్స్, డిఫెన్స్‌కు అవసరమైన సామగ్రి అందించే అవకాశం కలగడం శుభపరిణామమన్నారు. అలాగే ఐఎస్ఎన్ 2.0 సెమీకండక్టర్ యూనిట్‌కు40వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.బడ్జెట్‌లో టెక్స్‌టైల్ రంగం, టూరిజం, హాస్పిటాలిటీకి ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ఉపాధి అవకాశాలకు టూరిజం రంగం దోహదపడుతుందన్నారు. టూరిజంలో ఎపి బెస్ట్‌గా ఉందని సిఎం పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో అరకు రీజియన్, పులికాట్ సరస్సులకు నిధులు కేటాయించారన్నారు. కాజూ,కోకోనట్, శాండల్ వుడ్‌లకు ప్రాధాన్యత కల్పించారన్నారు. పన్నుల రాయితీ డేటా సెంటర్లకు 2047 దాకా ఇవ్వడం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తద్వారా భారతదేశం డేటా సెంటర్ల హబ్‌గా మారుతుందన్నారు. ఈస్ట్‌కోస్ట్ కారిడార్‌తో లాజిస్టిక్స్ పరంగా గణనీయమైన వృద్ధి నమోదవుతుందన్నారు.1000కి.మీ.ల తీరప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.డీప్ టెక్నాలజీకి పదివేల కోట్లు కేటాయించడం జరి గిందన్నారు. ఎంఎస్ఎంఇలకు కేంద్రం 75శాతం క్రెడిట్ గ్యారెంటీ నిర్ణయించిందని రాష్ట్రం తరపున 20శాతంఇస్తున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధిలో మరో దిశగా అడుగులు : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అభివృద్ధిలో మరో దిశగా అడుగులు వేసేలా ఉందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.పట్టణాల అభివృద్ధి, గ్రోత్ సెంటర్లకు నిధులు బడ్జెట్‌లో కేటాయించారన్నారు. తద్వారా వైజాగ్ గ్రోత్ రీజియన్‌గా అమరావతి, తిరుపతి నగరాలు ఎకనమిక్ రీజియన్లుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. రీజనల్ మెడికల్, ఆయుష్ హబ్‌లకు నిధులు కేటాయించారన్నారు. వీటితోపాటు అల్లోపతిని సమన్వయం చేసుకుంటే ఆరోగ్య విప్లవంవస్తుం దన్నారు.కార్పోరేట్ మిత్రను బడ్జెట్‌లో పెట్టారన్నారు.స్పీడ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు వెళ్లేలా మరిన్ని సంస్కరణలు రావాలన్నారు. ఇప్పటికే జిఎస్టీ, కార్మిక సంస్కరణలు తెచ్చారన్నారు. ఇటీవల కేంద్రం యూరోపియన్ యూనియన్‌తో చేసుకున్న ఒప్పందం ఎంతో చారిత్రకమైందన్నారు.

ఎఐ యూనివర్సిటీ ప్రారంభిస్తాం : రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఎఐ) యూనివర్సిటీని ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ వర్సిటీ హైదరాబాద్‌లోని ఐబిఎంలో స్వయంప్రతిపత్తి హోదాతో ఉంటుందన్నారు.ఎఐ లివింగ్ ల్యాబ్స్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో స్పేస్, డ్రోన్‌సిటీలతో పాటు కెమికల్ పార్క్‌ను ఏర్పాటుచేశామని సిఎం చెప్పారు. స్పీడ్ ఆఫ్ డెలివర్ ఇన్ గవర్నెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

టిటిడి ఇఒ సింఘాల్‌పై బదలీ వేటు

అదనపు ఇఒ వెంకయ్య చౌదరికి బాధ్యతలు

ప్రభుత్వ ఆదేశాలు పాటించాల్సిందేనన్న సింఘాల్

తిరుమల, ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో 2019లో టెండర్ నిబంధనలు సడలించి,ఇష్టానుసారం వ్యవహరించారనే సిబిఐ సిట్ అధికారుల నివేదికలు ప్రామాణికంగా అప్పటి, ప్రస్తుతం టిటిడి ఇఒగా కొనసాగుతున్న అనిల్‌కుమార్ సింఘాల్‌పై ప్రభుత్వం బదలీ వేటువేసింది. ఆదివారం మధ్యాహ్నం రాష్ట్రప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందగానే ఆగమేఘాలపై ఆయన ఇఒ పదవి నుండి తప్పుకుని ఇన్‌ఛార్జి ఇఒగా ప్రస్తుత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి ఆయన అదనపు >>2

2లో

టిటిడి కొత్త ఇఒగా ముద్దాడ రవిచంద్ర

పిపిపి విధానంలో 12 రోడ్ల విస్తరణ

విజయవాడ,ఫిబ్రవరి1. ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పీపీపీ) విధానంలో నగరాల్లో రోడ్లను అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలు కీలక ప్రాంతాల్లో, రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రహదారులు, ప్రధాన కూడళ్లలో పీపీపీ విధానంలో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. సీఎం ఆదేశాలతో ఇప్పటికే కొన్నిచోట్ల డీపీఆర్ లు సైతం అధికారులు సిద్ధం చేశారు. ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పీపీపీ రోడ్లు నిర్మాణంలో భాగస్వామం వహించే ప్రైవేటు నిర్మాణ సంస్థలు 15-30 ఏళ్లపాటు నిర్వహణ బాధ్యతలు వారే చేపడతారు. ఆర్‌అండ్‌బీ రహదారుల్లో వాహన రద్దీ అత్యధికంగా ఉన్న 12 రాష్ట్ర రోడ్లను విస్తరించనున్నారు.పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేపట్టే రహదారులకు రూ.5,233 కోట్లు నిర్మాణ అంచనాగా ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానం . హైబ్రీడ్ యాన్యుటీ మోడల్ (హాం)లలో ఈ రోడ్ల విస్తరణకు అధికారులు 2 ప్రతిపాదనలు ఇచ్చారు. పీపీపీ విధానంలో విస్తరణకు ప్రభుత్వం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో 709 కిలో మీటర్ల పనులు చేపట్టనున్నారు. కొన్ని రోడ్లను 4 లైన్లు, మరికొన్నింటిని 10 మీటర్ల వెడల్పుతో 2 లైన్లుగా విస్తరించనున్నారు. తొలుత పీపీపీ విధానంలో 18 రోడ్లను విస్తరించాలని భావించారు. అదే విధంగా సలహా సంస్థ ద్వారా అధ్యయనం కూడా చేయించారు. వీటిలో 12 రహదారుల విస్తరణకు అవకాశం ఉందని తేలింది. మిగిలిన 6 రోడ్లను విస్తరిస్తే కాంట్రాక్టర్లకు గిట్టుబాటు కాదని, వయబిలిటీ గ్యాప్ ఫండ్‌గా ప్రభుత్వం >>2

జోగి రమేష్ ఇంటికి నిప్పు

ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత

విజయవాడ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: సీఎం చంద్రబాబు , మంత్రి లోకేశ్‌పై నిన్న అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నేత జోగి రమేశ్‌కు వ్యాఖ్యాల పట్ల టీడీపీ శ్రేణులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసాయి. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు జోగి ఇంటికి నిప్పంటించారు. భారీగా మోహరించిన పోలీసులు ఆందోళనకారులను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మైలవరం, విజయవాడడ పశ్చిమ, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం ప్రాంతాల నుంచి తెదేపా కార్యకర్తల భారీగా తరలి రావడంతో ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత నెలకొంది. తెదేపా శ్రేణులు ముట్టడికి వస్తున్నాయని తెలిసి జోగి రమేష్ ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. ఆయన తండ్రి జోగి మోహనరావు, సతీమణి శకుంతల దేవి, చిన్న కుమారుడు రోహిత్, దాడి సమయంలో ఇంట్లోనే ఉన్నారు. దాడి సమాచారం తెలుసుకుని వైకాపా శ్రేణులు కూడా అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అప్రమత్తమై ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. వైకాపా నేతలు, కార్యకర్తలు జోగి నివాసంలోకి వెళ్లగా తెదేపా కార్యకర్తలు ఇబ్రహీంపట్నం రింగ్ వద్దకు చేరుకుని >>2

కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్రానికి గణనీయమైన మేలు: మంత్రి లోకేశ్

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: భారతదేశ వేగవంతమైన అభివృద్ధి లక్ష్యాలకు, దీర్ఘకాలిక ఆకాంక్షలను అనుగుణంగా కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు గణనీయమైన మేలు జరగనుందని అభిప్రాయపడ్డారు. క్రిటికల్ మినరల్స్ కారిడార్, హైస్పీడ్ రైలు అనుసంధానం, డేటా సెంటర్లకు పన్ను ప్రోత్సాహకాలు, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి మరింత బలమైన ప్రోత్సాహం ఇస్తుందన్నారు. పర్యాటక రంగంపై నూతన దృష్టి వంటి కీలక అంశాలు ఇందులో ఉన్నాయని సంతోషం వ్యక్తంచేశారు. ఈ బడ్జెట్‌ను సమర్థవంతంగా వినియోగించుకొని పెట్టుబడులను వేగవం తం చేయడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఆంధ్రప్రదేశ్ తదుపరి అభివృద్ధి దశకు శక్తినివ్వడం కోసం కృషి చేస్తామని వెల్లడించారు.

2-2Pg2exHNWMJQE 2_2-2Pg2exHNWMJQE.qxd 02/Feb/26 12:03 AM Page 1

3 కర్తవ్యాల కొత్త పద్దు

>> కోట్లుగా ఉంటాయని ఆర్థికమంత్రి వివరించారు. ఇక మూలధన వ్యయం ఈ సారం గణనీయంగా పెరిగింది. గత ఏడాది సవరించిన అంచనాలకంటే ఈసారి బడ్జెట్ అంచనాలు రూ.17,14,523 కోట్లుగా ఉన్నాయి. ఇక రెవెన్యూలోటు రూ.5,92,344 కోట్లుగా ఉంటే ప్రభావిత రెవెన్యూ లోటు రూ.99,642 కోట్లుగా అంచనావేసారు. ఇక ఆర్థికలోటు ఈసారి రూ.16,95,768 కోట్లుగాచూపించారు. రుణేతర రాబడులు వ్యయం మొత్తం 53.5 లక్షలకోట్లుగా అంచనావేసారు. వీటిలో రుణేతర రాబడులు 36.5 లక్షలుకోట్లుగా అంచనావేసారు. కేంద్రం నికర పన్నురాబడులు రూ.28.7 లక్షలకోట్లు ఉంటాయని అంచనాగా ఉంది. మార్కెట్లనుంచి రుణసమీకరణలు రూ.11.7 లక్షలకోట్లవరకూ ఉంటాయని బడ్జెట్‌లోప్రస్తావించారు. సవరించిన మొత్తం వ్యయం రూ.49.6 లక్షలకోట్లుగా ఉంటుంది. వాటిలోమూలధన వ్యయం రూ.11 లక్షలకోట్లు దాటింది. అంటే ఈసారి మూలధన వ్యయాన్ని గణనీయంగా పెంచింది. ఆర్థికలోటును 2026-27 ఆర్థికసంవత్సరానికి స్థూల దేశీయోత్పత్తిలో 4.3శాతంగా ఉంటుందని పద్దుల్లో చూపించారు. 2025-26లో ఆర్థికలోటు బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా 4.4శాతంగానే చూపించారు. ఇక రుణం, జిడిపి నిష్పత్తినిచూస్తే కొత్త సంవత్సరంలో జిడిపిలో 55.6శాతంగా ఉంటుందని అంచనావేసారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌ప్రసంగంలో కొత్త పార్లమెంటుభవనం కర్తవ్యభవన్‌లో మొట్టమొదటి బడ్జెట్‌అని చెపుతూ మూడు కర్తవ్యాలదిశగా తమ బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. సుస్థిర ఆర్థికవృద్ధి, ఉత్పాదకతను పెంచుకోవడం, పోటీతత్వానికి అనుగుణంగా సామర్థ్యం పెంపు, గ్లోబల్ అనిశ్చితిని మనకు అనుకూలంగా మార్చుకోవడం ప్రధానలక్ష్యంగా ఉంచుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ సామర్థ్యం పెంచుకోడానికి అనువైన వాతావరణం కల్పించడంతోపాటు భారత్ ఆర్థికవృద్ధి బాటలో ప్రజలను భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉందని ఆర్థిక మంత్రి వివరించారు. సబ్‌కాసాత్‌సబ్‌కా వికాస్ లక్ష్యంగాచేసుకుని వికసిత్‌భారత్ లక్ష్యసాధన దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆర్థికమంత్రి వివరించారు. కేంద్రంనుంచి నికర పన్ను వసూళ్లు 28.7 లక్షలకోట్లుగా ఉన్నాయి. మార్కెట్లనుంచి రుణసమీకరణలు మొత్తం రూ.17.2 లక్షలకోట్లవరకూ ఉండవచ్చని వీటిలో సెక్యూరిటీలపరంగా కూడా రూ.11.7 లక్షలకోట్లమొత్తం ఉందన్నారు.

ఆపరేషన్‌సిందూర్ సామర్థ్యంతో రక్షణ వ్యయాన్ని మరింతగాపెంచారు. కొత్త బడ్జెట్‌లో రూ.7.85 లక్షలకోట్లు కేటాయించారు. గత ఏడాది బడ్జెట్‌లో కేటాయింపులు రూ.6.81 లక్షలకోట్లకంటే ఎనిమిదిశాతం ఎక్కువగా ఉంది. ఇక ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి కొత్త ఆదాయపు పన్నుచట్టం అమలులోకి వస్తుందని కేంద్ర మంత్రి ప్రకటించారు.

శాఖల వారీగా కేటాయింపులు (రూ.కోట్లలో)

ఆర్థికశాఖ	రూ.19,72,509.48
రక్షణశాఖ	రూ.7,84,678.28
రోడ్డురవాణా హైవేలు..	రూ.3,09,875.30
రైల్వేలు	రూ.2,81,377.32
హోం వ్యవహారాలు	రూ.2,55,233.53
వినియోగరంగం	
ఆహార ప్రజాపంపిణీ	రూ.2,39,521.37
రసాయనాలు	
ఎరువులు	రూ.17,70,061.47
వ్యవసాయం	
రైతు సంక్షేమం	రూ.1,40,528.78
విద్యశాఖ	రూ.1,39,289.48
ఆరోగ్యం	
కుటుంబసంక్షేమం	రూ.1,06,530.42
కమ్యూనికేషన్లు	రూ.1,02,267.02
జల్‌శక్తి	రూ.94,807.84
హౌసింగ్	రూ.85,522.39
సైన్స్ టెక్నాలజీ	రూ.38,260.94
పునరుత్పత్తి విద్యుత్	రూ.32,914.67
కార్మిక, ఉపాధిరంగం	రూ.32,666.31
పెట్రోలియం, గ్యాస్	రూ.30,44.3.22
విద్యుత్	రూ.29,996,85
మహిళా శిశుసంక్షేమం.	రూ.38,183.06
ఎంఎస్‌ఎంఇ రంగం	రూ.24,566.27
అణువిద్యుత్	రూ.24,123.92
విదేశాంగశాఖ	రూ.22,118.97
ఎలక్ట్రానిక్స్ ఐటీశాఖ	రూ.21,632.96
వాణిజ్యం పరిశ్రమలు	రూ.17,843.90
గిరిజన వ్యవహారాలు	రూ.15,421.97
సామాజిక న్యాయం	
సాధికారత	రూ.15,357.31
ఖగోళ అంతరిక్షవిభాగం	రూ.13,705.63
వృత్తినైపుణ్యం	రూ.9885.80
మత్స్య,పశుసంవర్థకశాఖ	రూ.8915.26
భారీ పరిశ్రమలు	రూ.7839.90
ఈశాన్యరాష్ట్రాలఅభివృద్ధి	రూ.6812.30
కార్పొరేట్ వ్యవహారాలు	రూ.5561.86
న్యాయశాఖ	రూ.5513.39
అర్థగణాంకశాఖ	రూ.5502.89
వస్త్రపరిశ్రమ	రూ.5279.01
ఓడరేవులు,వాటర్‌వేస్	రూ.5164.80
యువజన, క్రీడలు	రూ.4479.88
ఆయుష్	రూ.4408.93
ఆహారశుద్ధిపరిశ్రమలు	రూ.4064.16
గనులశాఖ	రూ.3806.45
ఎర్త్‌సైన్సెస్	రూ.3789.23
పర్యావరణం, అడవులు	
వాతావరణ మార్పులు	రూ.3759.46
బొగ్గు	రూ.3635.32
సాంస్కృతికం	రూ.3416.63
మైనార్టీ వ్యవహారాలు	రూ.3,400
ప్రజాఫిర్యాదులు	
పింఛన్లు	రూ.2662.01
పర్యాటకరంగం	రూ.2438.40
పౌరవిమానయానం	రూ.2102.87
ప్రెసిడెంట్,పార్లమెంట్	
యుపిఎస్‌సి	రూ.2083.83
సహకారరంగం	రూ.1744.74
ప్రణాళికా విభాగం	రూ.1232.16
పంచాయితీరాజ్	రూ.1190.16
ఉక్కుపరిశ్రమలు	రూ.443.18
పార్లమెంటరీ వ్యవహారాలు	రూ.68.45

ఆదివారం శాంతిపురం మండలం తుమ్మిశి వద్ద సంజీవని ప్రాజెక్టు గురించి ప్రజలతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

శ్రీవారితో పెట్టుకుంటే ఈ జన్మలోనే శిక్ష: సిఎం చంద్రబాబు

కుప్పం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామితో ఎవరైనా పెట్టుకుంటే ఈ జన్మలోనే శిక్ష ఉంటుందని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో మీడియా సమావేశం సందర్భంగా సిఎం తిరుమలడ్డూ వివాదంపై పాత్రికేయులతో మాట్లాడారు. తిరుమల శ్రీవారు తమ కులదైవం అని తాను నమ్మే దేవుడని పేర్కొన్నారు. తిరుమలకు పూర్వవైభవం తేవాలని కృషి చేస్తున్నటు చెప్పారు కల్తీ నెయ్యి వ్యవహారంలో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డిడిబి)నివేదికఅందించిందని అందులో కల్తీ నెయ్యి అని నివేదికలో పేర్కొన్నారన్నారు. దీనిపై సిట్ దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వగా తాను క్షమాపణలు చెప్పాలని నానాయాగీ చేశారన్నారు. తాను సిఎంగా ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా శ్రీవారి దర్శనం కోసం మహాద్వారం గుండా వెళ్లే అవకాశం ఉన్నా తాను వెళ్లనన్నారు. సామాన్యభక్తుడిగానే స్వామివారి దర్శనానికి వెళ్తానని పేర్కొన్నారు. అపచారం, మహాపాపం చేసి కప్పిపుచ్చుకునేందుకు తిరిగి తనపైనే దాడి చేస్తున్నారన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తున్నా: డి.సిఎం పవన్

విజయవాడ.ఫిబ్రవరి 1, ప్రభాతవార్తప్రతినిధి: ప్రధాని నరేంద్రమోదీ దార్శనిక నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం సమర్పించిన 2026- 2027 కేంద్ర బడ్జెట్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. భారతదేశ ఆర్థిక పునాదులను బలోపేతం చేసే భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని సంస్కరణల ఆధారిత, యువత ప్రేరేపిత బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని తాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానుని తెలిపారు.ఈ బడ్జెట్ భారతదేశం ..వికసిత్ భారత్ వైపు ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ఉపాధి కల్పన, ఆవిష్కరణ, నగర ఆర్థిక ప్రాంతాలు, హైస్పీడ్ రైలు కారిడార్లపై ప్రాధాన్యత ప్రాంతాలు, రంగాల్లో వృద్ధిని పునర్నిర్మిస్తుందని పేర్కొన్నారు. ప్రధాన కేంద్రాలను అనుసంధానించే హై స్పీడ్ రైలు లింక్‌ల అభివృద్ధి ద్వారా.. మౌలిక సదుపాయాల కల్పనతో లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తుందని చెప్పారు. అలాగే స్థిరమైన రవాణాను ప్రోత్సహిస్తుందని వివరించారు. ఏపీ కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో అరుదైన భూమి కారిడార్లు, తూర్పు తీర పారిశ్రామిక కారిడార్, మెరుగైన ప్రజా మూలధన వ్యయం, మత్స్యకార అభివృద్ధి, తీరప్రాంత లాజిస్టిక్స్‌కు ప్రాధాన్యత ఇచ్చారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఏపీ వ్యాప్తంగా పెట్టుబడి వృద్ధి, పెద్ద ఎత్తున ఉపాధి, సమగ్ర అభివృద్ధిని సాధిస్తాయని తెలిపారు. రాష్ట్రాలకు సాధికారత కల్పించడం, మధ్యతరగతిని బలోపేతం చేయడం ద్వారా స్వావలంబనతో కూడిన భారతదేశాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

నేటి నుంచి మంత్రి నారాయణ నాలుగురోజుల విదేశీ పర్యటన

విజయవాడ.ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:అధికారిక పర్యటన కోసం మంత్రి నారాయణ యూకే, ఖతార్ లలో పర్యటించనున్నారు. ఈ నెల 2,3 తేదీల్లో లండన్, 4,5 తేదీల్లో దోహాలో మంత్రి పర్యటన చేయనున్నారు. మంత్రితో పాటు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్ వెళ్లనున్నారు. అమరావతి నిర్మాణంలో పలు ప్రాజెక్టుల అభివృద్ధికి లండన్, దోహాలో అధ్యయనానికి మంత్రి బృందం వెళ్తున్నట్లు సమాచారం. అమరావతిలో టూరిజం ప్రాజెక్టులు, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం పలు ప్రాంతాలను మంత్రి పరిశీలించనున్నారు. అనంతరం 5న అమరావతికి మంత్రి బృందం చేరుకోనున్నారు.

ఎపికి భారీ కేటాయింపులు

>> మినహాయింపు ఇస్తామన్నారు. మైక్రో అవెన్స్ పై, పౌర విమానాల విడిభాగాలపై పన్ను తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఏపీలో గూగుల్ భారీ డేటా సెంటర్ ఏర్పాటుపై బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ స్పష్టత గూగుల్ మాత్రమే కాదు, రైడెన్ ఇన్ఫో డేటా సెంటర్, మరిన్ని డేటా సెంటర్ల ఏర్పాటుకు కేంద్ర ఈ నిర్ణయంతో రెడ్ కార్పెట్ పరిచింది. టాక్స్ హాలిడే ప్రకటించి కేంద్రం తీసుకున్న నిర్ణయం ద్వారా విదేశీ పెట్టుబడులు పెరగడమే కాకుండా, దేశంలో ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా సృష్టించబడతాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఆయా ప్రాంతాలలో పెట్టుబడులు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే ప్రకటించడం ద్వారా భారత్‌ను గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ టాక్స్ హాలిడే నిర్ణయంతో క్లౌడ్ సేవలు సంస్థలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

ఇది సంస్కరణల ఎక్స్‌ప్రెస్

>> తెలియజేస్తూ సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. "ఈ బడ్జెట్ అనేక అవకాశాలకు రాచబాటను వేసింది ఇది భారత వర్తమాన కలల్ని నెరవేర్చడంతో పాటు, ఉజ్వల భవితకు బలమైన పునాదిని కూడా వేస్తుంది" అని ప్రధానమంత్రి తెలిపారు. 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు భారత్‌కు ఈ బడ్జెటు రెక్కలు తొడుగుతుందని ఆయన స్పష్టం చేశారు. భారత్‌లో ప్రస్తుతం సంస్కరణల ఎక్స్‌ప్రెస్ పరుగులు తీస్తోందనీ, ఈ బడ్జెటుతో ఈ ఎక్స్‌ప్రెస్ ఒక కొత్త శక్తినే కాకుండా ఓ కొత్త జోరును కూడా అందుకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌లో వృద్ధిలోకి రావాలని తపించిపోతున్న, ధైర్యవంతులైన, ప్రతిభావంతులైన యువతకు వారు ఉవ్వెత్తున ఎగరడానికి విశాల గగనాన్ని బడ్జెటు వారి ఎదుట ఆవిష్కరించిందని ఆయన అన్నారు. ద్రవ్య లోటును తగ్గించడం, ధరల పెరుగుదలకు కళ్లెం వేయడం, అదే సమయంలో అధిక మూలధన వ్యయానికీ, అధిక అభివృద్ధికీ పూచీని ఇవ్వడం.. వీటిపై దృష్టిని కేంద్రీకరించిన అద్వితీయ బడ్జెటు ఇదని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.భారత్‌లోని 140 కోట్ల మంది పౌరులు సంతృప్తి చెందడం లేదనీ, త్వరలో ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని దేశ ప్రజలు దృఢంగా తీర్మానించుకొన్నారనీ ఆయన స్పష్టం చేశారు. ఇది లక్షలాది భారతీయుల ఉమ్మడి సంకల్పమని ఆయన అన్నారు.

పిపిపి విధానంలో 12 రాష్ట్ర రోడ్ల విస్తరణ

>> ఎక్కువ నిధులు వెచ్చించాల్సి ఉంటుందని, భూ సేకరణకు కూడా బాగా ఖర్చు చేయాల్సి వస్తుందని గుర్తించారు. దీంతో ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం 51 కిలో మీటర్లు, గుంటూరుపర్చూరు 41కి.మీ., ఏలూరుమేడికెట్టివారి పాలెం 70 కి.మీ., విజయనగరంపాలకొండ రోడ్ 70 కి.మీ., రాజంపేటగూడూరు 94 కి.మీ., కళింగపట్నంశ్రీకాకుళంపార్వతీపురం రోడ్ 108కి.మీ., విస్తరణను ప్రస్తుతం చేపట్టాలి అనుకోవడం లేదు. రహదారులను విస్తరించాక 15 నుంచి 30 ఏళ్ల పాటు కాంట్రాక్టర్లు నిర్వహణ బాధ్యతలు చూడనున్నారు.రోడ్ల విస్తరణకు రూ.5,233 కోట్లు నిర్మాణ వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. భూ సేకరణకు, రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ లైన్లను పక్కకు జరపనున్నారు. వీటి యుటిలిటీస్ షిఫ్టింగ్‌కు కలిపి సుమారుగా రూ.2,459 కోట్లు అవుతుంది. ఈ ఖర్చును అంతా రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. 12 రోడ్ల విస్తరణ పనులు కాంట్రాక్టర్లు చేశారు. వీరు పలు చోట్ల టోల్ వసూలు చేస్తారు. అయినా సరే ఆ ఫీజులు ఏమాత్రం సరిపోవు. దీంతో కాంట్రాక్టర్లకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.1,691 కోట్ల మేర బీవోటీ కేటాయించారు. అసలు బీవోటీ అనగా నిర్మించు, నిర్వహించు, బదలాయించు అని అర్థం. గడువు ఉన్నంత కాలం మాత్రమే కలిపి చెల్లిస్తారు. ఇందులో రాష్ట్రం రూ.622 కోట్లు, కేంద్రం రూ.1,069 కోట్లు చెల్లించనున్నాయి. మంగళగిరితెనాలినారాకోడూరు, గుంటూరు బాపట్ల (రెండు రోడ్లూ కలిపి) 89 కిమీ 4 నాలు వరుసల్లోరూ.865 కోట్లతో నరసాపురం- తాడేపల్లిగూడెం 51కిమీ4వరుసలో రూ. 419కోట్లుతో.కాకినాడ- రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు 60కిలో మీటర్లు 4వరుసల్లో రూ.680 కోట్లుతో ఒంగోలు- పొదిలిబెస్తవారిపేట 109కి.మీ4/2 వరుసల్లో రూ.611కోట్లు చిలక పాలెం - రామభద్రపురంరాయగడ131కిలో మీటరు 4/2 వరుసల్లో రూ.1,172 కోట్లుతో సోమందేపలి- హిందూపురం- తూముకుంట రోడ్డు 39కిలో మీటర్లు4/2 వరుసల్లో రూ.270 కోట్లు నర్సీపట్నం -తాళ్లపాలెం31కిమీ రోడ్డు2వరుసల్లో రూ.101కోట్లుతో కాకినాడ- జొన్నాడ రోడ్డు43 కిలో మీటర్లు 2వరుసల్లో రూ.425కోట్లుతో దామాజీపలి- నాయనపల్లి రోడ్డు 60కిలో మీటర్లు 2 వరుసల్లో రూ.338కోట్లుతో,ప్యాపిలి- బనగానపల్లి54కిమీ రోడ్డు 2 వరుసల్లో రూ.171 కోట్లుజమ్మల మడుగ- కొలిమిగుండ్ల రోడ్డు 42కిలో మీటర్లు రూ.181 కోట్లు పీపీపీ పద్ధతిలో నిర్మిస్తారు.

ఆదివారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు హల్వా తినిపిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

జోగి రమేష్ ఇంటికి నిప్పు

>> నిరసన తెలుపుతున్నారు. కల్తీ మాటలతో తెదేపా కల్తిగా మారింది. మంత్రి లోకేశ్‌కు చిప్ దెబ్బతింది. బుద్ధి తక్కువ రాజకీయాలు మానుకోవాలి. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని నాశనం చేశారు. తిరుపతి లడ్డూలో కల్తీ అంటూ చేసిన ప్రచారాన్ని సిట్ నిగ్గు తేల్చింది. తెదేపా నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పూజా కార్యక్రమాలు నిర్వహించా అంటూ జోగి రమేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇంకా పత్రికలో రాయలేని భాషలో లోకేశ్‌ను దూషించారు. ఇబ్రహీంపట్నం ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం జోగి రమేష్ మీడియాతో మాట్లాడారు. తెదేపా కల్తీ నాయకత్వంలో నడుస్తోంది. తిరుపతి లడ్డూ కల్తీ అన్నావు, పరకామణి కేసు అన్నావు. కల్తీ మద్యం అని కేసు పెట్టావు. కల్తీ మద్యం కేసుపై మాట్లాడుకోవడానికి చంద్రబాబు, లోకేశ్ రండి. సొంత సిట్ వేసుకొని నన్ను జైల్లో పెట్టి రాక్షసానందం పొందారు అంటూ ఆవేశంగా మాట్లాడారు.ఈ మాటలను టీడీపీ కార్యకర్తలు తీవ్రంగా పరిగణించి ఆయన ఇంటిపై దాడి చేసారు.

మాజీ మంత్రి జోగి రమేశ్‌కు మాజీ సిఎం జగన్ ఫోన్

విజయవాడ.ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి: మాజీ మంత్రి జోగి రమేశ్‌ను వైసిపి నేత వైయస్. జగన్ పరామర్శించారు.జోగి రమేశ్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన వైయస్.జగన్ ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్న జగన్ ప్రశ్నించేవారిని భయపెట్టడానికే చంద్ర బాబు హింసాజ్వాలను రాజేస్తున్నారన్న వైయస్.జగన్ అవే మంటలు చంద్రబాబు సర్కార్‌ను దహించి వేయక తప్పదన్న వైయస్.జగన్ పార్టీ మొత్తం అండగా ఉంటుందంటూ జోగి రమేశ్‌కు ధైర్యం వైయస్.జగన్ చెప్పారు.

టిటిడి కొత్త ఇఒగా ముద్దాడ రవిచంద్ర

తిరుమల, ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన వ్యవహారాలు చక్కబెట్టేందుకు ఇఒగా నియమితులైన సీనియర్ ఐఎఎస్ అధికారి, సిఎం కార్యాలయం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర నిజాయితీ. సమర్థవంతమైన అధికారి అని అధికార వర్గాల్లో చర్చమొదలైంది. ఏశాఖలో ఏ బాధ్యతల్లో ఉన్నా తనకు అప్పగించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించే అధికారిగా రవిచంద్ర పేరుతెచ్చుకున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వ్యక్తిగత పేరు కంటే ప్రభుత్వానికి పేరురావాలని ఆయన కష్టపడి పనిచేసే తత్త్వం అలవరచుకున్నారనేది ఆయన అనుచరుల మాట. 1996 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన శ్రీకాకుళం జిల్లా వాసి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003లో రంగారెడ్డిజిల్లా సంయుక్తకలెక్టర్‌గా అప్పట్లో సంచలనం సృష్టించారు. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో మంచి అధికారిగా పేరుంది. 2008-2009లో ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా, అంతకుముందు డిఆర్‌డిఎ పిడిగా బాధ్యతలు నిర్వహించారు, చిత్తూరుజిల్లాతో మంచి అనుబంధం కలిగి ఉన్నారు. జిల్లా కలెక్టర్‌గా ఆయన జిల్లాప్రజలకు చేరువై అనేక సమస్యలు పరిష్కారంలో తనదైన శైలిలో పాలనసాగించారని అధికారవర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఆయన ఆర్థికశాఖ, సాంఘిక సంక్షేమం, వైద్యఆరోగ్యశాఖల్లో కీలక పదవుల్లో సమర్థవంతమైన పనితీరు సాగించారు. ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేషీలో ముఖ్యకార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రానున్న మార్చిలో ఆయన రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూడా నియమితులయ్యేందుకు రంగం సిద్ధమైంది. అయితే అనూహ్యంగా టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ బదిలీతో ఆ స్థానంలో ఎంతో కీలకమైన, దేవుని చెంత విధులు నిర్వహించే అవకాశం,అదృష్టం కలిగింది. టిటిడి ఇఒగా నియమితులైన రవిచంద్ర త్వరలోనే తిరుమలకు చేరుకుని అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు. అప్పటివరకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇన్‌ఛార్జి ఇఒగా కొనసాగుతారు.

టిటిడి ఇఒ సింఘాల్‌పై బదలీ వేటు

>> బాధ్యతలు అప్పగించారు. చివరగా ఆదివారం ఉదయం ఇఒ హోదాలో అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు ఇష్టదైవం తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని భారమైన హృదయంతో ఆలయం వెలుపలకు వచ్చారు. ప్రభుత్వం తీసుకునే ఎలాంటి నిర్ణయాలు, ఆదేశాలను అమలుచేయాల్సిందేనని తనను కలసిన మీడియాప్రతినిధులతో తెలిపారు. దేవుని చెంత రెండవసారి పనిచేసే అవకాశం కలగడం, ఆ స్వామివారి ఆశీస్సులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సీనియర్ ఐఎఎస్ అధికారి అయిన అనిల్‌కుమార్‌సింఘాల్ టిటిడి పాలనలో అనుభవం ఉండటంతో గతంలో 2017 నుండి 2020అక్టోబర్ వరకు ఇఒగా ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. పలు సంస్కరణలు, నూతన దర్శన విధానాల అమలులో కొంతవరకు సఫలీకృతులయ్యారు. 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కూడా ఏడునెలలు ఇఒగా పనిచేశారు. ఆ సమయంలో అప్పటి వైసిపి నేతృత్వంలోని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన కొలువుదీరిన బోర్డు పెద్దలు నెయ్యి టెండర్లలో నిబంధనలు పూర్తిగా మార్పుచేసి తమకు అనుకూలంగా మార్చుకున్నా ఇఒ హోదాలో అధికారులతో కలసి దీన్ని అడ్డుకోలేదనే తాజాగా సిబిఐ సిట్ నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా ఐదునెలలుగా ఇఒగా రెండవసారి వచ్చి కొనసాగుతున్న సింఘాల్ తప్పిదం ఉందని స్పష్టం కావడంతో బదిలీ చేసింది.సిఎం చంద్రబాబునాయుడు 2025లో జరిగిన కొన్ని తప్పిదాలతో ,బోర్డుతో సఖ్యంగా లేరనే ప్రభావంతో అప్పటి ఇఒ శ్యామలరావును బదిలీ చేసి ఆ స్థానంలో టిటిడిలో ప్రక్షాళనకు,గతంలో అదుపుతప్పిన అస్తవ్యస్థ పాలనను గాడిలో పెట్టడానికి సింఘాల్‌ను ఇఒగా నియమించడం ప్రత్యేకత .అయితే ఇప్పుడు ఆయనపై వచ్చిన ఆరోపణలు, సిట్ నివేదికలతో ఇఒ పదవినుండి తప్పించి సాధారణ పరిపాలన విభాగంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులు వెలువడ్డాయి.

'కల్తీనెయ్యి'పాపంలో ఇంకెందరిపై వేటో?: 2019-24 మధ్యకాలంలో వైసిపి నేతృత్వంలోని టిటిడి బోర్డు పెద్దలు చేసిన తప్పిదాలు, అక్రమాలకు లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనే పాపంలో రానున్న రోజుల్లో ఇంకెందరిపై వేటు పడుతుందనేది టిటిడి వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. పాలనలో సమర్థవంతమైన అధికారిగా పేరుతెచ్చుకున్న సింఘాల్‌నే కల్తీనెయ్యిఘటనలో సిఎం ఉపేక్షించలేదు. ఈ నేపథ్యంలో టిటిడిలో ప్రస్తుతం ముఖ్య గణాంకాధికారి(ఎస్‌ఎసిఎఒ)గా కొనసాగుతున్న ఓ.బాలాజీపై కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం.ఇంకా గత టిటిడి బోర్డు పెద్దలు, కొందరు టిటిడి అధికారులు మాజీ జిఎం పేరూరు జగదీశ్వర్‌రెడ్డి, పి.వెంకటరామసుబ్రమణ్యం, పి.మురళీకృష్ణ తోబాటు ఇలా వరుసగా టిటిడి ఎస్వీ గోశాల మాజీ డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి, డెయిరీ టెక్నాలజీ నిపుణులు డాక్టర్ ఎం.మహేందర్, డాక్టర్ వి.వెంకటసుబ్రమణియన్, ఎం.విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ బత్తులసురేంద్రనాథ్, డాక్టర్ కె.జయ రాజారావులను నిందితులుగా సిట్ పేర్కొని ఛార్జిషీట్ దాఖలు చేయడంతో అధికారుల ప్రమేయంపై ఏం జరగుతుందనేది అంతుచిక్కని విషయమే.

హైకోర్టులో అంబటి భార్య హౌస్ మోషన్ పిటిషన్

విజయవాడ,ఫిబ్రవరి 1, ప్రభాతవార్తప్రతినిధి: మాజీ మంత్రి అంబటి రాంబాబు అర్ధాంగి విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. తనతో పాటు సుమారు 60 మందిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని ఆరోపిస్తూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే, తాడేపల్లిలో పోలీసులు తనను, తనతో ఉన్నవారిని అక్రమంగా నిర్బంధంలో ఉంచారని విజయలక్ష్మి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఉందని, తనకు భద్రత కల్పించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు, తన కుటుంబానికి రక్షణగా 24 గంటల పాటు పోలీసు భద్రతను ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని ఆమె కోర్టును అభ్యర్థించారు. పోలీసులు తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నారని, ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ హౌస్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు విచార

3-2P□g3exHMNWJQE 3 GO_3-2P□g3exHMNWJQE.qxd 01/Feb/26 11:46 PM Page 1

వివేకానంద మానవ వికాస కేంద్ర ప్రారంభోత్సవంలో వెంకయ్యనాయుడు, గౌతమానంద మహరాజ్, కొరటాల శివ, గోకరాజు గంగరాజు తదితరులు

మానవత్వమే దైవత్వం

అదే వివేకానందుని కీలక సందేశం

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: మానవత్వమే దైవత్వమని, అదే వివేకానందుని కీలక సందేశమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖానించారు రామకృష్ణ మిషన్ అంటే విలువలు నేర్పే విశ్వవిద్యాలయం... సమాజ నిర్మాణానికి శక్తి కేంద్రమని అభిప్రాయపడ్డారు. రామకృష్ణ మిషన్ నేతృత్వంలో నిర్మితమై ప్రారంభించుకున్న విహెచ్ఇసి కేవలం భవన నిర్మాణం కాదన్నారు. శీలసంపదకు నిలయం సాక్షాత్తు దేవాలయంగా ఆయన అభివర్ణించారు. యువత భవితకు విహెచ్ఇసి ఒక విజ్ఞాన దీపికగా వెలుగులు పంచుతుందని మాజీ ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. విజయవాడ గాంధీనగర్‌లో రూ.8.5 కోట్లతో నిర్మించిన వివేకానంద మానవ వికాస కేంద్ర ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వీహెచ్ఈసీ భవనంలోని రెండో అంతస్తులో వివేకానంద మానవ వికాస కేంద్ర ప్రారంభోత్సవంలో భక్తి, దేశభక్తి వంటి అంశాలపై చేసిన ఇచ్చిన ప్రవచన సందేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన పుస్తక విక్రయశాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించారు. బిజెపి శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజుతో కలిసి భవన నిర్మాణ ఫలకాన్ని గౌతమానంద మహరాజ్ సహా స్వామీజీల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, సినీ దర్శకులు కొరటాల శివ, విజయవాడ రామకృష్ణ మిషన్ కార్యదర్శి వినిశ్చలానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి శ్రీ నరసింహస్వామి వార్లకు అపూర్వస్వాగతం

పవిత్ర కృష్ణానదిలో మంగళగిరి

శ్రీ నారసింహుని నౌకావిహారం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పవిత్ర కృష్ణానదిలో మంగళగిరి శ్రీ నారసింహుని నౌకావిహారం చేశారు చిద్విలాసంగా నౌకలపై అర్చకస్వాముల పూజాదికాలు అందుకుంటూ బెజవాడ భక్తజనాన్ని అనుగ్రహించారు. సీతా నగరంకు విచ్చేసిన శ్రీ మంగళగిరి శ్రీ నారసింహ స్వామి అమ్మవార్లకు ఇంద్ర కీలాద్రి నుండి అంగరంగవైభవంగా అపూర్వస్వాగతం లభించింది. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, ఫల పుష్పాలను ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి, అధికారులు పాల్గొని సమర్పించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దఎత్తున విరాళాలు: దుర్గమ్మవారి ఆలయానికి ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు విరాళాలు అందించారు. హైదరాబాద్‌కు చెందిన మేరుగు గోపాల్ యాదవ్, వారి కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళాన్ని డెవలప్‌మెంట్ ట్రస్టుకు గోల్డ్ స్కీంకు అందించారు. వీరు గత 20 ఏళ్లుగా ప్రతి మాఘపౌర్ణమికి విరాళాలు అందిస్తున్నారు. ఇంకా నిత్యాన్నదాన పథకానికి రు.1,11,111ల విరాళాన్ని విజయవాడకు చెందిన వీరమాచనేనిన విజయ్ శ్రీనివాస్, వారి కుటుంబసభ్యులతో కలిసి విరాళం అందించారు. మచిలీపట్నంకు చెందిన దిలీప్ శేషుకుమార్, నాగవెంకట రత్న తేజస్విని, రామ్‌చరణ్, యశ్విరు.1,01,116ల విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. విజయవాడకు చెందిన కొమ్మవరపు వెంకట నారాయణ కుటుంబసభ్యులు కొమ్మవరపు వెంకట నారాయణ, కానూరు భాగ్యశ్రీ పేరిట రు.1లక్ష విరాళాన్ని వారి కుటుంబసభ్యులు అందించారు. విజయవాడకు చెందిన సింగంశెట్టి చంద్రశేఖర్, స్వప్న, ఎస్‌వి మారుతి శంకర్, దుర్గా సత్యశ్రీ, మారుతి శివాని, సుజాత రు.1,00,016ల విరాళాన్ని నిత్య ఉచిత ప్రసాద వితరణ పథకానికి అందించారు. విజయవాడకు చెందిన మునగాల బాబు ప్రసాద్ దంపతులు రు.1,00,016ల ను విరాళంగా అన్న ప్రసాద వితరణకు అందించారు.

దుర్గమ్మవారికి వీణ, నృత్య నీరాజనం: శ్రీ కనకదుర్గమ్మ వారి ని ఆదివారం వీణ, నృత్య నీరాజనాలతో అర్చించారు. రాజగోపురం వద్ద విజయవాడ సంకీర్తనా సేవా బృందం 80 మంది వీణలతో లలితా సహస్ర నామ పారాయణ చేశారు. అలాగే నాట్యాచార్యులు వైఎస్‌విఎన్ అనురాధ నేతృత్వంలో సంప్రదాయ కూచిపూడి నృత్యంతో భక్తులను అలరించారు.

మాఘమాసం పౌర్ణమి పర్వదినాన స్వర్ణకవచధారిణిగా అనుగ్రహిస్తున్న దుర్గమ్మవారి సన్నిధిలో వినాయక కౌత్వం, జతిస్వరం, రామాయణ శబ్దం, శివతాండవ స్తోత్రం, తిల్లానలతో ఆసాంతం నృత్య సౌరభాలతో ముగ్ధులను చేశారు. ముఖ్యంగా శివుని రుద్ర తాండవం, శ్రీరామచంద్రుని జీవితఘట్టాలను వివరిస్తూ రావణసంహార అభినయం, జతులతో కూడిన తిల్లాన ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధులను చేశారు. అనంతరం వారికి దుర్మమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదం, మెమెంటోలు అందించారు.

వైభవంగా గిరి ప్రదక్షిణ: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (ఇంద్రకీలాద్రి) ఆధ్వర్యంలో ఆదివారం మాఘ పౌర్ణమి పురస్కరించుకుని గిరి ప్రదక్షిణ నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.

సిఎం చంద్రబాబుపై అంబట్టి వాఖ్యలు జుగుప్సాకరం

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త -విద్య: ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి, వైకాపా నేత అంబట్టి రాంబాబు చేసిన వాఖ్యలు జుగుప్సాకరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని రంగనాయకుల పేటలో వెలసియున్న శ్రీ రంగనాథస్వామిని ఆయన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు దగుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్‌ల కలిసి దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మంత్రి ఆనం మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కాపాడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. కోర్టు ఉత్తర్వులను కూడా సరిగ్గా చదవకుండా వైకాపా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కల్తీ నెయ్యి కాదని, అసస్సు నెయ్యేకాని పదార్థంతో గత ప్రభుత్వం భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డును తయారుచేసి విక్రయాలు సాగించారన్నారు. దీనిని తయారు చేసేందుకు కల్తీ పామాయిల్, సింతటిక్, కెమికల్స్‌తో కూడిన రసాయనాలను వినియోగించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడాన్నారు. తిరుమలో భక్తుల మనోభావాలను గౌరవిస్తూ వందల ఏళ్లనుండి ప్రసాదాలు తయారు అవుతున్నాయని, దీనిని వైకాపా తుంగలో తొక్కిందన్నారు. ప్రపంచంలోని వింతలు కాకుడా గత ముఖ్యమంత్రి జగన్ ఇంకో వింతను కనుగొన్నారని, పాలు, వెన్నలేకుండా నెయ్యి తయారుచేశారన్నారు. 20కోట్ల లడ్డూల తయారీలో ఈ కల్తీని వాడటం వలన 234 కోట్ల రూపాయలను హవాలా రూపంలో జగన్ డొల్ల కంపెనీలకు చేరిందని ఆరోపించారు. 2020లో తొలిసారిగా లడ్డు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపితే అస్సలు నెయ్యి లేదని, జంతువుల కొవ్వు ఉందని తేలిందన్నారు. 2022లో నివేదికలు వస్తే అప్పటి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదో అర్థం కావటం లేదన్నారు. ఇంతటి అక్రమాలు చేసి నిలదీస్తే మాజీ సిఎం జగన్ నుండి కిందిస్థాయి నాయకులు వరకు ఎదురు దాడి చేస్తూ వికృత చేష్టలు చేస్తున్నారని, దీనిని చూస్తూంటే ఎందుకు రాజకీయాల్లోకి వచ్చామా అని అనిపిస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. తిరుమలలో జరిగిన అపచారాలపై ప్రజల్లో చర్చ జరుగకుండా డైవర్షన్ పాలిటిక్స్‌ను వైకాపా చేస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం, నిఘా వర్గాలు, కంపెనీలు అన్నీ నెయ్యిలో కల్తీ జరిగిందని వెల్లడించాయని గుర్తుచేశారు. వీటి అన్నింటికి జగన్ సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిపై అంబటి చేసిన వాఖ్యలు నీతి మాలిన రాజకీయాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. తమ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఒకేసారి గోవిందా అంటే వైకాపా కొట్టుకుపోతుందని హెచ్చరించారు. వైకాపా హుందా రాజకీయాలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి, తెలుగుదేశం నేతలు, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదు

● కోటి 20 లక్షల టిడిపి కార్యకర్తలు రోడ్లపైకి వస్తే తట్టుకోలేరు ● మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరిక

మదనపల్లె, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం మదనపల్లికి విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని ఉద్దేశించి అవాకులు చవాకులు పేలితే తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, మా కార్యకర్తలు ఓపికగా ఉన్నారంటే అది మా నాయకత్వం నేర్పిన సంస్కారం అన్నారు. కానీ, మా ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలకు దిగితే మాత్రం చూస్తూ ఊరుకోం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోటి 20 లక్షల మంది టిడిపి కార్యకర్తలు ఒక్కసారిగా రోడ్లపైకి వస్తే మీరు తట్టుకోలేరన్నారు. వైసిపి నాయకులు ఇలాగే తమ నాయకుల పై అసభ్య పదజాలంతో దూషిస్తే జగన్ బ్యాచ్‌కు 11 సీట్లు కూడా రావన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక వైఎస్ జగన్, ఆయన అనుచరులు బయట కూర్చొని అనవసరపు విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీలో మార్పు రాకపోవటం సిగ్గుచేటు అన్నారు. ఇదే పద్ధతి కొనసాగించి, ముఖ్యమంత్రిని పదే పదే విమర్శిస్తే రాబోయే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా దక్కవని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహారశైలిని మంత్రి తీవ్రంగా తప్పుపట్టారు. అంబటి రాంబాబు తన స్థాయిని మర్చిపోయి మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలు చేసిన వ్యక్తులు ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే వైకాపా నేతలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాట్లాడితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఇప్పటికే అంబటి రాంబాబుపై వస్తున్న ఫిర్యాదులే అందుకు నిదర్శనమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, పుంగనూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, మదనపల్లి జనసేన ఇన్‌చార్జి రాందాస్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శిబిరం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 'ఆటవిక అరాచకం'

- చంద్రబాబు, లోకేష్ పాలనలో రౌడీ రాజ్యం
- వైసిపి నేతలే లక్ష్యంగా హింసా రాజకీయాలు
- మాజీ మంత్రి జోగి రమేష్ ఆగ్రహం

తిరుపతిరూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజాస్వామానికి పునాదైన శాంతిభద్రతలు పూర్తిగా కూలిపోయా యని మాజీ మంత్రి జోగి రమేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో మంత్రి లోకేష్ నేతృత్వం లో రాష్ట్రం మొత్తం అరాచక విధ్వంసానికి అడ్డాగా మారిందని మండిపడ్డారు. ఆదివారం మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. మంత్రి లోకేష్ సారథ్యంలో విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ను తన నివాసం పైకి ఉసికొల్పి, పెట్రో బాంబులతో దాడులు చేసి, ఇంటికి నిప్పు పెట్టడం అమానుషం, నర మేధమని పేర్కొన్నారు. 'నన్ను చంపాలనుకున్నారా? నా కుటుంబాన్ని దహనం చేయాలనుకున్నారా? ఇంతటి పాశవిక దాడులు ఎందుకు?' అని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. పచ్చ రౌడీమూకల దాడి సమయంలో తాను ఇంట్లో లేనని, ఇంట్లో వృద్ధ తండ్రి, తన సతీమణి ఉన్నారని తెలిపారు. పెద్దఎత్తున టిడిపి రౌడీ మూకలు తన ఇంటిపై దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని జోగి రమేష్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. నిన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి మరవకముందే తన ఇంటిపై దాడి జరగడం రాష్ట్రంలో చట్టపాలన శూన్యమైందని స్పష్టం చూపుతుందన్నారు.

లోకేష్...రాక్షస పాలన క్షణికానందమే

లోకేష్ పాలనను 'రాక్షస పాలన'గా అభివర్ణించారు మాజీ మంత్రి జోగి రమేష్, ఇది కేవలం క్షణికానందమేనని హెచ్చరించారు. రాబోయేది వైసిపి ప్రభుత్వమేనని ఆ విషయాన్ని గుర్తు పెట్టుకుని మసలుకోవాలని సూచించారు. ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబుది కాదని చోరీ చేశారని విషయం అందరికి తెల్సిందేనని, లోకేష్ విషయం 'కొవ్వు తగ్గింది గానీ...బ్రెయిన్ దొబ్బిందని' వాక్యలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఇలాంటి హింసా రాజకీయాలకు వైసిపి భయపడదని, మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసే వరకు అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు.

దాడిని ఖండించిన చెవిరెడ్డి

మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. వైసిపి నేతల ఇళ్లకు నిప్పుపెట్టి అధికార పార్టీ ఏమి సాధిస్తుందని ప్రశ్నించారు. అధికార పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.

ఇంకెన్ని పరిణామాలో!?

● కలవరపెడుతున్న సిట్ నివేదికలు ● ఇఓ బదిలీతో టిటిడిలో విస్తృత చర్చ

తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: వైసిపి ప్రభుత్వంలో గత వైసిపి టిటిడి బోర్డులో చోటుచేసుకున్న చవిచూడని ఘటనలతో ఇప్పుడు టిటిడి వర్గాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. 2020-24 మధ్యకాలంలో నెయ్యిసరఫరా టెండర్లు మార్చుచేసి. ఏకంగా తమకు అనుకూలంగా మార్చుకుని కొందరికి లబ్ధిచేకూరేలా నెయ్యిసరఫరాలో అక్రమాలకు పాల్పడ్డారనేది ఇప్పుడు సిబిఐ సిట్ అధికారులు అందించిన నివేదిక. ఈ నివేదిక ఆధారంగా టిటిడిలో కీలకమైన ఇఒ హోదా అధికారిని ఆ పోస్టు నుండి తప్పించడం సంచలనంగా మారింది. ఇదే సమయంలో మరీ సిట్ నివేదికల ఆధారంగా లడ్డూలకు కల్తీనెయ్యి వ్యవహారంలో తిరుగుతున్న మలుపులు ఇప్పుడు టిటిడిలో అలజడి సృష్టిస్తోంది. 2024 సంవత్సరం జూన్ నుండి కూటమి ప్రభుత్వం కల్తీనెయ్యిపై తీవ్రంగానే పరిగణించి దర్యాప్తు మొదలుపెట్టించింది. ఏడాదిన్నర కాలం అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తు చేసిన సిబిఐ సిట్ అధికారులు సమగ్రంగా నిందితులను పేర్కొంటూ ఇచ్చిన జాబితా ఇప్పుడు పెద్ద దుమారంరేపుతోంది. కల్తీనెయ్యి కేసులో తాజాగా నెలకొన్న పరిస్థితులు ఇంకా ఎవరి పదవులకు గ్రహణం పడుతుందని టిటిడి వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగించారనే విషయంపై 2019-24 మధ్యకాలంలో టెండర్లు నిబంధనలు మార్చడం, అప్పటి ఇఒగా పనిచేసిన, ప్రస్తుతం ఇఒగా కొనసాగుతున్న అనిల్‌కుమార్ సింఘాల్ వ్యవహారాన్ని సిట్ తప్పుపట్టింది. అప్పట్లో టిటిడి బోర్డు పెద్దలు నిబంధనలు మార్చినా ఇఒ స్థాయి అధికారిగా ఎందుకు ప్రశ్నించలేదని, దానిపై అధికారుల బృందంతో ఎందుకు ఆమోదించారనేది ఇప్పుడు ప్రభుత్వం వద్ద ప్రధాన సమాచారం. టిటిడిలో కీలక పోస్టులో దీర్ఘకాలంగా కొలువుదీరిన ముఖ్యగణాంకాధికారి (ఆర్థిక విభాగం) ఎఫ్ఎసిఎఒ బాలాజీ వ్యవహారంపై కూడా సిట్ సమగ్ర నివేదిక ఇవ్వడం, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిపై మరింత లోతుగా నివేదికలు ఇచ్చి చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయడంతో ఇప్పుడు ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఏంటనేది అటు టిటిడి వర్గాల్లో ఇటు రాజకీయంగానూ పెద్ద మలుపు తిరగనుంది.

కల్తీనెయ్యి వ్యవహారమే సంచలనంగా మారినా తాజా నిర్ణయాలు టిటిడిలో మరింతగా ఉత్కంఠగా మారింది. మరీ సమర్థవంతమైన ఐఏఎస్ అధికారి. ఇక ఎఫ్ఎసిఎఒ బాలాజీ వ్యవహారంలో ఆయన పదవీకాలం మరో ఏడాదిన్నర మాత్రమే ఉంది. ఆయనన్ను తప్పిస్తారా లేక తగిన శాఖాపరమైన చర్యలు ఉంటాయా అనేది టిటిడిలో చర్చమొదలైంది. ఓ వర్గం ఆయన మంచి అధికారిగా, తన విధులను నిక్కచ్చిగా చేసుకెళతారనేది వాదన వినిపిస్తోంది. మరీమరో వర్గం గుడ్డిగా సంతకం చేసి నిధులు విడుదల చేయడం, దుబారావెనుక ఆయన ప్రధానమని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఎంతో సంచలనం రేపిన కల్తీనెయ్యిలో ఆయన మరక అంటించుకుంటారా? వేటుకు గురవుతారా అనేది మరో కొన్నిగంటల్లో తేలిపోనుంది. మొత్తం మీద కల్తీనెయ్యి బాగోతంలో కర్త, కర్మ, క్రియ ఎవరనేది ఆధారాలతో తేల్చేసినా సూత్రధారులు ఎవరనేది వెల్లడించకపోవడం వెనుక పెద్ద ట్విస్ట్ ఉందని ప్రస్తుత టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సభ్యులు పేర్కొన్నారు.

తిరుమల సమాచారం

వేడుకగా మాఘమాస గరుడసేవ

తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: పవిత్రమైన మాఘమాసం పౌర్ణమి విశేషమైన రోజున ఆదివారం సాయంత్రం తిరుమలలో గరుడసేవ వేడుకగా జరిగింది. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత విశేషాభరణాల అలంకృతుడై మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించారు. ఆలయ అర్చకులు స్వామివారిని మాఢవీధుల్లో ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణలతో పులకించారు. పౌర్ణమి రోజు తిరుమల ఆలయ మాఢవీదుల్లో గరుడవాహనసేవ నిర్వహించడం పరిపాటి. ఈ వాహనసేవలో జీయర్‌స్వాములు, టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, భక్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా రామకృష్ణతీర్థ ముక్కోటి

తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: వేలకోట్ల పుణ్యతీర్థాలు ఉన్న తిరుమలలో ఆదివారం జరిగిన రామకృష్ణతీర్థ ముక్కోటి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 6 గం. నుండి మధ్యాహ్నం 12 గం. వరకు భక్తులను అనుమతించిన టిటిడి అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. పవిత్ర పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులకు మెడికల్ స్క్రీనింగ్ పరీక్షలు అనంతరం అనుమతించారు. టిటిడి విఎస్ఒ అల్లం సురేంద్ర ఆధ్వర్యంలో విజిలెన్స్ సిబ్బంది, పోలీసులు స్వయంగా భక్తులకు సేవ లందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న భక్తులను, 12ఏళ్లలోపు పిల్ల లను రామకృష్ణ తీర్థంకు అనుమతించలేదు. ముక్కోటి పర్వదినం విజయ వంతంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణ స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు, భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

జనవరిలో హుండీ ఆదాయం రూ.124.50 కోట్లు

తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: నూతన ఆంగ్లసంవత్సరం 2026 జనవరి నెలలోనూ ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామికి కాను కల రూపంలో హుండీ ఆదాయం వంద కోట్లకు తగ్గలేదు. పూర్తిగా జనవరిలో పదిరోజులు తెరచివుంచిన వైకుంఠద్వార దర్శనాల్లో భక్తులు అశేషంగా తిరుమలకు చేరుకుని ఏడు కొండలస్వామిని దర్శించుకున్నారు. ఆ పది రోజుల హుండీ ఆదాయం కలుపుకుని నెల మొత్తం రూ.124.50 కోట్లకు చేకూరింది. జనవరి నెలకు సంబంధించి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను గమనిస్తే గణాంకాలు మాత్రం భక్తుల సంఖ్యతోబాటు వెంకన్న హుండీ ఆదాయం కూడా భారీగా రెట్టింపైంది. జనవరిలో మొత్తం 23,50,217 మంది భక్తులు తమ ఇష్టదైవాన్ని దర్శించుకోగా మొక్కుబడుల రూపంలో కానుకలుగా హుండీలో సమర్పించిన ఆదాయం రూ.125 కోట్లకు చేకూరింది.

శ్రీవారి సేవలో జడ్జి ఉదయ్ ఉమేష్ లలిత్

తిరుమల, జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులందరిపై కలగాలని విశ్రాంత న్యాయమూర్తి ఉదయ్ ఉమేష్ లలిత్ తెలిపారు. ఆదివారం కుటుంబ సభ్యులతో కలసి ఆయన తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

భగవంతుని ఆశీర్వాదం అందరిపై ఉండాలి

తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు బిసివై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలని అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం నైవేద్య విరామ సమయంలో కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ముగిసిన గోవిందరాజుని తెప్పోత్సవాలు

తిరుపతి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త ప్రతినిధి: గోవిందరాజస్వామి ఆలయ వార్షిక తెప్పోత్సవాల్లో ఏడవరోజు ఆదివారం సాయంత్రం వైభవంగా ముగిశాయి. చివరగా శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి తెప్పపై వేంచేపుచేసి భక్తులను కటాక్షించారు. సాయంత్రం 6.30గంటలకు తెప్పపై ఏడుచుట్లు విహరించి భక్తులకు అభయమిచ్చారు. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ నారాయణచౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, అర్చకులు పాల్గొన్నారు.

అమ్మకు మించిన దైవం లేదు

దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బ్యూరో: తల్లికి మించిన దైవం లేదని అమ్మను పూజిస్తే దైవానుగ్రహం లభిస్తుందని నిత్యం మనం జన్మనిచ్చిన తల్లిని తల్లితండ్రులను పూజిస్తూ ప్రేమిస్తూ ఉండాలని మైసూరు దత్త పీ

వార్త

చాలా మంది తమ అంతరాత్మలోకి వచ్చే గొప్ప ఆలోచనల్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ అవే ఆలోచనలు ఎదుటి వారిలో చూసి అంతగొప్ప ఆలోచన వచ్చినందుకు ఆశ్చర్యపోతారు.

న-సోమర్‌సెట్‌మామ్

'సాధారణ' పద్దు!

ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సాధారణ బడ్జెట్‌గానే కనిపించింది. వికసిత్‌భారత్ లక్ష్యసాధన దిశగా కేంద్ర బడ్జెట్‌ను రూపకల్పనచేసినట్లుగా ఆర్థికమంత్రి నిర్మలమ్మ తన ప్రసంగంలో వివరించినప్పటికీ పెద్దగా ఊరడింపులేవీ కనిపించలేదు. పన్నుశ్లాబుల్లో పెద్ద మార్పులు లేకపోయినా రక్షణరంగం, మౌలికవనరుల రంగానికి అత్యధికప్రాధాన్యం ఇచ్చారు. అదేవిధంగా వ్యవసాయ రంగానికి కూడా కొంతప్రాధాన్యం పెంచారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశ రక్షణ సామర్థ్యం ప్రపంచానికి తెలిసింది. శతృదేశాల రక్షణ వ్యవస్థకు ధీటుగా భారత్ వ్యవస్థను మరింత శక్తివంతంచేసేందుకు బడ్జెట్‌లో రూ.7.85 లక్షల కోట్లు కేటాయింపులు జరిపారు. సంస్కరణల భారత్‌కు కొత్తశక్తి ఇచ్చేదిగా ఉందని చెపుతున్న ఈ బడ్జెట్‌లో మౌలికవనరుల రంగానికి అంటే రవాణా రంగానికి కూడా ప్రాధాన్యతను పెంచారు. ఈ బడ్జెట్‌లో 5.84 లక్షల కోట్లు కేటాయింపులు జరిపితే వ్యవసాయ రంగానికి రూ.1.62 లక్షలకోట్లు కేటాయించడం గమనార్హం. కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే అమలులోకి తెస్తామని కేంద్రం ప్రకటించింది. ఆర్థిక వ్యవస్థలో సంతులనం పాటిస్తూ మొత్తం ఆర్థిక లోటును జిడిపిలో 4.3శాతంగా ఉంటుందని అంచనా వేసిన కేంద్రం రాష్ట్రాలకు ఆర్థికసంఘం గ్రాంట్లుకింద రూ.1.4 లక్షలకోట్లు కేటాయించడం రాష్ట్రాల ఆర్థిక పరిపుష్టికి కొంతమేర ఫోకస్‌పెంచినట్లు తెలుస్తోంది. గడచిన పదేళ్లలోనే 25 కోట్లమంది పేదరికం నుంచి విముక్తి కాగలిగారని చెపుతున్న కేంద్రం సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కర్తవ్య పథాన్ని వీడలేదని చెపుతూనే కీలక రంగాలకు మాత్రమే కేటాయింపులు పెంచింది. సెమి కండక్టర్ పరిశ్రమలకు ముందునుంచే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన మోడీ సర్కారు కొత్త బడ్జెట్‌లో బేసిక్ సుంకాలన్నింటినీ మినహాయించింది. ప్రత్యేకించి ఫార్మా రంగంలో సుంకాల మినహాయింపులిచ్చి మందులను అందుబాటు ధరల్లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేసింది. ప్రధానంగా 17 ఔషధాలపై కస్టమ్స్ సుంకాలు మొత్తం తొలగించింది. బయోలాజిక్స్, బయోసిమిలర్స్ దేశీయ ఉత్పత్తి వ్యవస్థలకోసం బయోఫార్మా శక్తి కింద రూ.10 వేల కోట్లు కేటాయించడం ఈ రంగానికున్న ప్రాధాన్య తను తెలియజెప్పింది. సన్నచిన్నతరహా పరిశ్రమలకోసం ఎస్ఎంఇ గ్రోత్‌ఫండ్‌కింద రూ.10వేల కోట్లతో నిధి ఏర్పాటుచేసారు. బడ్జెట్‌లో మూల ధన వ్యయాన్ని గత బడ్జెట్‌కంటే పెంచింది. 12.2 లక్షల కోట్లకు పెంచింది. దీనివల్ల మౌలికవనరుల రంగంపై ఎక్కువ వ్యయం చేసేందుకు వీలుకలుగుతుంది. రవాణరంగ పరంగా హైస్పీడ్ కారిడారు చేర్చింది. పర్యాటకరంగాన్ని కూడాప్రోత్సహించేదిశగా కేంద్రంచేపట్టిన చర్యల్లో ఈసారి ఈశాన్యరాష్ట్రాలకుసైతం ప్రాధాన్యత ను పెంచింది. క్రీడల్లో మరింత రాణించేందుకు వీలుగా వచ్చే దశాబ్ద కాలానికిగాను ఖేలో ఇండియా మిషన్ ఏర్పాటు చేస్తోంది. ప్రధానంగా కృత్రిమమేధ వినియోగం అన్ని రంగాలకు విస్తరింపచేసేందుకువీలుగా వ్యవసాయ రంగంలోకూడా ఎఐ వ్యవస్థను మరింతగా పెంచాలని చూస్తోంది. టెక్నాలజీ ఆధారిత రంగాలకు ఇతోధిక ప్రాధాన్యం కల్పించిన ఆర్థిక మంత్రి బడ్జెట్ ఐటి,ఐటి అనుసంధానిత రంగాలు కూడా ఉన్నాయి. మొత్తంగా చూస్తే 53.47 లక్షలకోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్టాక్ మార్కెట్లకు సైతం అంతగా రుచించలేదు. వ్యవసాయ, సహకార రంగాలకు ఇతోధిక ప్రాధాన్యం కల్పించారు. సన్న చిన్నకారు రైతులకు ప్రోత్సాహకరమైన వ్యవస్థలు తీసుకువస్తామని ప్రకటించిన ఆర్థికమంత్రి ప్రధానంగా పిఎం కిసాన్ పెంపుపై ప్రస్తావించలేదు. అదేవిధంగా వ్యక్తిగత పన్నుశ్లాబుల్లోను ఎలాంటి మార్పులను తీసుకు రాలేదు. అయితే ఈక్విటీ రంగాలపై పన్నుల భారం మాత్రం మోపారు. ఫ్యూచర్స్, ఆప్షన్స్‌పైనా పెంచిన కేంద్రం ఎల్టీసీజి, ఎస్టీసిజి, ఎస్‌టిటి వంటి వాటిపై చురకలువేసింది. గ్లోబల్ ట్యాలెంట్ వెలికి తీతకు భారత్ లో ఐదేళ్లవరకూ పనిచేసిన ప్రవాసులకు పన్నుమినహా యింపులుప్రకటించారు. ప్రవాసులందరికీ కూడా కనీస ప్రత్యామ్నాయ పన్నునుంచి మినహాయింపులు ఇస్తున్నట్లు ఆర్థికమంత్రి వివరిం చారు. దేశీయ ఉత్పత్తిరంగాన్ని మరింతగా ప్రోత్స హించేందుకుగాను ఎగుమతులను మరింత పెంచే దిశగా కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ వ్యవస్థల్లో మార్పులు ఉంటాయన్నారు. ఉత్పత్తి రంగంలోప్రధానంగా ఇంధన రంగంలో భారీ యంత్ర పరికరాల తయారీకి లిథియమ్ ఇయాన్ సెల్ బ్యాటరీల తయారీకి సుంకాల మినహా యింపులు కూడా ఇచ్చింది. సంక్లిష్ట ఖనిజవనరులపైనా బేసిక్ సుంకాలను మినహాయించడంవల్ల ఆరంగాలకు కొంతమేర కేటాయింపులు జరిపారు. సేవలరంగంలో కృత్రిమమేధ వినియోగం పెంచుకోవాలని కేంద్రం టెక్నాలజీ రంగంపై ఎక్కు ఫోకస్ పెట్టింది. యథాప్రకారం సెమికండక్టర్ రంగంపై వ్యయం చేస్తోంది. సెమి కండక్టర్‌మిషన్‌కు రూ.40వేల కోట్లు కేటాయింపుల ద్వారా దిగుమతులపై ఆధార పడటాన్ని తగ్గించుకునే లక్ష్యాన్ని వ్యక్తంచేసింది. టెక్నాలజీ రంగానికి ప్రాధాన్యం బడ్జెట్ లో 2047 వరకూ పన్ను విరామాన్ని ప్రకటించారు. ఇంధన రంగంలో అణువిద్యుత్ ప్రాజెక్టులకు సుంకం మినహాయింపుల కొనసాగింపు, విమానయానరంగానికి ఈ సుంకాల నుంచి మినహాయింపులను ప్రకటించారు. గత సంవత్సరంతో పోలిస్తే మినహాయింపులేమీ లేకపోయినా పారిశ్రామిక, టెక్నాలజీ రంగాలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని చెప్పుకోవచ్చు.

ఇతరులు అనుసరించడానికి తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.

గోల్డ్‌స్మిత్

చదువు డబ్బు లాంటిది. ఎంత సంపాదించినా అంతకంటే ఎక్కువ సంపాదించడానికి మనస్సు ఉబలాటపడాలి.

జోసఫ్ బిల్లింగ్స్

ప్రజావాక్కు

ఆర్థిక సర్వే ఆశాజనకం!

ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థికసర్వే 2026 రానున్న ఏడాది దేశానికి శుభప్రదం అని చెప్తోంది. వృద్ధి రేటు 7శాతానికి అటూ ఇటుగా ఉంటుందని భావిస్తుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆటుపోట్లను చూస్తున్న వేళ ఈ దిశగా వృద్ధి సాధించడం మంచి పరిణామం. ఈ యేడు దేశానికి మూలస్థంబంగా ఉన్న వ్యవసాయం దిగుబడుల్లో వృద్ధి చూపించింది. అలాగే సేవల రంగం కూడా పటిష్టంగా ఉండి మెరుగైన స్థితిలో ఉంది. డిజిటల్,మౌలిక సదుపాయాలు,తయారీ రంగాలుస్థిరంగా ముందుకు వెళ్తున్నాయి. అందుకనేనిలకడగా వృద్ధిరేటు ప్రగతిపథంలోనే సాగగలదని ప్రభుత్వపు అంచనా. అయితే రూపాయి విలువ తగ్గుతూ రావడం,అమెరికా విధానాలతో వాణిజ్యం ఒడిదుడుకులకు లోనవుతుండడం ముందున్న సవాళ్లు.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

బియ్యంపై సుంకాల పెంపు

ఇటీవల భారత బియ్యంపై భారీసుంకాలు విధించే అవకాశాన్ని ప్రస్తావించడంతో,అంతర్జాతీయ వాణిజ్య వర్గాలలో కొత్త చర్చ మొదలైంది. అమెరికన్ రైతులు భారతదేశం తక్కువ ధరలకు బియ్యం డంపింగ్ చేస్తోందని ట్రంప్ వద్ద ఫిర్యాదుచేశారని వచ్చిన సమాచారం ఈ వివాదానికి మరింత ఊతమిచ్చింది. ఈపరిణామం భారతీయ బియ్యం ఎగుమతులపై మాత్రమే కాదు,రెండు దేశాల ఆర్థిక సంబంధాలపై కూడా స్పష్టమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతి దేశం. నాణ్యత, ధరలో పోటీ సామర్థ్యం కారణంగా అనేక దేశాలు భారత బియ్యాన్ని కొనుగోలు చేస్తాయి.

- కె.నాగరాజు, నెల్లూరు

సీనియారిటీ లిస్ట్

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాల్లో పనిచేస్తున్న లెక్చరర్స్,టీచర్స్‌ను రాష్ట్రస్థాయిలో గురుకులాల సొసైటీల వారీగా సీనియారిటీ లిస్టు ప్రకటించాలి. ఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీ వికలాంగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్స్ సౌకర్యంకల్పించాలి. అదనపు విద్య అర్హతలు,వివిధ యూనివర్సిటీల నుండి డాక్టరేట్ పట్టా పొందినవారికి ప్రమోషన్ లిస్టులలో ప్రాధాన్యత కల్పించాలి. ఈవిద్యాసంవత్సరం చివరి నాటికి ప్రిన్సిపాల్ సీనియారిటీ లిస్టు ప్రకటించాలి.

- రాపాక రవీందర్, జనగాం

ప్రజల్లో అవగాహన అవసరం

భారతదేశంలో ఇటీవలి సంవత్సరాలలో బస్సు ప్రమాదాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రజల రవాణా అవసరాల కోసం బస్సుప్రయాణాలు పెరగడంవలన రహదారులపై వాహనాల సంఖ్య అధికమవుతోంది. అయితే, సరైన రహదారి ప్రమాణాలు లోపించడం, డ్రైవర్లలో అవగాహన కొరవడటం, బస్సు నిర్వహణ లోపాలు వంటి కారణాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అతివేగం,డ్రైవర్ల అలసట, మోతాదు మించిన ప్రయాణికుల రద్దీకూడా ఈప్రమాదాలకు దోహదపడుతున్నాయి. ప్రతిరోజూఎందరో ప్రయాణికులు బస్సుద్వారా గమ్యస్థానాలకు చేరుకుంటూ, తమ ప్రియమైన వారిని వదిలిపెట్టి ప్రాణాలను కోల్పోతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాలలో, పొరపాట్లను పట్టించుకోకుండా డ్రైవర్లు బస్సులను వేగంగా నడపడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం ప్రమాద ఘటనలకు ప్రధాన కారణాలు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

పద్మ అవార్డులు

కేంద్రప్రభుత్వం ఈసారి ప్రకటించిన పద్మఅవార్డ్స్ చాలా కింది స్థాయివ్యక్తులకు వారుచేసిన కృషిని గుర్తించినట్టుగా ఉన్నాయి. గత పది సంవత్సరాలుగా ఈ పని కొనసాగుతుంది. అందులో ముఖ్యంగా మొక్కలు పెంచడమే లక్ష్యంగా పని చేసిన వారికి అవార్డు ప్రకటించడం ద్వారా అవార్డులకు రాజకీయాలు దూరం అని చాటినట్టు అయింది. కేరళ రాష్ట్రంలో ఉన్న ఎన్నికల నేపథ్యంలో ఇచ్చారని అనుకున్నా టీ నారాయణన్ గురించి నేటి తరానికి తెలియజేప్పే అవకాశం కనీసం పత్రికల వాళ్లకు అయినా దొరికినందుకు సంతోషం.

- భారత అవినాష్, జనగామ

ఆర్థిక సహాయం కల్పించాలి

విజ్ఞాన శాస్త్రాన్ని కేవలం వారి చదువులో భాగంగా పరిశోధన చేస్తూ ఒక దృక్పథంతో చేపట్టిన ప్రయోగ ఫలితాలు మనిషి జీవనానికి, ప్రాణరక్షణకు, సౌలభ్యానికి తోడ్పడే మహానుభావులత్యాగం అమూల్యం,చిరస్మరణీయం. వాటి ఫలితాలు అనుభవించడం చాలా తేలిక. కావున అటువంటి ఆశయాన్ని, కృషిని గుర్తిస్తూ ఉన్నత విద్యావంతులు ఉద్యోగంతో పాటు మరింత ముందుకు సాగేందుకు కృషి చేస్తే మరిన్ని రంగాల్లో కొన్ని సమస్యలు పరిష్కారం అవ్వొచ్చు. వీటికోసం దేశంలో పరిశోధన చేసే విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రోత్సాహం విరివిగా కల్పించాలి. వారికి అన్ని వనరులు కల్పించాలి.

-బి.మేఘానాథం, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. వినమ

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

ఆకాశమార్గంలో ఆపదలు ఆపలేమా?

ముఖ్యంగా దేశ జనాభా అవసరాలకు తగినన్ని ఎయిర్పోర్టు, విమానాలు, పైలెట్లు లేరన్నది వాస్తవం. అందువల్ల పైలెట్లపై పనిభారం పడుతున్నది. ఏ మనిషికైనా తగినంత విశ్రాంతి లేకపోతే, తీవ్ర ఆందోళనకు గురౌతాడు. ఇది కూడా ప్రమాదాలు జరగడానికి ఒక కారణమే. విమాన ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాద స్థలాన్ని భద్రతా బలగాలు సీజ్ చేస్తారు. అక్కడ ఉన్న విమాన శకలాలను జాగ్రత్తగా సేకరిస్తారు. ముఖ్యంగా బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ చేస్తారు. ఇలా ఎంతో పగడ్బందీగా దర్యాప్తు చేస్తారు. ఐనప్పటికీ ప్రమాదానికి సరైన కారణాలను లిస్ట్ అవుట్ చేయలేక పోతున్నారు. ఇది మరిన్ని అనుమానాలకు దారితీస్తున్నది. చివరగా ఇంకో విషయం, ఏదైనా విమానం ప్రమాదంలో ఉందని తెలిసిన మరుక్షణంలో, ప్రయాణీకులు ముందస్తుగా ఎయిర్ బెలూన్లతో తప్పించుకునే అవకాశముందా? లేదా? అనే ప్రశ్నలకు నిపుణులు జవాబులు చెప్పాల్సిందే.

పిల్లా తిరుపతిరావు

ప్రమాద సంఘటనలను నివారించడమే విమానయాన భద్రత ప్రాథమిక లక్ష్యం. కానీ ఇటీవలకాలంలో వరుస విమాన ప్రమాదాలను చూస్తున్నాం. ప్రయాణాల దూరగణాన్ని బట్టి చూస్తే విమానయానమే అత్యంత సురక్షితమైన రవాణా మార్గం. ఒక మైలుకుప్రాణాంతకమైన అన్ని ఇతర రవాణా విధానాలతో పోల్చినప్పుడు వాయు రవాణాయే సురక్షితం. కారులో ప్రయాణించడం కంటే ఆరురెట్లు, రైలులో ప్రయాణించడం కంటే రెండురెట్లు సురక్షితం విమానయానం. విమాన ప్రయాణాలు సురక్షితమని పలురకాల గణాంకాలు ఇలా చెబుతూనే ఉన్నాయి. అయినప్పటికీ ఎయిర్ క్రాఫ్ట్స్ కుప్పకూలుతూనే ఉన్నాయి. పొగమంచు, తక్కువ దృశ్యమాన్యత,ఉరుములు మెరుపులు వాతావరణం అల్లకల్లోలం లాంటి ప్రతికూల పరిస్థితులే విమాన ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చు. ఐతే ఎక్కువ గంటలు నిడివి గల విదేశీ విమానయానం కంటే తక్కువ గంటల దేశీయ విమానయానంలోనే ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఎందుకలా జరుగుతున్నాయో! అర్థం కావడం లేదు. మానవ తప్పిదాలా? లేక సాంకేతిక లోపాలా? లేక ప్రతికూల వాతావరణ పరిస్థితులా? అనేది పలుదర్యాప్తుల అనంతరం కూడా మీమాంసగానే మిగులుతున్నది. భారత్ లోనైతే గతేడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ నుండి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేక్ ఆఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ పై కుప్పకూలింది. ఆ విమాన ప్రమాదం ఆనాడు జనం గుండెల్లో గుబులు రేపింది. 243 మంది ప్రయాణీకులలో ఒక్కరు తప్ప అందరూ మరణించారు. ఈసంఘటన భారత్ సురక్షిత విమానయానానికి పెను సవాల్ విసిరింది. మొన్నజరిగిన ప్రత్యేక విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చనిపోయారు. పైలెట్లు, సిబ్బంది కూడా మరణించారు. ప్రపంచ వ్యాప్తంగా 1970 నుంచి 2026 వరకు సుమారు11,200 విమాన ప్రమాద సంఘటనలు జరిగితే, దాదాపు 84 వేల మంది ప్రయాణీకులు మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఐతే విమాన ప్రమాద సంఘటనల్లో ప్రముఖులు చాలామంది చనిపోయారు. ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1945 ఆగస్టు 18న తైవాన్ మీదుగా టోక్యో వెళ్తూ టేక్ ఆఫ్ సమయంలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించినట్లు విశ్వసనీయ సమాచారముంది. ఐతే నేతాజీ మరణం ఇంకా మిస్టరీగానే మిగిలిపోయింది. 1966లో అణుశక్తి పితామహుడు హోమీబాబా ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో తనువు చాలించారు. 1980లో ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ తాను నడుపుతున్న ఎయిర్ క్రాఫ్ట్‌కు బలయ్యాడు. 2001లో మాధవరావు సింధియా ఉత్తరప్రదేశ్‌లో గల మెయిన్ పురి దగ్గర విమాన ప్రమాదంలో చనిపోయారు. 2002లో లోక్‌సభ స్పీకర్ జి.ఎం.సి బాలయోగి కైకలూరు సమీపంలో తాను ప్రయాణిస్తున్న హెలికాప్టర్ చెట్టును ఢీ కొట్టగా చనిపోయారు. 2004లో సినీనటి సౌందర్యఎయిర్ క్రాఫ్ట్ ప్రమాదంలో మరణించారు. 2009లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డి నల్లమల అటవీ ప్రాంతం పావురాలగుట్టలో హెలికాప్టర్ ప్రమాదంలో పరమపదించారు. 2011లో దోర్జీ ఖండూ అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి విమాన ప్రమాదంలో మరణించారు. 2021లో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ నీలగిరి జిల్లా

కూనూర్ సమీపంలో భారత వాయుసేన హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. గతేడాది జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రివిజయ్ రూపానీ ప్రాణాలొదిలారు. ఈ ఏడాది బారామతి ఎయిర్ క్రాఫ్ట్ ప్రమాదంలో అజిత్ పవార్ కన్నుమూశారు. ఇలా జరిగిన విమాన ప్రమాదాల్లో ప్రముఖ వ్యక్తులే కాకుండావారితో ప్రయాణిస్తున్న పైలెట్లు, సిబ్బంది చనిపోవడం గమనార్హం. భారత్‌లోనే కాక ప్రపంచమంతటా ఇలాంటి ఎయిర్ క్రాఫ్ట్ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయితే ఈ విమాన ప్రమాదాలకు కారణాలు ఏమిటి?అనే ప్రశ్నకు జవాబులు వెతుక్కోవాల్సిందే. రెండు దశాబ్దాల క్రితమే దేశపౌరులకు చౌక విమానయానాన్ని అందించడానికి కొన్ని కార్పొరేట్ సంస్థలు సిద్ధమయ్యాయి. ఆయా సంస్థలకు చెందిన విమానాల్లో దేశీయంగా ప్రయాణించాలంటే రెండు, మూడు నెలలు ముందుగా టిక్కెట్లు బుక్ చేసుకుంటే, తక్కువధరకు ప్రయాణం దొరికేది. ఈ విధానంవల్ల కేవలం ధనికులకే పరిమితమైన విమానయానం పేద, మధ్యతరగతి వర్గాలకు వరమయ్యింది. ఐతే ఈక్రమంలో ఆయా వైమానికసంస్థలు ప్రయాణీకుల భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు పాటించడం లేదు. తక్కువ ఛార్జీలతో భద్రతగల ప్రయాణం అందించడం ఎవరికైనా కష్టం. కానీ ఆ సంస్థలు తమ ప్రయాణీకులకు భద్రతగల ప్రయాణాన్ని అందిస్తామని చెప్పాయి. పాత విమానాలను సెకండ్ సేల్స్‌లో కొనుక్కొని, వాటికి మరమ్మత్తులు చేసుకొని, ఆకాశయానానికి ఉపయోగించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. విమానాల మెయింటెనెన్స్ సరిగ్గా చేయకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణమే. అలాగని అన్నివేళలా ప్రమాదాలు సంభవించకపోవచ్చు. కానీ ఎప్పుడో ఒకప్పుడు ప్రమాదాలు జరగటం వల్ల తీవ్రమైన ప్రాణనష్టం ఎదుర్కొనక తప్పదు. రోడ్డు, రైలు మార్గాలలో జరిగే ప్రమాదాలలో వందశాతం ప్రాణనష్టం ఉండదు. కానీ ఎయిర్ ప్రమాదాల్లో ప్రాణనష్టం నూటికి నూరుశాతం ఉంటుంది. అందువల్ల విమానయానాన్ని నడిపే సంస్థలు విమానాల్లో గానీ, ఎయిర్పోర్టుల్లో గానీ సాంకేతికంగా నిర్వహణ పరంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. వీటి విషయంలో ఏమాత్రం ఏమరపాటు వహించినా భారీమూల్యం చెల్లించుకోక తప్పదు. కొన్ని ప్రైవేట్ ఏవియేషన్ సంస్థలు చార్టర్ ఫ్లైట్స్‌ను అద్దె కొనుగోలు పద్ధతిపై నడుపుతున్నాయి. వీటిని రాజకీయ నాయకులు, సినీనటులు, పారిశ్రామికవేత్తలుతమ వ్యక్తిగత ప్రయాణాలకు,ఎన్నికలప్రచారాలకు విరివిగా వాడుతున్నారు. ఐతే ఈ సంస్థలు తమ విమానాల నిర్వహణలో ఎటువంటి నాణ్యతలు పాటించడం లేదన్నది వాస్తవం. అందువల్లే చాలా ఎయిర్ ప్రమాదాలు జరుగుతున్నాయి. నేడు పేద, మధ్యతరగతి వర్గాలకు సాఫ్ట్వేర్ రంగం అందుబాటులోకి వచ్చింది. ఎక్కువమంది యువతీయువకులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంకా కార్యనిర్వాహక రంగంలో ఆయా వర్గాల పిల్లలు మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. వీరంతా కాలపరిమితి దృష్ట్యా విమానయానంపైనే ఆధారపడుతున్నారు. గతంలో భారత ప్రభుత్వం డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆధ్వర్యంలో విమాన ప్రమాదదర్యాప్తులు జరిపించేది. 2012 తర్వాత ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఆధ్వర్యంలో దర్యాప్తులు నిర్వహిస్తున్నది. ఐతే ఈదర్యాప్తుల్లో ఎక్కువగా సాంకేతిక లోపాలవల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలుతున్నది. అందువల్ల ఈ దర్యాప్తులు తూతూమంత్రంగా సాగుతున్నాయా? అనే అనుమానం లేకపోలేదు. ఇంకా ఆ దర్యాప్తుల్లో పైలట్ల నిద్రలేమి, పనిగంటల పెంపు, విధి నిర్వహణలో ఒత్తిడి, నిర్లక్ష్యం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా కారణమనే విషయాలు వెల్లడౌతున్నాయి. కానీ నష్ట నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా దేశ జనాభా అవసరాలకు తగినన్ని ఎయిర్పోర్టు, విమానాలు, పైలెట్లు లేరన్నది వాస్తవం. అందువల్ల పైలెట్లపై పనిభారం పడుతున్నది. ఏ మనిషికైనా తగినంత విశ్రాంతి లేకపోతే, తీవ్ర ఆందోళనకు గురౌతాడు. ఇది కూడా ప్రమాదాలు జరగడానికి ఒక కారణమే. విమాన ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాద స్థలాన్ని భద్రతా బలగాలు సీజ్ చేస్తారు. అక్కడ ఉన్న విమాన శకలాలను జాగ్రత్తగా సేకరిస్తారు. ముఖ్యంగా బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ చేస్తారు. ఇలా ఎంతో పగడ్బందీగా దర్యాప్తు చేస్తారు. ఐనప్పటికీ ప్రమాదానికి సరైన కారణాలను లిస్ట్ అవుట్ చేయలేక పోతున్నారు. ఇది మరిన్ని అనుమానాలకు దారితీస్తున్నది. చివరగా ఇంకో విషయం, ఏదైనా విమానం ప్రమాదంలో ఉందని తెలిసిన మరుక్షణంలో,ప్రయాణీకులు ముందస్తుగా ఎయిర్ బెలూన్లతో తప్పించుకునే అవకాశముందా?లేదా? అనే ప్రశ్నలకు నిపుణులు జవాబులు చెప్పాల్సిందే. ●

నకిలీ ఔషధాలను ఆదిలోనే అరికట్టాలి

మహమ్మద్ ఆరిఫ్

ఫార్మా హబ్‌గా హైదరాబాద్‌ను పాలకులు కీర్తిస్తున్నారు. విశ్వ నగరంగా పేర్కొంటూ అనేక ఫార్మా కంపెనీలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. అయితే ఇది ఒక వైపు మాత్రమే. ఇదే విశ్వనగరంలో నకిలీలు రాజ్యమేలుతున్నాయి. మెడికల్ మాఫియా ధన దాహానికి ప్రాణాలు సంకటంలో పడుతున్నాయి. ఏ మెడికల్‌లో నుంచి మందులు కొనుగోలు చేసుకోవాలో? అసలు ఏ మందు అసలుదో? ఏది నకిలీదో? తెలియక అమాయక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఇటీవల మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ పరిధిలో డ్రగ్ కంట్రోల్ అధికారులు జరిపిన దాడుల్లో వెలుగు చూసినా నకిలీ మందుల దందా ఈ ఆందోళనను మరింత పెంచుతున్నది. అయితే ఇది ఒక మెడికల్ దుకాణానికో, ప్రాంతానికో పరిమితమైనట్లు కనిపించడం లేదు. చాపకింద నీరులా దేశ వ్యాప్తంగా విస్తరించినట్లు అర్థమవుతున్నది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు నకిలీ మందులను తెప్పించి వాటిని బ్రాండెడ్ కంపెనీల పేర్లతో రాష్ట్రంలో చలామణి చేస్తున్నారు. షుగర్, బీపీ, గ్యాస్ట్రిక్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు వాడే మందులే ఎక్కువగా నకిలీ ఉంటుండడం గమనార్హం. రోజూ మందులు వాడకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్లే రోగులను లక్ష్యంగా చేసుకుంటుండడం తీవ్రఆందోళన కలిగిస్తున్నది. చాక్‌పీస్ పౌడర్, మొక్కజొన్న పిండితో కూడా నకిలీ మెడిసిన్స్ తయారు చేస్తున్నట్లు ఔషధ నియంత్రణ శాఖాధికారులు గతంలో గుర్తించారు. డాక్టర్ రెడ్డీస్, అబాట్, సన్ ఫార్మా గ్లెన్ మార్క్, అరిస్టో, టోరెంట్ కంపెనీల బ్రాండ్లను అతికించి నకిలీ మందులను విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు. అంతే కాకుండా మోతాదు కంటే అతి తక్కువ రసాయనాలతో మెడిసిన్స్ తయారు చేస్తున్నట్లు, ఒక ఫార్ములాకు బదులు

మరో ఫార్ములా వాడుతున్నట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. మరోవైపు ప్రభుత్వ డిస్పెన్సరీలకు సైతం నకిలీ మందులు సరఫరా చేసిన ఘటనలు గతంలో వెలుగు చూశాయి. అయితే ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకొని మందులను కొనకపోతే ఉన్న రోగం పోవడమేమో కానీ.. కొత్త రోగాలు వచ్చే ప్రమాదమున్నది. చాలా నకిలీ మందుల్లో అసలు ఔషధమే (యాక్టివ్ ఇంగ్రీడియంట్) ఉండడం లేదు. కేవలం సుద్దపొడి, పిండి కలిపి మందు బిళ్లలుగా తయారు చేస్తున్నారు. దీనివల్ల రోగికి వ్యాధి నయం కాకపోగా సరైన సమయంలో చికిత్స అందక వ్యాధి ముదిరి ప్రాణాపాయ స్థితికి చేరుకునే ప్రమాదముంది. మరికొన్ని నకిలీ మందుల్లో ప్రమాదకరమైన రసాయనాలు వాడుతున్నారు. ఇవి నేరుగా కిడ్నీలు, కాలేయంపై ప్రభావం చూపి పూర్తిగా ఫెయిల్ అయ్యేలా చేస్తున్నాయి. కొన్నేళ్లుగా డీసీఏ అధికారులు వరుసదాడులు చేస్తున్నారు. మెడికల్ దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపడుతున్నారు. 2024-25లో 400కు పైగా దాడులు నిర్వహించి వందకుపైగా క్రిమినల్ కేసులు నమోదుచేశారు. రూ.పదికోట్లకు పైగా నకిలీ, నాణ్యతలేని మందులు సీజ్ చేశ

మాజీ మంత్రి రజినికు వైకాపా అధినేత జగన్ పరామర్శ

గుంటూరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలకు అండగా నిలిచి ధైర్యంగా నిలబడాలని వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి రజిని కోరారు.మాజీ మంత్రి రజినిపై టిడిపి నాయకులు కార్యకర్తలు శనివారం చేసిన దాడిపై ఆదివారం ఉదయం జగన్ ఫోన్ ద్వారా పరామర్శించారు.రాష్ట్రంలో జంగిల్ రాజ్ పాలన నడుస్తుందన్నారు .చంద్రబాబు ఆటవిక పాలన చేస్తున్నారని శాంతిభద్రతలు కుప్పకూలి పోయాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులను అడ్డుపెట్టుకుని చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ పాలన పై ఎవరూ ప్రశ్నించకుండా దాడులు చేయిస్తున్నారని జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఎల్లవేళలా ఉంటుందని కూటమి ప్రభుత్వ అరాచకాలను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ మంత్రి రజినికి వైకాపా అధినేత జగన్ ధైర్యం చెప్పారు..

గుంటూరు వార్త

అభివృద్ధికి నోచుకోని

విజయవాడ-రేపల్లె కృష్ణా కరకట్ట మార్గం

ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల పరిధిలోని కృష్ణా కరకట్ట రహదారి మార్గం పూర్తిస్థాయిలో ఆధునీకరణకు నోచుకోనందున వాహన చోదకులు,ప్రయాణీకులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కృష్ణా కరకట్ట రహదారి పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిందని ప్రజలు గగ్గోలుపెడుతున్నారు. కరకట్ట రహదారి సమస్యాత్మకంగా మారింది.వరదల ముంపును తట్టుకునేందుకు తగిన విధంగా కరకట్ట ఎత్తు పెరగడంలేదు.అనాడు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కరకట్ట రహదారిని ఏర్పాటు చేసినప్పటికీ నేడు మరమ్మతుల సమస్య వెంటాడుతోంది.

కొల్లిపర-ప్రభాతవార్త

గతంలో ప్రయాణ సమయాన్ని ఆదా చేసేందుకు కీలకమైన రవాణా వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. రహదారి వాహనాల రద్దీ పెరిగింది. యువత వేగవంతంగా ద్విచక్ర వాహనాలను పరుగుపెట్టించడంతో నాడు విజయవాడ పోలీస్ శాఖ ఉన్నతాధికారులు స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేయించారు.కాలగమనంలో రహదారి మార్గం నాణ్యత దెబ్బతింది. విజయవాడ-అవనిగడ్డ, విజయవాడ-రేపల్లె కృష్ణా కరకట్ట రహదారి మార్గాలలో అవనిగడ్డ,రేపల్లె ఆర్టీసీ డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తున్నాయి.తెనాలి, విజయవాడ ఆర్డినరీ బస్సులు నడుపుతున్నారు.కృష్ణా నదికి చెరోవైపు ఏర్పాటు చేసిన కరకట్ట రహదారి మార్గాలు ప్రజలకు ఉపయోగకరంగా మారాయి.విజయవాడ-అవనిగడ్డ కరకట్ట మార్గం 68 కి.మీ దూరం ఉంటే విజయవాడ-రేపల్లె కరకట్ట మార్గం 72 కి.మీ దూరం ఉంది.విజయవాడ-రేపల్లె కరకట్ట రహదారిపై పలుచోట్ల గుంతలు,బీటలు ఏర్పడ్డాయి. అధ్వాన్నస్థితిలోని రహదారి ప్రాంతంలో బస్సుల,లారీల కమాన్ కట్టలు విరిగిపోతున్నాయి. రేపల్లె, భట్టిప్రోలు,కొల్లూరు,కొల్లిపర,దుగ్గిరాల,మంగళగిరి మండలాల ప్రజలు విజయవాడ నగరానికి తక్కువ సమయంలో చేరుకోవడానికి ప్రధాన మార్గంగా కృష్ణా కరకట్ట రహదారి అందుబాటులో ఉంది.ఇసుకలోడు లారీలు విపరీతంగా తిరగడం వలన రహదారి దెబ్బతింది.కరకట్ట రహదారికి రివిట్‌మెంట్ పనులు జరగకపోవడం వలన మెతకిచ్చి కరకట్ట రహదారి క్రుంగుతోంది.కొల్లూరు-ఈపూరు మధ్య కరకట్ట రహదారి మధ్యన కిలో మీటరు దూరం మరమ్మతుల కోసం రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు కృష్ణానదీ పరిరక్షణ శాఖ జెఇ విజయరాజు ప్రకటించారు.అయితే మిగిలిన ప్రాంతాలలో రహదారి మరమ్మతుల మాటేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సంవత్సరాల తరబడి రహదారి మరమ్మతులు జరగని కారణంగా తరచూ జరుగుతున్న ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కరకట్ట రహదారిని పూర్తి స్థాయిలో ఎందుకు ఆధునీకరించరని ప్రజలు అడుగుతున్నారు.రహదారి మలుపులు ఉన్న ప్రాంతంలో సిగ్నల్స్ లేవు.రహదారి సూచికలు లేని కారణంగా వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయి.అనుమతి లేకుండా స్పీడు బ్రేకర్లు వేస్తున్నారు.వరదలు వచ్చినప్పుడు మాత్రమే హడావుడిగా ఇసుక మూటలు వేసి చేతులు దులుపుకుంటున్నారు.పెదకొండూరు నుంచి గొడవర్రు వరకు కట్ట రహదారి వెడల్పు చేయని కారణంగా వర్షాకాలంలో గోతులు,గతుకులపై డ్రైవింగ్ చేయలేక కరకట్ట రహదారి కిందకు దిగి ఓ గ్రామంలోకి ప్రవేశించి మరలా కరకట్ట రహదారిలోకి వాహనాల డ్రైవర్లు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కృష్ణానది కరకట్ట ఎత్తు 15 అడుగులకు పెంచాలి...

అత్తలూరిపాలెం స్లూయిజ్ వద్ద కృష్ణానది మేటలు వేసింది. ముళ్ళపొదలు పెరిగిపోయాయి. వర్షాకాలంలో గ్రామాలలో నిల్వ చేరే వర్షపు నీరు కృష్ణానదిలో కలిసిపోయే విధంగా స్లూయిజ్ ఏర్పాటు చేశారు.కృష్ణానదిలోకి ఈ నీరు వెళ్ళకపోగా నదిలో నీటి మట్టం పెరిగినప్పుడు ఈ స్లూయిజ్ మార్గం నుంచి గ్రామాలలోకి నది నీరు ప్రవహిస్తోంది.మరింత సమస్యను ప్రజలు ఎదుర్కొంటు న్నారు. గతంలో ఓలేరు వద్ద కృష్ణానది కరకట్ట తెగినప్పుడు రేపల్లె పట్టణం వరదలో చిక్కుకుపోయింది. కరకట్ట పక్కనే అనధికారికంగా రొయ్యల చెరువులు సాగవుతున్నం దున కరకట్ట బలహీనపడి ముప్పు ఏర్పడింది. వరద ఉధృతిని కరకట్ట తట్టుకోలేక తెగిపోయింది. ఏనాడో కృష్ణానది కరకట్టను ఆధునీకరించి ఉంటే వరద ముంపు సమస్య ప్రజలకు ఏర్పడేది కాదు.కృష్ణానది కరకట్టను కనీసం 15 అడుగుల ఎత్తుకు పెంచితే ఎటువంటి సమస్యలు తలెత్తవని సాంకేతిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు.వరదల సమయంలో మాత్రమే అధికారులకు కృష్ణా కరకట్ట గుర్తుకురావడం బాధాకరమంటున్నారు.

నాణ్యతలేని చిప్స్‌కంకరతో రహదారి గోతులు పూడ్చిన దృశ్యం

కరకట్ట రహదారిలో గోతులు

అమరావతికి అనువైన మార్గం...

విజయవాడ దగ్గర,గొడవ్రరు నుంచి పెదకొండూరు వరకు కరకట్ట రహదారిని వెడల్పు చేయలేదు.వల్లభాపురం నుంచి అత్తలూరివారిపాలెం వరకు రహదారి మరమ్మతులకు చేరడంతో ముక్కతో కూడిన తెల్లటి చిప్స్‌పోసి చదును చేశారు.వరదలను తట్టుకునే విధంగా రహదారిని అభివృద్ధి చేయడంలో భాగంగా నాలుగు లైన్ల రహదారిగా మార్పు చేసేందుకు ఏపీసీఆర్డీఏ ప్రణాళికలను సిద్ధం చేయాల్సి వుంది.అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి నాలుగు లైన్ల రహదారి నిర్మాణంతో పాటు కరకట్ట ఎత్తు పెంచి సైడ్ వాల్స్ పెన్సింగ్ ఏర్పాటు చేసి కార్యాచరణలోకి తెస్తే విజయవాడ-రేపల్లె కరకట్ట రహదారి మార్గం ద్వారా అమరావతి రాజధాని ప్రాంతానికి,విజయవాడకు మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. ఓలేరు, పెదపులివర్రు, దోనేపూడి, కొల్లూరు, చిలుమూరు, వల్లభాపురం, గొడవర్రు, చిర్రావూరు మీదుగా విజయవాడ నగరానికి బస్సుసౌకర్యం అందుబాటులో ఉన్నందున కృష్ణానది అందాలను వీక్షిస్తూ కరకట్ట రహదారిలో ప్రయాణించవచ్చు. పర్యాటక రంగం అభివృద్ధికి ఈ రహదారి మార్గం దోహదపడుతుంది.కృష్ణానది కరకట్ట,రహదారి అభివృద్ధిపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి కేంద్రీకరించాలని కృష్ణానదీ పరివాహక ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కృష్ణా నదిలో వైభవంగా నృసింహుని

తెప్పోత్సవం

మంగళగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : మాఘ పౌర్ణమి సందర్భంగా సీతానగరం వద్ద కృష్ణా నదిలో మంగళగిరి పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి తెప్పోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెప్పోత్సవం నందు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, విజయవాడ పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణమూర్తి, కార్యనిర్వాహణాధికారి శ్రీను నాయక్ లు విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఏర్పాట్లను ఏర్పాట్లను ఆలయకార్యనిర్వాహణాధికారి సునీల్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్పొరేషన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

నగర కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరుకార్పొరేషన్, ఫిబ్రవరి1, ప్రభాతవార్త : గుంటూరు నగరంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10.30 గంటలకు మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధిపతుల సమక్షంలో ప్రజల నుంచి నేరుగా అర్జీలను, ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని కమిషనర్ వెల్లడించారు.

నగరంలో ప్రధానమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహాశివరాత్రి తిరునాళ్ళకు

గోవాడ ముస్తాబు

అమర్తలూరు మండలం ఫిబ్రవరి1(ప్రభాతవార్త): ఫిబ్రవరి15న జరగబోయే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా,గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తిరునాళ్లకు వచ్చే భక్తులకు ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,రేపల్లె సబ్ కలెక్టర్ ఎన్.రామలక్ష్మి పేర్కొన్నారు.ఆదివారం బాపట్ల జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన అమర్తలూరు మండలం,గోవాడ గ్రామంలో కొలువైన,శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులు భక్తులకు కల్పించవలసిన సౌకర్యాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో, రేపల్లె సబ్ కలెక్టర్ రామలక్ష్మి, డిఎస్పి ఆవుల సాంబశివరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. సభకు శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షులు పావులూరి రమేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ, మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ప్రధానంగా పోలీస్ శాఖ సందీప్ భద్రతలు లో ఎటువంటి రాజీ పడకుండా తమ విధులను నిర్వర్తించాలని అలాగే విద్యుత్ రెవిన్యూ ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉండి నిరంతరం క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఒకరికొకరు సమన్వయంతో దేవస్థాన సిబ్బందికి సహకరిస్తూ అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. డిఎస్పి సాంబశివరావు మాట్లాడుతూ,తిరునాళ్ల సందర్భంగా పోలీసు శాఖ తరపున పూర్తి బందోబస్తు నిర్వహిస్తామని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించమని శాంతి భద్రతల విషయంలో రాజీ పడే

మాట లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కారణంగా అధిక సంఖ్యలో మహిళలు పిల్లలు తిరునాళ్లకు స్వామి వారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని ఆర్టీసీకి ఎటువంటి ఆదాయం ఉండదని కావున బస్సులు నిలుపుకునే పార్కింగ్ స్థలం కోసం,రైతుల వద్ద నుండి భూమిని ఉచితంగా దేవస్థానం కమిటీ వారు ఇప్పించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఇంజనీరింగ్ శాఖ అధికారులు శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి మంతెన శ్రీనివాస వర్మ,చెరుకుపల్లి మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,పలువురు ప్రభుత్వ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యల కేసులో అంబటికు రిమాండ్

గుంటూరు (లీగల్), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీమంత్రి, వైసిపి నాయకులు అంబడి రాంబాబుకు రిమాండ్ విధిస్తూ గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ జి.స్రవంతి ఆదివారం రాత్రి 11:30 గంటలకు ఆదేశాలు జారీ చేశారు. నల్లపాడు పోలీసులు ఆయనపై రెండు కేసులు నమోదు చేసిన విషయం విదితమే. ఆదివారం సాయంత్రం నల్లపాడు పోలీస్ స్టేషన్ నుండి వజ్ర వాహనంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం జిల్లా కోర్టు ఆవరణలోని స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరు పరిచారు. రాష్ట్రవ్యాప్తంగా అంబటిపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయని పదేపదే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నట్లు పోలీసులు తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. సమాజంలో ఉద్రిక్తతలు పెంచడమే లక్ష్యంగా అంబటి తీరు ఉందని, సీఎం చంద్రబాబుపై అత్యంత అసభ్య పదజాలంతో దూషణలు చేస్తున్నారని, రెండు వర్గాల మధ్య వైషమ్యాలు పెంచి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. అంబటికి రిమాండ్ విధించకపోతే లా అండ్ ఆర్డర్ సమస్యతో పాటు, ఆయనకు ప్రాణహాని ఉందని పోలీసులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు చెలరేగే అవకాశం ఉందని, 14 రోజుల రిమాండ్‌తో పాటు పోలీసు కస్టడీ కోరారు.

నన్ను ఇబ్బంది పెట్టారు,అంబటి : అంబటి నల్లపాడు పోలీసులు శనివారం సాయంత్రం నుండి తనను ఇబ్బంది పెట్టారని అంబటి రాంబాబు మేజిస్ట్రేట్ స్రవంతి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల ఆదేశాలతో తన రెండు కాళ్లు చీల్చి బాధించారని పేర్కొన్నారు.సీనియర్ న్యాయవాది పొనవల్ సుధాకర్ రెడ్డి అంబటి రాంబాబు తరఫున వాదనలు వినిపించారు

భగవాన్ శ్రీ సత్య శిరిడి సాయిబాబా 20వ వార్షికోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ

మంగళగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : దక్షిణ శిరిడీగా పేరుపొందిన పెదవడ్లపూడి గ్రామంలోని భగవాన్ శ్రీ సత్య శిరిడి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్స మహోత్సవ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్, పాతూరి నాగభూషణం ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో 20వ వార్షికోత్సవ మహోత్సవములను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటులను ఆయన పర్యవేక్షించారు.మంగళవారం ఉదయం 5 గంటల నుంచి కాగాడ హారతి తో మొదలై పాలాభిషేకం బాబా వారికి అన్నాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సినీ సంగీత గాయనీ గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ కళాకారులచే హాస్యవల్లరి, డూప్ స్టార్స్, మ్యాజిక్ షో తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వార్షికోత్సవ

మహోత్సవమునకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు పలువురు ప్రముఖులు, పాల్గొంటారని పాతూరి నాగభూషణం తెలియజేశారు. అలాగే ఉదయం ఎనిమిది గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, స్వామి వారి భక్తులు విచ్చేసి బాబా వారి ఆశీర్వచనాలు తీసుకొని ఆయన కృపకు పాత్రులు కాగలరని ఆయన భక్తులకు మనవి చేశారు.

శ్రీసాయి రాగాసంగీత కళాశాల పంచమ వార్షికోత్సవాలు

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శ్రీసాయిరాగా సంగీత కళాశాల పంచమ వార్షికోత్సవాలు సంస్థ ప్రిన్సిపాల్ మునిపల్లె రమణి ఆధ్వర్యంలో ఉల్లాసంగా జరిగాయి.అతిథులుగా వినుకొండ శాసనసభ్యులు,వినుకొండ నియోజకవర్గ చీఫ్ విప్,ఆంధ్రప్రదేశ్,జి.వి.ఆంజనేయులు,అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్,డాక్టర్ జాస్తి వీరాంజనేయులు,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య పాల్గొని జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.తొలుత రమణి మునిపల్లె ప్రార్థనాగీతంతో స్వరార్చన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

270 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

-పేద విద్యార్థులను ఆదుకోవడం ప్రశంసనీయం

-సమాజ హితం కోసం రామచంద్ర ప్రభు సంక్షేమ కార్యక్రమాలు

ఉపకార వేతనాల పంపిణీలో పలువురు వక్తలు

గుంటూరు ఫిబ్రవరి1 ,ప్రభాతవార్త : గుంటూరు పట్టణంలోని ఆర్.అగ్రహారం లో రామనామ క్షేత్రం ప్రాంగణంలో ఆదివారం 270 మందిప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కృష్ణదేవరాయ ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థులకు పన్నెండు లక్షల పన్నెండు వేల అయిదు



వందల రూపాయలు చెక్కుల రూపంలో అందజేయటం జరిగింది.సభాధ్యక్షత వహించిన తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ తాను చదువుకునే రోజులలో కేవలం 16 రూపాయలు పదవ తరగతికి పరీక్ష ఫీజు కట్టలేని గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నానని, బీటెక్ ఇంటర్ చదివే రోజుల్లో గవర్నమెంట్ నుంచి వచ్చిన 450 రూపాయల ఉపకార వేతనాలతో చదువుకుని జీవితంలో స్థిరపడ్డాక మరలా తిరిగి సమాజానికి ఇవ్వాలనే ఉద్దేశంతో 199596 లో ఇద్దరు విద్యార్థులతో మొదలుపెట్టి, నేటికి సుమారు 40 వేల మంది విద్యార్థులకు 23 కోట్ల రూపాయలు ఉపకార వేతనాలుగా కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్టు ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. మేజర్ కాంట్రిబ్యూషన్ తులసి సీడ్స్ సమకూరుస్తుందని దానితో పాటుగా గుంటూరు నగరంలోని కొంతమంది సమాజ హితం కోరే పెద్దలు ఈ కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్టులో సభ్యులుగా చేరి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ద్యార్థులందరూ కూడా ఉన్నత స్థితికి వచ్చిన తర్వాత సమాజ హితం కోసం ఇదే విధంగా సేవా కార్యక్రమాలు జరిపి భరతమాత రుణం తీర్చుకోవాలన్నారు. భవిష్యత్ లో ఏమి కావాలనుకుంటున్నారో క్షణమే నిర్ణయం తీసుకోవాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తామిచ్చే ఉపకారవేతనాలు దానం లేదా సహాయం అని తాము అనుకోవడం లేదని ,భవిష్యత్ లో చేయబోయే దేశసేవకు పెట్టుబడిగా మాత్రమే భావిస్తున్నామన్నారు.ఏటుకూరి మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య మాట్లాడుతూ ఎవరి స్వార్థం వారు చూసుకునే ఈ రోజుల్లో తులసి రామచంద్ర ప్రభు స్వయంగా సంపాదించిన డబ్బుతో నిస్వార్థంగా కొన్ని కోట్ల రూపాయలను పేద విద్యార్థులకు ఉపకారవేతనాల రూపంలో పంచి పెడుతున్న తులసి రామచంద్రప్రభు వంటి వ్యక్తులు సమాజంలో చాలా అరుదుగా ఉంటారన్నారు. ఆయన ఆశయాన్ని అర్థం చేసుకుని వారు అందించే ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని సమాజానికి మేలు చేయాలని కోరారు.ఎటువంటి ప్రత్యక్ష రాజకీయాలలో లేకపోయినా యువతకు విద్య, ఉద్యోగ విషయాలలో తోడ్పడుతూ, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు, వారి సహాయార్థమై ప్రభుత్వానికి లక్షల రూపాయలను వెచ్చిస్తూ, ఇంకా ఎన్నో రకాలుగా ప్రభు ప్రజాసేవ చేస్తున్నారని ప్రతి రాజకీయ నాయకుడు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవ చేయాలని బళ్ళా నరేంద్ర తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రైతులు నష్టపోకూడనే సదుద్దేశంతో తులసి సీడ్స్ పత్తి విత్తన సంస్థను స్థాపించి రైతులకు ఎంతో ఉపయోగ పడుతున్నారన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి, మంచి ఉద్యోగాలు సంపాదించుకుని తల్లిదండ్రుల అండగా నిలవాలని కోరారు. గుంటూరు సర్వజనాసుపత్రికి, మెడికల్ కళాశాల బస్సులకు పది కోట్ల రూపాయలు విరాళంగా ఇవ్వడం చాలా గొప్ప విషయమని ప్రభుని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముందుగా ట్రస్ట్ సభ్యులను రామచంద్ర ప్రభు పుష్పగుచ్చాలతో శాలువాలతో సత్కరించారు. తులసి రామచంద్ర ప్రభు , సతీమణి అరుణ చేసిన సేవలను కొనియాడుతూ సన్మానించారు .ఈ కార్యక్రమంలో కొందరు ట్రస్ట్ కు తమ విరాళాలను అందజేశారు. కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్ట్ నారదాసు శ్రీహరిరావు, పుర ప్రముఖులు తోట శంకరరావు, తిమ్మిశెట్టి నారాయణరావు, పసుపులేటి రమణయ్య, అంకిరెడ్డి సాంబశివరావు, నారదాసు కోటేశ్వరరావు, పుచ్చకాయల ఆనంద్, కనదం నరేంద్రనాథ్, దళావాయి సుబ్రహ్మణ్యం, మిరియాల శ్రీనివాస్,, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'అంబటి'పై దాడిని ఖండిస్తున్నాం: వైకాపా నేత డాక్టర్ 'గజ్జల'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడారు. తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని నాడు 2024 సెప్టెంబర్ 24న ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశాలు పెట్టి ప్రపంచంలోని వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారని వారికి వత్తాసు పలుకుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి దేవస్థానం మెట్లను కడిగారని పచ్చ మీడియాలో అబద్ధపు ప్రచారాన్ని పదేపదే చూపించి ప్రచారం చేసి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారన్నారని అన్నారు.

నేడు సుప్రీంకోర్టు సిబిఐ కమిటీతో విచారణ జరిపించి తిరుమల లడ్డు ప్రసాదంలో ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పినందున చంద్రబాబు గారు వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణ చెప్పకపోగా డైవర్షన్ పాలిటిక్స్ కి తెర లేపుతూ అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి పట్టణంలో ప్రతి గ్రామంలో బ్యానర్లు వేయిస్తూ అందులో మాజీ సీఎం ఫోటో ప్రచురించి తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని తప్పుడు ప్రచారం చేయిస్తూ వారి అనుచరులతో గొడవలను రెచ్చగొడుతూ ప్రేరేపిస్తున్నారనీ పోలీసులు చూస్తూ ఉన్నారని ఆ బ్యానర్ లను తీసేయాల్సిన బాధ్యత పోలీసుది కాదా అని ప్రశ్నించారు. ఇందువలన లా అండ్ ఆర్డర్ అదుపుతప్పుతోందని నిన్న మాజీమంత్రి అంబటి రాంబాబు పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని అన్నారు. మనం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఉన్నామా అంటే క్వశ్చన్ మార్క్ గానే కనిపిస్తుందని మన రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగమే అమలవుతుందని దానికి ఉదాహరణ కాపు నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు గారిని మట్టు పెట్టేందుకు చంద్రబాబు నాయుడు అనుచరులు నిన్న చేసిన అరాచకమే ఒక ఉదాహరణ అని అన్నారు.

పోలీసులు చూస్తూ ఉన్నారే తప్ప ఎలాంటి చర్య తీసుకోలేదని మాజీ మంత్రి ఇంటిని కార్లను ధ్వంసం చేస్తూ నిప్పు పెట్టారని అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

సత్తెనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన బ్యానర్లను వెంటనే తొలగించాలని సిఐకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ, మండల, గ్రామ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాలు జారి నీటిలో పడి ఒకరి మృతి

పెదకూరపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: బలుసు పాడు గ్రామానికి చెందిన గంజి మాల బాబురావు ఆదివారం ఉదయం గేదెలకు మేత నిమిత్తం పొలానికి వెళ్లి నీటి కుంటలో జారిపడి మృతి చెందినట్లు వారి బంధువులు గంజి మాల విజయ్ బాబు తెలిపారు. మేతకు వెళ్లిన వ్యక్తి ఎంతవరకు రాకపోవడంతో అనుమానం వచ్చి పరిసర ప్రాంతాలు పరిశీలించామని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. పక్కనే ఉన్న నీటి కుంటలో కాలు జారిపడి మృతి చెంది నట్లు గుర్తించారు. విషయాన్ని పెదకూరపాడు పోలీస్నేషన్కు వివరించారు. ఎస్సై గిరిబాబు కేసు నమోదు చేసి పీఎం నిమిత్తం అమరావతి మృతదేహాన్ని తరలించారు

'అంబటి' అనుచిత వ్యాఖ్యలపై పెదకూరపాడులో ఫిర్యాదు

పెదకూరపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సీఎం చంద్రబాబు ని బహిరంగంగా దుర్భాషలాడి అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై పెదకూరపాడులో ఫిర్యాదు నమోదయింది. మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో తమ నేతను

దుర్భాషలాడి అవమానపరిచారని అంబటి అనుచిత వ్యాఖ్యలు పై ఫిర్యాదు చేశారు. ఎస్సై గిరిబాబుకి తమ కంప్లైంట్ అందించారు. ఈ కార్యక్రమంలో మల్ల రమేష్, మద్దిరాల గంగాధర్ బెల్లంకొండ గోపాల్ రావు, వడ్లమూడి అప్పారావు, గల్లా శివ, మక్కెనసాగర్, జంగాల వరప్రసాదు, కల్పన పాల్గొన్నారు.

'దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలన్నదే లక్ష్యం'

పెదనందిపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం. హిందూ సంస్కృతిని. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి మన దేశాన్ని తిరిగి విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా మన నిరంతర కృషిని ఒకసారి మననం చేసుకుంటూ. భవిష్యత్ సాధన మార్గాన్ని దర్శిస్తూ. ఈ మహత్తర కార్యక్రమంలో హిందూ బంధువులందరికీ బాగస్వామి కావాలని విజ్ఞప్తి చేస్తూ. దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ హనుమత్ ఉపాసకులు అయోధ్య రామాలయం ప్రతిష్టాపన యంత్ర రూపకర్త శ్రీ శ్రీ శ్రీ అన్నదానం చిదంబర పేర్కొన్నారు. పెదనందిపాడు అశోక పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన పెదనందిపాడు ఖండ హిందూ సమ్మేళనం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి అశోక పాఠశాల ఎండి పోపూరి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. చిదంబర తన ప్రసంగం కొనసాగిస్తూ హిందువులంతా ఒకటేనని ధర్మ విలువలు గురించి మనం

ప్రచారం చేయలేకపోవడం వలన వెనకబడిపోయా మన్నారు. తులసి మొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి వ్యక్తి భగవద్గీత చదవాలన్నారు. యావత్ ప్రపంచానికి భగవద్గీత మార్గదర్శకమన్నారు. మధ్య మధ్యలో హిందూ మతాన్ని వ్యతిరేకించే వారిపై చురకలు వేస్తూ ప్రేక్షకులు చేత కర తాళ ధ్వనులు చేయించారు. ఆరోగ్యానికి ఒకే ముందు యోగా అన్నారు. గతంలో పాఠశాలల్లో విద్యార్థులు చదవకపోతే ఉపాధ్యాయులు వారిని చెవులు పట్టుకొని గుంజుళ్ళు తీయించే వారిని గుర్తు చేస్తూ ఈ గుంజుళ్ళు తీయడం కూడా ఆరోగ్యంమేఅన్నారు. హిందూ సమాజ స్థాపన చైతన్యపరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ హిందూ సమ్మేళనంలో

శ్రీ లక్ష్మీ గణపతి విద్యాపీఠం నిర్వాహకులు బిజెపి రాష్ట్ర నాయకులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు జంధ్యాల రామలింగేశ్వర ప్రముఖ న్యాయవాది రాజకీయ విశ్లేషకులు చుండూరు సుందర రామ శర్మ. ఆర్ఎస్ఎస్ ఖండ సంఘ సాలక్ కొల్లా దశరథరావు. కాకానీ పృథ్వీరాజ్. కొమ్మమూరి శ్రీధర్ బాబు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు దాసరి శేషగిరిరావు. ముద్దన రాఘవయ్య. అరవపల్లి రామసుబ్బారావు లు పాల్గొని ప్రసంగిస్తూ. గడప లోపలే కులం గడప దాటితే హిందువులం. హిందువుగా జీవించు హిందువునని గర్వించు. అంటూ నినాదాలు చేశారు. కులాలు ప్రాంతాలు వృత్తులు పార్టీలు వేరైనా. మనమంతా హిందువులం అనే భావన కలిగి జీవించినప్పుడే మన దేశాన్ని ధర్మాన్ని ఆలయాలను ఆడబిడ్డలను మనం కాపాడుకోగలుగు తామన్నారు. పెదనందిపాడు లో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమం పూర్తి విజయవంతానికి సహకరించిన స్వయం సేవకులు. వెలగా గంగాధర్. వెల్లటూరి శ్రీహరిబాబు. మారిశెట్టి నాగేశ్వరావు. బిరుదు రాజు లక్ష్మణ రాజు. చేరెడ్డి నాగిరెడ్డి. తంగేళ్ల ఏడుకొండల రాజు. అశోక పాఠశాల స్కౌట్ విద్యార్థులకు. హిందూ సమ్మేళనం నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

పల్నాడు జిల్లా వార్త

'పేదలకు అండగా కూటమి ప్రభుత్వం'

చిలకలూరిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణం సంజీవనగర్ కు చెందిన మేడబలిమి జాక్జాయ్ అనే చిన్నారికి క్యాన్సర్ వైద్య నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి 5లక్షల రూపాయల విలువైన ఎల్ఒసి ను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు అందచేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం రోగుల్ని పట్టించుకోకుండా, దిలీళినీ ని నిలిపేసి పేద ప్రజల మరణానికి కారణం అయ్యింది, కానీ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఆలా జరగకూడదు అని నిధుల్ని ప్రజలకు అందిస్తూ, వైద్యం చేయించుకోలేని వారికి ముందుగా లివీది ఇచ్చి వారి వైద్యానికి సహాయం చేసి కూటమి ప్రభుత్వం వారిని ఆదుకుంటున్నది అని మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు..

అరుణాచల క్షేత్రంలో గిరి ప్రదక్షిణకు భక్తుల పయనం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం గణపవరం గ్రామ వాస్తవ్యులు గణపవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణ కార్యనిర్వాహకులు మండలనేని వెంకటేశ్వర్లు స్వామి ఆధ్వర్యంలో మాఘపౌర్ణమి సందర్భంగా 25వ అరుణాచల గిరి ప్రదక్షణకు స్వామివారి భక్తులు నాలుగు బస్సులలో సుమారు 200 మంది భక్తులు సిద్ధమ య్యారు. ఈ శుభ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , జనసేన పార్టీ యువ నాయకులు మండలి చరణ్ తేజ , గణపవరం గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయంలో వారి ప్రయాణం సుఖవంతం, శుభప్రదం కావాలని ఆ మహాశివుని దర్శించుకుని క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అరుణాచలేశ్వర స్వామి కృప అందరికీ చేకూరాలని ఆకాంక్షిస్తూ భక్తులను గిరి ప్రదక్షణకు సాగనంపారు. ఈ దైవకార్యక్రమంలో గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు , నాగభూషణం తదితర భక్తులు పాల్గొన్నారు.

మస్తాన్‌వలి మృతికి 'మర్రి' ఘననివాళి

చిలకలూరిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం గణపవరం గ్రామ వాస్తవ్యులు, పోతురాజు క్యాటరర్స్ వంట మాస్టర్స్ షేక్ సైదావలి, ఆలా సైదులు , బాలా సైదులు తండ్రి మస్తాన్ వలి కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులుమర్రి రాజశేఖర్ ,సోమేపల్లి వెంకటసుబ్బయ్య వారి స్వగృహానికి చేరుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని మరియు సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారివెంట బడే రామారావు, ,గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు, కాట్రు శ్రీనివాసరావు ,బడే పోతురాజు ,బడే రమేష్ ,నాగయ్య , సుబ్రహ్మణ్యం, నాగభూషణం తదితరులున్నారు.

గణతంత్ర పురస్కారం అందుకున్న బాణావత్ భవానీశంకర్ నాయక్‌కు సత్కారం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో జూనియర్ లైన్ మెన్ పనిచేస్తున్నటువంటి బాణావతు భవాని శంకర్ నాయక్ కు గణతంత్ర దినోత్సవం రోజున పల్నాడు జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఈ ఎం.శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. సుగాలి కాలనీ గ్రంథాలయం నందు భవాని శంకర్ ను సన్మాన కార్యక్రమం ఆదివారం గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఉపాధ్యాయులు, సుగాలి పెద్దలు మాట్లాడుతూ చిన్న వయస్సులో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల సుగాలి కాలనీకి మంచి పేరు వచ్చిందని, మునుముందు మరెన్నో మంచి కార్యక్రమాలు చేసి ఉన్నత పదవులు అతిరోహించి,

ఇలాంటి అవార్డులు మరింత తీసుకోవాలని ఆకాంక్షించారు. సమస్యల పైన సుగాలిలంతా సంఘటితం కావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కలిసికట్టుగా ఉంటేనే ఏ సమస్యలైనా పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆ తదుపరి భవాని శంకర్ ను ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా అతని సతీమణి లక్ష్మీబాయిని, తల్లిదండ్రులు బి.చాంప్లు నాయక్ , మత్రిభాయి కు సుగాలి పెద్దల చేత సన్మానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి, శ్రీను నాయక్, బి.హనుమ నాయక్, బి.నాగులు నాయక్, బి.అంజిబాబు నాయక్ డి.బాలు నాయక్, కే.సోమల నాయక్ , ఎం.లక్ష్మానాయక్ బి.చిన్న రాములు నాయక్ బి.సతీష్ నాయక్, బి.శివ నాయక్, ఎన్.బాలాజీ నాయక్ బి.రాంబాబు నాయక్, ఆర్.మోహన్ నాయక్.తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కోదండ రామాలయం, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల వార్షికోత్సవం

పెదనందిపాడు, ఫిబ్రవరి 1 ,ప్రభాతవార్త: నాగులపాడు లోని శ్రీ శృంగేరి శారదా పీఠ పాలిత శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయముల సముదాయములోని. శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మొదటి వార్షికోత్సవం సందర్భంగా శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు. నాగవల్లి దళార్చన (తమలపాకుల పూజ) తదితర కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కంచి బోట్ల శ్రీనివాస శర్మ .పాటిబళ్ళ త్రినాధ శర్మలచే అత్యంత వైభవంగా నిర్వహించారు. నాగరాజ భజన బృందం వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా

పారాయణం శ్రావణానందంగా నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయం నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఆలయ అర్చకులు వేప వెంకట శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో స్వామివార్లకు పంచామృతాభిషేకాలు. ఇత్యాది కార్యక్రమాలు కన్నుల పండగగా నిర్వహించారు. ఆలయాల పాలకమండలి వారు అన్ని దేవాలయాలను సందర్శించిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

'అంబటి' వ్యాఖ్యలపై భగ్గుమన్న నియోజకవర్గ 'కూటమి' నేతలు

-తాలూకా సెంటర్‌లో గడ్డిబొమ్మ దహనం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సిఎం నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి నాయకులు ఆదివారం పట్టణంలో 'అంబటి' గడ్డిబొమ్మను దహనం చేసిన నిరసన తెలిపారు. తాలూకా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, 'కూటమి' నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'అంబటి' వ్యాఖ్యలపై టిడిపి నేత ఖండన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సిఎం చంద్రబాబుపై వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్, కోడెల చౌక్ వద్ద ఆయన గడ్డిబొమ్మను దహనం చేశారు.

సిఎం చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని పేర్కొన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని, అంబటికి గుణపాఠం చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. ఆయన వ్యాఖ్యలు ఎంత తీవ్రమైనవో, టిడిపి కార్యకర్తలు మనోభావాలను ఎంత దెబ్బతీశాయో తెలుసుకొని మరొక్కసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అంటూ టిడిపి నాయకుడు సయ్యద్ పెద కరిముల్లా పేర్కొన్నారు.

అంబటి అనుచిత వ్యాఖ్యలపై టీడీపీ నిరసన

-నందిగామ అడ్డరోడ్డు వద్ద ఆందోళన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: వైకాపామాజీమంత్రి అంబటి రాంబాబు సిఎం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం అంబటి దిష్టిబొమ్మను టీడీపీనేతలు దహనం చేశారు. .అంబటి దిష్టిబొమ్మ ను కాళ్లతో కొట్టి పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు..'అంబటి డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి తవిటి భవన్నరాయణ మాట్లాడుతూ..నిన్నటి నుంచి సోషల్ మీడియాలో కాపు నాయుడు కి అన్యాయం జరిగిందని ట్రోల్ చేయటం హాస్యాస్పదంగా ఉందని, దయచేసి కాపులు గమనించుకోవాలని అన్నారు. రాంబాబు అనే వ్యక్తి కాపు కులంలో పుట్టినందుకు కాపులు సిగ్గుపడాలని అటువంటి వ్యక్తికి కాపులు ఎవరు వత్తాసు పలుకురని అన్నారు. కేవలం కులాల మధ్య చిచ్చు పెట్టేందుకే కుల రాజకీయాలు అంబటి రాంబాబు చేస్తున్నారని 'కూటమి' నేతలు దుయ్యబట్టారు.

మాజీ మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిని ఖండించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: వైకాపా మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంపై జరిగిన దాడిని పల్నాడు వైకాపా మహిళా నేతలు ఖండించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి నీచమైన సంఘటనలు ఘోరాలను మనం చూస్తున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీమంత్రి విడదల రజిని, తాజాగా మాజీ మంత్రి రాంబాబుపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అంబటి అరెస్టు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. అదేవిధంగా సత్తెనపల్లికి చెందిన

టిడిపి మహిళ నాయకురాలు ప్రస్తుత గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనా దేవి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుద్దేశించి అంబటి అన్న మాటలు అక్కడ జరుగుతున్న సంఘటన సమయంలో ఉద్రేకపూర్వకంగా వచ్చినవని, అలా మాట్లాడ కూడదని తన మాటలనే వెనక్కి తీసుకుంటున్నానని మీడియా సమావేశంలో రాంబాబు చెప్పినా, కూడా ఆయన్ని అరెస్టు చేయటం ప్రజాస్వామ్యంలో దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. 2029 లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని సత్తెనపల్లి లో గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలియజేశారు. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొనతం స్వాతి మాట్లాడుతూ మాజీ మంత్రి రెండుసార్లు ఎమ్మెల్యే గా చేసిన రాంబాబుపై దాడిని ఖండిస్తున్నామని అన్నారు. ఆ దాడిలో సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన మహిళ నాయకురాలు గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనా దేవి రాంబాబు గారిని లకారంతో సంబోధించి దాడులకు దిగారని అది ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. పదవి రెండు సంవత్సరాల మాత్రమే ఉంటుందని ఫ్రెండ్లీ పాలిటిక్స్ చేయాలి తప్ప ఇలా కర్రలతో రాడ్లతో దాడులు చేయడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి, పట్టణ మహిళా అధ్యక్షురాలు, 12వ వార్డు కౌన్సిలర్ లోకా కళ్యాణి ,సీనియర్ నాయకులు భవనం శివమ్మ , బండారు కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ఆదేశాల మేరకు సత్తెనపల్లిలో రౌడీషీటర్లకు సిఐ కౌన్సెలింగ్

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరావు ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. నేరాలకు దూరంగా ఉండి, సమాజంలో శాంతియుత జీవనం గడపాలని అన్నారు.

చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలని సూచనలు చేశారు. నేర జీవితం భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. చట్టబద్ధమైన మార్గంలో జీవనం సాగిస్తూ మార్పు కోసం ముందుకు రావాలని పల్నాడు పోలీసులు ఈ కౌన్సెలింగ్ ద్వారా స్పష్టమైన సందేశం ఇచ్చారు

'తుమ్మల' నియామకం పట్ల 'గజ్జెల'కు మేదర సంఘం నేతల అభినందన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: రాష్ట్ర వైకాపా మేదర సంఘం అధ్యక్షుని గా తుమ్మల వెంకటేశ్వరరావు ను నియమించిన సందర్భంగా ఈ రోజు సత్తెనపల్లి పట్టణ మేదర సంఘం

నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి గజ్జెల సుధీర్ భార్గవ్ రెడ్డిను కలిసి కృతజ్ఞతలు తెలియచేసి గజమాల, శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మేదర సంఘం అధ్యక్షుడు తుమ్మల శ్యామకుమార్, తుమ్మల సుధాకర్, తుమ్మల ప్రేమ్ కుమార్, తుమ్మల శ్రీపతి, సూదేపల్లి తరుణ్, నాగినేని పాపారావు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త

విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్‌ను ప్రజలు గమనిస్తున్నారు: ఎమ్మెల్యే 'జూలకంటి'

మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ జగన్‌రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కేసీపీ అతిథిగృహంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబటి రాంబాబుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి, టాపిక్ డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ పాల్పడుతుందని విమర్శించారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి, పోలవరం, లక్షల కోట్లతో రాష్ట్రంలో పరుగులు పెడుతున్న మౌలిక, మానవ వనరుల అభివృద్ధిని చూసి వైసీపీకి వెన్నులో వణుకు పుట్టిందని విమర్శించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాల్సిన జగన్‌రెడ్డి, పాదయాత్రతో

మరో మోసానికి తెరతీస్తున్నారని ఆరోపించారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలతో టీడీపీ శ్రేణుల ఆవేశం కట్టలు తెంచుకుందని, శాంతి భద్రతలు పరిరక్షించాలంటే ఆయనను కఠినంగా శిక్షించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా వైసీపీ మూకలు చేస్తున్న విష ప్రచారంపై హోంశాఖ మంత్రి కఠన చర్యలు తీసుకొని, రోడ్డుపై నడిపించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కాపులు అంటే వ్యసనపరులని, వ్యభిచారులు, జూదరులు అని వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు కాపు నేత ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. కత్తీ లడ్డుతో కోట్లాది మంది భక్తుల ఆరోగ్యంతో, నకిలీ మద్యంతో లక్షలాది మంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిని తరిమేసి, చెల్లిని నడిరోడ్డుపై నిలబెట్టిన నీచుడికి ప్రజలపై ప్రేమ ఎలా ఉంటుందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 11 సీట్లు ఇచ్చినా జగన్‌రెడ్డికి సిగ్గు రాలేదని, రాష్ట్రంలో నీచ రాజకీయాలకు తెరతీసి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీషిర్డీసాయి సత్యసాయి మందిర వార్షికోత్సవం

కారంపూడి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని ఆర్యవైశ్య వీధిలో ఉన్న శ్రీషిరిడిసాయి సత్యసాయి మందిరం 20వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుండే మందిరంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు దంపతులు పంచామృత అభిషేక

కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత మూడు రోజుల నుంచి భక్తులు పూజలు చేశారు. విద్యార్థులకు రాష్ట్ర జిల్లా గ్రామస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. షిరిడిసాయి సత్యసాయిల విగ్రహాలను పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు వెచ్చా వరలక్ష్మణరావు, తుమ్మేపల్లి నాగేశ్వరరావు, గణితి అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

'పిన్నెల్లి' సోదరులకు బెయిల్ మంజూరు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు

కారంపూడి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పిన్నెలిన్ల సోదరులకు బెయిల్ మంజూరు కావాలంటూ కారంపూడి మండలం మిరియాల సెయింట్ పాల్ లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపి నేటికి 53 రోజులయిందన్నారు. త్వరగా బెయిల్ రావాలని దేవుడిని ప్రార్థిస్తూ రెవరెండ్ మనీష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో

మిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ అలవాల వెంకటరెడ్డి, మేకల అమరయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కందుకూరి సాగర్, వైసీపీ నాయకులు మామిడి నాగార్జున, పాల్వాయి యోహాను, కందుకూరి సువర్ణ, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా బీసీవై కన్వీనర్‌గా గుండాల సైదులు

మాచర్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) పల్నాడు జిల్లా కన్వీనరుగా మాచర్లకు చెందిన గుండా సైదులు నియమితులైనట్లు బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ జిల్లా కన్వీనరుగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పల్నాడు జిల్లాలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జిల్లాలోని ప్రజా సమస్యలపై ముఖ్యంగా మిర్చి రైతులు, కౌలు రైతుల సమస్యలపై పోరాడుతూ, పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తానని పేర్కొన్నారు.

లారీ ఢీకొని మహిళ మృతి

యడ్లపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని 16వ జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో అదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చెన్నై నుంచి విజయవాడ వైపు వెళ్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ (టిఎన్ 52 హెచ్ 9681) డ్రైవర్ అతి వేగంగా, నిరక్ష్యంగా నడుపుతూ రహదారి డివైడర్‌లో మొక్కలకు నీరు పోస్తున్న వాటర్ ట్యాంకర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లారీలో ప్రయాణిస్తున్న నాగమ్మ అనే మహిళా కూలీ తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. ప్రమాద ప్రభావంతో లారీ కేబిన్ తీవ్రంగా దెబ్బతిని, వాహనం రహదారి పక్కన పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ కేబిన్‌లో చిక్కుకుపోయాడు. సమాచారం అందిన వెంటనే సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని, స్థానికుల సహకారంతో డ్రైవర్‌ను రక్షించి ఆసుపత్రికి తరలించటం జరిగిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

పచ్చదనంతో ఓలలాడుతున్న కొండవీడు
పర్యాటకులను అకర్షిస్తున్న వైనం

యడ్లపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : ఎటుచూసినా భారీ ఎత్తైన కొండలు..చుట్టూ పచ్చదనం తివాచి పరచినట్లుగా చుట్టూ పచ్చని వృక్షసముదాయం..అంతే లోతైన లోయప్రాంతం..కొండపై భాగంలో



విశాలమైన చెరువులు..మైదాన ప్రాంతము..వీటన్ని సమీపంలో పచ్చని వివిధరకాల పంటపొలాలు..పూలాతోటలు పర్యాటకులను అనందపరుస్తున్నాయి. ఇవన్నీ ఒకఅప్పటి రాయలు ఏలిన కొండవీడు ప్రాంతము సోయగాలు, అరకును తలపిస్తున్న ట్లుగా చల్లటి వాతావరణం కొండవీడు ప్రాంతానికి సొంతం. ద్వాపర యుగంలో కుండినాపురం అని పిలిచేవారు. ఈ ప్రాంతము అంటేనే చారిత్రాత్మక ప్రాంతముగా గుర్తింపు పొందింది. దీనికి తగినట్లుగా కొండపై భాగం చారిత్ర కట్టడాలతో అద్భుత శిల్ప సౌందర్యంతో అలరారుతుంది. ఎటుచూసినా ఎత్తైన కొండలు, నడుమ అందమైన లోయప్రాంతము, వీటి మధ్యలో విశాల మైన మైధానంలో త్రాగునీటి చెరువులు, అలయాలు, అద్భుత శిల్పసౌందర్యాలు కలగలిపి కొండవీటి కోట అందరిని అవ్వానిస్తుంది. అహాలాదకర వాతావరణం కనువిందుచేస్తుంది. గుంటూరు నుండి ఫిరంగిపురం మీదగా 20కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతమును పర్యాటకులు నిత్యం సందర్శిస్తున్నారు. నిత్యం ఇటువైపుగానే పర్యాటకులు కొండపైభాగానికి రాకపోకలు సాగిస్తున్నారు. ఇది శెలవుదినాలలో వీరితాకిడి అధికంగా ఉంది. నాటి కొండవీడు రెడ్డిరాజులు ఏర్పాటుచేసిన పురాతన దేవాలయాలు ఈ ప్రాంతములో అధికంగా ఉన్నాయని. ఇవికూడా పర్యాటకులను అకర్షించుతున్నాయి.

గ్రూప్-2 (మెయిన్స్)లో విజేతకు అభినందన

నకరికల్లు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త::ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ ఫలితాలలో కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన వల్లెపు వెంకటలక్ష్మి విజయం సాధించారు. వారు జిఏడీలో ఏఎస్ఓ గా నియమితులైన సందర్భంగా జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, టీడీపీ జిల్లా

కోశాధికారి తిరుమలకొండ నరసింహారావు ఆదివారం అభినందించారు.వెంకటలక్ష్మి తో పాటు వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత కష్టపడి మంచి భవిష్యత్తు సాధించాలని నరసింహారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమర లక్ష్మయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మహంకాళి నాగేశ్వరావు,అంకమ్మ,నరసింహారావు,కొండలు శ్రీనివాసరావు,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి రూ. 29వేల ఆర్థిక సాయం

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : : నరసరావుపేటకు చెందిన బొల్లు రాజేశ్వరి కృష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీరాంపురంకు చెందిన బి.టెక్ విద్యార్థి దొడ్లేటి లలిత్ సాయిదత్తకి (ఆర్వీఆర్ జేసీ కళాశాలలో 3వ సంవత్సరం) రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ప్రతిభ ఉన్న పేద విద్యార్థులు పై చదువులు చదివేందుకు తమ ట్రస్టు సహాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని వారి పేర్కొన్నారు.కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బివి. కృష్ణారావు, నేనే జింగి ట్రస్ట్ బొల్లు వెంకటేశ్వర్లు, సభ్యులు బొల్లు రాజేంద్రప్రసాద్, బివిఏఎల్. వరప్రసాద్, మర్లపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మునిసిపల్, మండల కేంద్రాల్లో అర్జీల స్వీకరణ

-జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ జరుగుతుంది. ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అర్జీదారులు తమ సమస్య గురించి ఖచ్చితమైన మరియు పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.ప్రజలు తమ సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అర్జీని సమర్పించాలి. గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని సూచించారు. అర్జీలో పేరు, చిరునామా మరియు ఫోన్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అర్జీ చేసిన వారు తమ ఫిర్యాదు స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం కింది సౌకర్యాలను కల్పించిందని కలెక్టర్ వివరించారు. సమస్య పరిష్కారమైన తర్వాత అర్జీదారుని ఫోన్ నంబర్‌కు ఎస్.ఎం.ఎస్ ద్వారా మెసేజ్ వస్తుంది.

ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ ద్వారా పంపడంతో పాటు, రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఇంటి చిరునామాకు కూడా పంపిస్తారు. అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సంప్రదించ వచ్చునని కలెక్టర్ సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి కూడా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చునని అన్నారు. అంతేకాకుండా మీకోసం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అర్జీలను సమర్పించవచ్చునని సూచించారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతి పత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీలు అందుబాటులో ఉంటారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.రైతులు మరియు ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా విజ్ఞప్తి చేశారు.

కోటప్పకొండ తిరుణాళ్లను అన్ని ఏర్పాట్లు: ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: : కోటప్పకొండ తిరుణాళ్లను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే అరవింద్ బాబు ఆధ్వర్యంలో కోటప్పకొండపైన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ చుట్టుపక్కల ప్రాంతాలలో కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి చీపురు పట్టి గూర్చి శుభ్రం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ గత సంవత్సరం కోటప్పకొండ తిరుణాళ్లకు సుమారు 25వేల లక్షల మంది భక్తులు తగిలి వచ్చారని, ఈ సంవత్సరం భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని తిరుణాళ్లను విజయవంతం చేస్తామన్నారు. ఈ సంవత్సరం వీఐపీ టోకెన్లను తొలగించి, వాటి స్థానంలో 500 రూపాయల టికెట్ ను ఏర్పాటు చేశామన్నారు. తద్వారా ఆలయ ఆదాయం పెరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అవసరమైన అన్ని వసతులను సమకూర్చేందుకు ఆలయ అధికారులకు ఆదేశించామన్నారు. తిరునాళ్ల సమయంలో భక్తులకు ట్రాఫిక్ సమస్య కలుగకుండా చూసేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. ఈనెల నాలుగవ తేదీన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరుగనుందని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల డైలీ ఆవిష్కరణ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : స్థానిక రెడ్ క్రాస్ హాల్ లో శనివారం రాత్రి బిసి, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే

డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై, మాట్లాడుతూ, సమాజంలో అసమానతలను తగ్గించాలని, ఉద్యోగస్తులు నిజాయితీ నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు సహాయం చేస్తానని అన్నారు. బీసీ భవన్ కోసం త్వరలోనే శంకుస్థాపన చేస్తానని చెప్పారు. ఆర్డిఓ మధులత మాట్లాడుతూ మహిళల విద్యకోసం జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఎంతో పోరాటం చేశారని వారి జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ముందుగా వారు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్డిఓ మధులత, సత్తెనపల్లి డిప్యూటీ డిఇఓ వి. ఏసుబాబు, నరసరావుపేట రూరల్ ఎస్సై చల్లా కిషోర్, డాక్టర్ రాంప్రసాద్ లను ఎమ్మెల్యే అరవింద్ బాబు ఘనంగా సత్కరించారు. సంఘ నాయకులు ఏఏ. మధు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాయల్ బాబు, ప్రధాన కార్యదర్శి వి. వెంకట్రావు, షేక్. మోలాబి, రాష్ట్ర బీసీ నాయకులు పాల్గొన్న బడుగున్నల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ పోటీల్లో సత్తాచాటిన 'కృష్ణవేణి' విద్యార్థులు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ::ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రాస్ కంట్రీ పోటీలలో స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థినీల జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. జనవరి 30, 31 తేదీలలో ఖాజీపాలెంలోని కేవీఆర్, కేవీఆర్ ఎంకెఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏఎన్యూ అంతర్ కళాశాలల పురుషులు, మహిళల క్రాస్ కంట్రీ పోటీలలో పోటీలలో పురుషుల విభాగంలో తమ కళాశాల జట్టు తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. ఏఎన్యూ జట్టుకు కళాశాల విద్యార్థిని ఎం. శిరీష ఎంపికవ్వగా, ఎం. చౌడేశ్వరి, ఎం. హేమలత స్టాండ్‌బైగా ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆదిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని, కోచ్ మహమ్మద్, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం అధ్యక్షునిగా బ్రహ్మయ్య

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త::స్థానిక వ్యవసాయాధికారి వారి కార్యాలయంలో ఆదివారం పల్నాడు జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. నాగేశ్వర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర అధ్యక్షులు తోటపల్లి శ్రీనివాసరావు, పర్యవేక్షకునిగా షేక్. సుభాని హాజరయ్యారు. వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ కలిసి ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునిగా కుంభ బ్రహ్మయ్య,

జిల్లా కార్యదర్శిగా ఎం. సునీత, జిల్లా కోశాధికారిగా మల్లికార్జున్, జిల్లా సహాధ్యక్షులుగా షేక్. ఆరిఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిలుకుదుటి శేషుబాబు, జిల్లా ఉపాధ్యక్షులుగా గోపిరెడ్డి, అభిశేక్ వర్మ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావుని మర్యాదపూర్వకంగా కలిశారు.

చిన్నారులకు ఆరోగ్యంపై అవగాహన

రొంపిచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :: కోటప్పకొండ లో శనివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా చిన్నారుల కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోటప్పకొండ లోని కాకతీయ విద్యా ట్రస్టు ప్రాంగణంలో సుమారు 125 మంది బాలికల కు పరిశుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన పిల్లలకు కల్పించారు. హిమబిందు హాస్పిటల్ డాక్టర్ రాధిప్రియ చెరుకూరి పాల్గొన్నారు. మానవతా అధ్యక్షులు మాకినేని హరిబాబు, చైర్మన్ యం. శేషగిరి రావు, కోయ రామారావు , నల్లూరి రామారావు, అప్పారావు,శ్రీనివాస రావు వి. సాంబశివ రావు,వెంకయ్యచౌదరి, జగన్నాథం, కనుమూరి రాజ్యలక్ష్మి, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నేత చిన్నపరెడ్డి మృతి

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :సిపిఎం సీనియర్ నాయకులు నరసరావుపేట మండలం పాలపాడు గ్రామానికి చెందిన గాదె చిన్నపరెడ్డి(62) ఆదివారం ఉదయం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం తీవ్ర అస్వస్థకు గురి కాగా కుటుంబ సభ్యులు ఆయన్ను నరసరావుపేట లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. చిన్నపరెడ్డి విద్యార్థి దశలోనే ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితులై మొదటగా ప్రజా నాట్యమండలి కళాకారునిగా అనేక ఉద్యమ కళలు ఆవిష్కరించారు. భూ బాగోతం నృత్య రూపకంలో కరణం పాత్ర పోషించి నాటి చూపరులకు ఇప్పటికీ కళ గుర్తిండి పోయేలా నటించారు.తర్వాత ఎస్.ఎఫ్.ఐ లో చురుగ్గా వ్యవహరించి అనేక మందిలో సామాజిక, ఉద్యమ స్ఫూర్తిని నింపారు.ఎంఏ పూర్తి చేసిన ఆయన ఆ రోజుల్లో ప్రభుత్వం ఉద్యోగం సాధించే అవకాశం ఉన్నప్పటికీ మార్క్సిస్ట్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై సామాజిక స్పృహతో సిపిఎం సభ్యునిగా ప్రజా ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. సిపిఎం తో పాటు అనుబంధ సంఘాలు ఎస్ఎఫ్ఐ, యువజన సంఘం, ప్రజా నాట్య మండలి, రైతు, మహిళా సంఘం, సిఐటియు, మున్సిపల్ రంగం, వ్యవసాయ కార్మిక సంఘం, ఇలా పార్టీ అనుబంధ అన్ని ప్రజా సంఘాలలో అంకిత భావంతో పని చేశారు. సీనియర్ నాయకులుగద్దెచలమయ్య,సిపిఎం గుంటూరు పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయకుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రాధాకృష్ణ ఎస్ ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు , జి.మల్లీశ్వరి, జి.పిచ్చారావు, పెద్దిరాజు, టి. శ్రీనివాసరావు, కార్యదర్శిలు సిలార్ మసూద్, రబ్బాని, పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ఆయనతో కలిసి పని చేసిన సహచర జర్నలిస్ట్ లు, ప్రజాశక్తి సిబ్బంది తదితరులు నివాళులర్పించారు. నాయకులు, పలువురు మహిళా నాయకులు తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు. చిన్నపరెడ్డి భార్య లక్షీ మ్మ, కుమార్తె గౌతమి, కుమారుడు శ్రీకాంత్ లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'కూటమి' పాలనలో రావణకాష్టంగా మారిన రాష్ట్రం
డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: : కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రావణకాష్టంగా మారిందని, ఇక్కడ ఆటవిక రాజ్యం కొనసాగుతుందని వైసీపీ పల్నాడుజిల్లా అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. స్థానిక గుంటూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. లడ్డు ప్రసాదం వ్యవహారంలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి పూజా కార్యక్రమం చేసుకొని వస్తుంటే అంబటి

రాంబాబు కారుపై సుమారు 2000 మంది తెలుగుదేశం కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేయడం, అంబటి ఇంటిని ధ్వంసం చేయడం, వైసీపీ కార్యకర్తలను సైతం దాడులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పోలీసులు అక్కడే ఉండి

బాపట్ల జిల్లా వార్త

నెల నెల ఇద్దరు కార్మికులకు సహాయం

కర్లపాలెం,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: ప్రతి నెల ఇద్దరు కార్మికులకు బియ్యం కూరగాయలు సరుకులు అందిస్తామని కార్మిక సంక్షేమ నిధి అధ్యక్షులు శవనం కోటిరెడ్డి తెలిపారు. ఆదివారం గమిషన్ మిల్లు వెనుక భవన నిర్మాణ కార్మికురాలు పిట్టు శివమ్మమరియు ఎంవి రాజుపాలెం కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు షేక్ కాలేశా కు 10 కేజీల బియ్యం సరుకులు మరియు కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను అందుకోవటమే ద్వేయంగా పనిచేస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో షేక్ సమద్, మరిపోలు గోపిరెడ్డి, షేక్ కరీముల్లా, నాగిరెడ్డి, నాగేశ్వర రావు, సింహాద్రి, శీను పాల్గొన్నారు

శ్రీ పార్వతి అమ్మవారికి వెండి హస్తాలు బహుకరణ

భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: భట్టిప్రోలులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కొలువుదీరిన శ్రీ పార్వతీ అమ్మవారి జన్మదినం సందర్భంగా వెండి హస్తాలను తూనుగుంట్ల రమేష్,నాగ సుధారాణిల కుమార్తె కీర్తన,అల్లుడు వెలుగూరి శరత్చంద్ర కుమార్లు బహుకరించారు.రూ.94 వేల విలువ కలిగిన 251 గ్రాముల వెండితో తయారు చేయించిన రెండు హస్తాలను ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా,భక్తులు పాల్గొన్నారు.

విద్య వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధం

బాపట్ల,ఫిబ్రవరి01,ప్రభాతవార్త: విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధం అని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు.బాపట్ల సూర్యలంక రోడ్డులోని ప్రోడిజీ విద్యాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో శనివారం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధం అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నైతిక విలువలు, క్రమశిక్షణ, సృజనాత్మక ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ప్రోడిజీ విద్యాలయం తక్కువ కాలంలోనే నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు పనిచేయడం వల్ల భవిష్యత్‌లో ఉత్తమ పౌరులు తయారవుతారన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. ప్రోడిజీ విద్యాలయం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.ప్రోడిజి విద్యాలయం విద్యార్థులు చేసిన 1947 నుండి 2047 వరకు గల శతాబ్దం లొ భారత దేశం చవిచూసిన సమస్యలు పురోగతి బ్యాంకుల జాతీయకరణ కార్గిల్ యుద్ధం చీరాల పేరాల పోరాటం కరోనా మహమ్మారి పరిస్థితులు మిషన్ మంగల్యాన్ తదితర విషయాలను సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో విద్యార్థులు కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించారు చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.పలురంగాలు లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తామ్ర పత్రం పతకాలు జ్ఞాపికలను అందచేసారు.కలెక్టర్ కు ప్రోడిజీ యాజమాన్యం ఎమ్ శ్రీనివాస రావు. సూర్య కుమారి. సి హెచ్ పార్థసారథి. పి ఉదయ చంద్ర రావు. ప్రిన్సిపాల్ బ్రజేష్ కానూన్ గో జ్ఞాపికను అందచేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ వొ విజయమ్మ,పిడి రాధా మాధవి,విద్యాసంస్థ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

టైప్ పరీక్షలకు 43 మంది విద్యార్థులు హాజరు

రేపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం జరిగిన లోయర్ గ్రేడ్,హయ్యర్ గ్రేడ్,ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ టైప్‌రైటింగ్ పరీక్షలు జరిగాయి. 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి

ఉండగా ఇంగ్లీషు లోయర్ గ్రేడ్ పరీక్షకు 24 మంది,ఇంగ్లీషు హయ్యర్ గ్రేడ్ పరీక్షకు 14 మంది,జూనియర్ గ్రేడ్ పరీక్షకు నలుగురు,తెలుగు హయ్యర్ గ్రేడ్ పరీక్షకు ఒక విద్యార్థి హాజరయ్యారు.పరీక్షలను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, టైప్ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.చంద్రశేఖర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విద్యార్థులు లాప్‌టాప్, ట్యాబులు, కంప్యూటర్లు వాడుతున్నారని టైప్ పరీక్షల వలన కంప్యూటర్‌పై వేగవంతంగా టైప్ చేయగలరని చెప్పారు.

భద్రావతీ సమేత భావనారుషి కళ్యాణం

భట్టిప్రోలు(రేపల్లె),ఫిబ్రవరి1,ప్రభాతవార్త: అద్దేపల్లి,భట్టిప్రోలు పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి కళ్యాణం జరిగింది. ప్రత్యేక పూజలు జరిగాయి.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొన్నిపాటి

శ్రీనివాస్,శివ నాగలక్ష్మి,కె.లోకానంద్, కె.ఆంజనేయులు, కె.లీలామహేశ్వరరావు, హేమకుమార్, నాగరాజు,శ్రీనివాసరావు,చంద్రశేఖరరావు,సత్యనారాయణ,భాస్కరరావు,వి.వీరాంజనేయులు,జె.కేధార్,కె.పార్థసారధి,కె.వి.మోహనరావు,పద్మశాలీ సంఘం సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో శోభాయాత్ర

భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: మాఘ పౌర్ణమి సందర్భంగా భట్టి ప్రోలులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీ పార్వతీ అమ్మవారికి సహస్రనామ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం మహిళా భక్తులు బింది తీర్థం, అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. భట్టి ప్రోలులో మహిళా భక్తులు శోభాయాత్ర జరిపారు.ఈ కార్యక్రమాలను దేవస్థానం కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా,కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

రైల్వేస్టేషన్ వద్ద అన్నదానం

రేపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద శ్రీ వాసవి సేవా మహిళా మండలి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమృత ధార పథకం కింద అన్నదాన కార్యక్రమం

నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకులు పొన్నూరు గౌరీరామకుమారి, మెడతాటి విజయ,వి.సుందరి,కె.మల్లేశ్వరి,తడవర్తి కనకవల్లి, కాళేపల్లి కృష్ణకుమారి,లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలి

పిట్టలవానిపాలెం,ఫిబ్రవరి01,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి పై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, పార్టీలకతీతంగా రాజకీయాల నుంచి బహిష్కరించాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్

అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానెట్ డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా అదివారం అమె మాట్లాడుతూ చట్టం ముందు ఎవరు అతీతులు కారని చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వాళ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పుడు చూస్తున్నారన్నారు. అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలకు పోలీసులు అరెస్టు చేయడం చట్టం తన పని తను చేసుకుపోతుందనుటలో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఒక ఆదర్శమన్నారు. రాష్ట్రంలో మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తున్న వైసీపీ నేతలు. రాజకీయాన్ని కలుషితం చేస్తూ గొడవలు, హత్యలకు వైసీపీ ప్రయత్నిస్తోందన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారన్నారు.అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు.మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన అంబటి నైనను మరి ఇతర గ్రామస్థాయి మరియు రాష్ట్రస్థాయి నాయకులను కూడా ముందు ముందు అందరినీ చట్టం ప్రకారం శిక్ష అనుభవించాల్సిందేనన్నారు.టిడిపి క్రమశిక్షణ గల పార్టీ, మహిళలను గౌరవించే పార్టీ మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిన పార్టీ అన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర తరపున బాపట్ల పార్లమెంట్ నాయకులు, ప్రజల తరపున ఈ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటివి మరల పునరావృత్తమైతే సహించేదిలేదన్నారు.

వికసిత్ భారత్‌కు దిక్సూచి కేంద్ర బడ్జెట్

బాపట్ల,ఫిబ్రవరి01,ప్రభాతవార్త: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ దేశ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసే విధంగా రూపకల్పన చేయబడిందని బీజేపీ బాపట్ల జిల్లా మాజీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలోఅదివారం ఆయన మాట్లాడుతూ వరుసగా 9సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన

ఘనత ఆమెకు దక్కుతుందని అన్నారు. రైతులు, యువత, మహిళలు, పేదలు మరియు మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించ బడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. మౌళిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, పరిశ్రమల ప్రోత్సాహం, సామాజిక సంక్షేమ పథకాల అమలుకు ఈ బడ్జెట్ బలమైన పునాది వేస్తుందని ఆయన వివరించారు. వికసిత్ భారత్ - 2047 లక్ష్య సాధనకు ఈ బడ్జెట్ కీలకంగా నిలుస్తుందని అన్నారు.

మత్స్యకారుల వృత్తి పరికరాల కొనుగోలుపై 75 శాతం రాయితీ కల్పించాలి

రేపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: రాష్ట్రానికి అత్యధిక శాతం ఆదాయం మత్స్య సంపద ద్వారానే లభిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ఫిషర్మెన్

కాంగ్రెస్ పార్టీ కోపనాతి నాగబాబు చెప్పారు .ఆదివారం ఆయన మాట్లాడుతూ సముద్రం వేటకు వెళ్ళే మత్స్యకారుల బోట్లు,వలలు,ఇతర సామగ్రి కొనుగోలుకు సంబంధించి 75 శాతం రాయితీ కల్పించాలని యానంలోని మంత్రి మల్లాడి కృష్ణారావు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారని చెప్పారు.రేపల్లె తీరప్రాంతంలో పర్యటించిన మంత్రి మల్లాడి కృష్ణారావు సోదరుడు మల్లాడి సత్తిబాబు మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి మత్స్యకారుల అభిప్రాయాలు,సూచనలను పరిగణలోకి తీసుకున్నారని నాగబాబు వెల్లడించారు.మల్లాడి సత్తిబాబును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుళ్ళూరి నారాయణరావు, ఎం.అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో ఆర్టీసీ కంట్రోలర్ మృతి

రేపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: రేపల్లె ఆర్టీసీ డిపోలో కంట్రోలర్ విధులను నిర్వహిస్తున్న కండక్టర్ బెజ్జం కిషోర్(58) ఆదివారం తీవ్ర గుండెపోటుతో మృతి చెందారు.వీరికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.కిషోర్ మృతి పట్ల ఆర్టీసీ అధికారులు, ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు సంతాపం ప్రకటించారు.ఆయన

భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కిషోర్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

రైతులు పండించిన పంటను నిల్వ చేసుకునేందుకు గోదాములు నిర్మించాలి

నిజాంపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచుకునేందుకు గోదాములు నిర్మించాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. మండలంలోని నిజాంపట్నం, కూచినపూడి, అడవులదీవి, ప్రజ్ఞం, ఆముదాలపల్లి, బావాజీపాలెం, పల్లపట్ల, ముత్తుపల్లి, దిండి తదితర గ్రామాలలో సుమారు 13 వేల ఎకరాలలో వ్యవసాయం జరుగుతుంది. ఆయా గ్రామాల్లో వరి, వేరుశనగ, మినుము, పెసర, మొక్కజొన్న వంటి పంటలను సాగుచేస్తుంటారు. వరి పంటను సుమారు 12 వేల ఎకరాలలో సాగు చేస్తుండగా వేరుశనగ 1300 ఎకరాలలో సాగు చేస్తుంటారు. మొదటి పంటగా వరి సాగు చేస్తుంటారు. రెండో పంటగా మినుము, వేరుశనగ, మొక్కజొన్న, పెసర వంటి పంటలను సాగు చేస్తుంటారు. వరి కోతల అనంతరం పంట పొలాలలోనే కుప్పలుగా వేస్తుంటారు. రెండో పంట మినుము, పెసర, మొక్కజొన్న, వేరుశనగ కోసిన వెంటనే వరి కుప్పలను వేయటం ఆనవాయితీ. అయితే వరి కుప్పలు కోసిన వెంటనే పంటను నిల్వ చేసుకునేందుకు రైతులకు గోదాములులేక వెంటనే విక్రయిస్తుంటారు. పంటకు గిట్టుబాటు ధర ఉన్నాలేకున్నా కుప్పనూర్చిన వెంటనే విక్రయిస్తుంటారు. కొద్దిమంది రైతులైతే ధాన్యాన్ని తమ ఇంటి వద్ద పురులు కట్టి నిల్వ ఉంచుతారు. రేటు వచ్చాక విక్రయిస్తుంటారు. అధిక శాతం మంది రైతులు ధాన్యం నిల్వ ఉంచుకునే వీలులేక విక్రయిస్తుంటారు. మండలంలో వరి పంట ఎకరాకు 30 నుంచి 40 బస్తాల వరకు పండుతుంది. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలనుకునేవారు చెరుకుపల్లి, రేపల్లె వంటి ప్రాంతాలకు వెళ్ళి అక్కడ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో ఉన్న గోదాములలో నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సుమారు 15 నుంచి 25 కిలోమీటర్ల దూరం వరకు రైతులు తమ పంటను రవాణా చేసి అక్కడ గోదాములలో నిల్వ చేసుకోవాలి. ఇది ఆర్థికంగా రైతుకు ఎంతో భారం. చేసేదేంలేక అధిక శాతం మంది రైతులు తమ పంటలను నిల్వ చేసుకునే అవకాశంలేక విక్రయిస్తుంటారు. మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో గోదాములు నిర్మిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. వరి ధాన్యాన్ని ఆ గోదాములలో నిల్వ ఉంచుకుని గిట్టుబాటు ధర లభించిన సమయంలో విక్రయించుకుంటే రైతుకు లాభం చేకూరుతుంది. కనీసం రైతు నష్టపోకుండా ఉంటాడు. ఇకనైనా మండలంలోని రైతులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గోదాములు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రాజకీయ అకారణ దూషణలు తగదు

గుంటూరు విద్య ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : రాజకీయాలలో ఎదిగేందుకు వక్రమార్గాన్ని (ఉన్నత స్థాయి నాయకులను అకారణంగా దూషించి తద్వారా లబ్ది పొందాలని చేసే శునక ప్రయత్నాలు) ఎంపికచేసుకునే నాయకులకు అంబటి రాంబాబు లాంటి వారి వ్యవహారం గుణపాఠం నేర్పుతుందనీ శ్రీ వికాస్ విద్యాసంస్థల అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దాసరి రాజా మాస్టారు అన్నారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై దాసరి రాజా మాస్టర్ మాట్లాడుతూ ఏది ఏమైనా చంద్ర బాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ,లోకేశ్ ,కేంద్ర మంత్రి వర్యులు డా!!పెమ్మసాని చంద్ర శేఖర్ లాంటి నిబద్ధత కలిగిన నాయకులను అకారణంగా దూషించ డాన్ని తీవ్రంగా వ్యతిరేకించాల్సిన నైతిక బాధ్యత మనందరిపైనా ఉందనీ ఆయన పేర్కొన్నారు

కన్నుల పండువగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామివార్ల కళ్యాణం

కొల్లిపర,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామివార్ల కళ్యాణ మహోత్సవం మండలంలోని వివిధ గ్రామాలలో కన్నుల పండువగా నిర్వహించారు.దీనిలో భాగంగా

మండల కేంద్రం కొల్లిపర కృష్ణానది వడ్డున వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామి వారి ఆలయం వద్ద స్వామి వార్లకు కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ,భక్తులు ఘనంగా నిర్వహించారు. పుణ్యదంపతులు స్వామి వార్లకు తలంబ్రాలు పోసారు.కళ్యాణ మహోత్సం తిలకించటానికి లంకగ్రామాలు,కొల్లిపర,కొత్తబొమ్మువానిపాలెం,బొవ ఖ్మువానిపాలెం,గుదిబండివారిపాలెం,శివలూరు,అత్తోట ,దావులూరు,తూములూరు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.స్వామివార్ల కళ్యాణ మహోత్సవం తిలకించారు.మొక్కుబడులు తీర్చుకున్నారు.అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.భక్తులకు ఆలయకమిటీ వారు సౌకర్యాలు కల్పించారు.ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇదే తరహాలో మండలంలోని మున్నంగి,వల్లభాపురం గ్రామాలలో కూడా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామివార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయాలకు విద్యుత్ ధీపాలతో సుందరంగా అలంకరించారు.

పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మునిసిపల్ కమిషనర్

తెనాలి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త): పట్టణపరిధిలో పారిశుధ్య పనులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేసిన మున్సిపల్

ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు. ఆదివారం పట్టణంలోని 32 వార్డులోని యడ్ల లింగయ్య కాలనీ జరుగుతున్న పారిశుధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆ ప్రాంతంలో రైల్వే ట్రాక్ క్రింద కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్నందున ఆ ప్రాంతం గుండా మురుగు నీరుపారుదల జరిగే ప్రధాన కాలువలో నీటిపారుదలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తోడుతున్న పనులను పరిశీలించారు.మురుగునీరు నిల్వ ఉండి రోడ్లపైకి చేరకుండా జాగ్రత్త వహించాలని సిబ్బందికి సూచించారు.

వైభవంగా శ్రీ పంచముఖ ఆంజనేయుస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

తెనాలి టౌన్, ఫిబ్రవరి1, (ప్రభాతవార్త): పట్టణంలోని షరాఫ్ బజార్ లో వేంచేసిన శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఎంతో కన్నుల పండుగగా శోభాయమానంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా నాలుగవ రోజు ఆదివారం శ్రీ స్వామివారికి ఉదయాన్నే విశేష పూజలు, మంగళహారతులతో,వైఖానస ఆగమము ప్రకారం పంచాక్షరినిక దీక్షతో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ స్వామివారికి,శ్రీ ఉష్ట్ర వాహనసేవ నిర్వహించారు.అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గత మూడురోజులుగా జరుగుతున్న శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను,ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి మరియు ఆర్.వి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో అత్యంత వైభవంగా వైఖానస ఆగమం ప్రకారం, పంచాహినక దీక్షతో, శాస్త్రక్తంగా

నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి హరిప్రసాద్ తెలిపారు. అనంతరం సాయంత్రం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి రథోత్సవం కన్నుల పండుగగా,అశేష భక్తజన వాహిని సమక్షంలో, పట్టణంలోని పురవీధుల గుండా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి, కానుకలు సమర్పించారు.

ఏడాది పాలనలోనే అపకీర్తిని మూటకట్టుకున్న ఏకైక అధ్యక్షుడు ట్రంప్

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : ఏడాదిపాలనలోనే ట్రంప్ విచిత్ర విన్యాసాలతో అమెరికా బయట,లోపల అపకీర్తిని మూటకట్టుకున్న ఏకైక అధ్యక్షుడిగా నిలిచిపోయారన్నది వాస్తవమని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.చర్చాగోష్టిలో విశ్రాంత ఉపాధ్యాయులు వి.సత్యన్నారాయణ మాట్లాడుతూ అమెరికా ఫస్ట్ నినాదంతో ఎన్నికల్లో గెలిచి అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారం చేపట్టిన డోనాల్డ్ ట్రంప్ తొలిరోజునుంచే వివాదాలు,సంచలనాలకు తెరతీశారన్నారు.వలసల మీద ఎక్కువగా కేంద్రీకరించి మిలటరీని ఉపయోగించి ఇల్లిల్లు సోదాలు నిర్వహించి వారిని సైన్యపు విమానాల్లో కుక్కిమరీ,కొందరికైతే కాళ్ళు చేతులకు గొలుసులు బిగించి స్వదేశాలకు పంపారన్నారు.జనవిజ్ఞాన నాయకుడు చలమారెడ్డి మాట్లాడుతూ హెచ్1 వీసాల జారీలో మారిటోరియం విధించి అడ్డగోలు నిబంధనలతో యువత భవిష్యత్ అడ్డుకున్నారని సుంకాల విధింపు విధానంతో 25నుండి 200శాతం దాకా సుంకాలు విధించి అన్ని దేశాలను ఆందోళనలో పడేశాడన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం : నూతన కమిటీ

బాపట్ల, ఫిబ్రవరి1. ప్రభాతవార్త: బాపట్ల జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం స్థానిక తాసీల్దారు కార్యాలయంలో అత్యంత పారదర్శకంగా జరిగాయి. జిల్లా ఎన్నికల అధికారి ఆర్.డబ్ల్యూఎస్. మన్సూర్ బాషా పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా బాపట్లకు చెందిన పి. సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికైన కార్యవర్గ సభ్యుల వివరాలు: మొత్తం 26 మందితో కూడిన భారీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వారిలో ముఖ్యులు జిల్లా అధ్యక్షునిగా పి.సుధీర్ (బాపట్ల) అసోసియేట్ అధ్యక్షులు, టి.ఎన్.వి.ఎస్.కృష్ణవేణి (వేటపాలెం) ప్రధాన కార్యదర్శిగా, ఎస్.కె. మునీర్ (చిన్నగంజాం)కోశాధికారిగా బి.నాగరాజు (చెరుకుపల్లి) ఉపాధ్యక్షులుగా డి.సత్యనారాయణ (బాపట్ల), డి.సత్యకుమార్ (కొల్లూరు), పి.కృష్ణ ప్రసాద్ (ఇంకొల్లు), వి.ఆనంద బాబు (అమర్తలూరు), వి.శివ నాగరాజు (కర్లపాలెం).జాయింట్ సెక్రటరీలుగా టి.వీరస్వామి (చీరాల), డి.రాజేష్ బాబు (చుండూరు), జె.నాగాంజనేయులు (పి.వి. పాలెం), డి. బుల్లి బాబు (కారంచేడు), కె. రామకృష్ణ రెడ్డి (బాపట్ల). ఆర్గనైజింగ్ సెక్రటరీలు: వి. చిట్టి బాబు (భట్టిప్రోలు), ఎ.వి. సుబ్రహ్మణ్యం (మార్టూరు), డి.వి. కృష్ణరెడ్డి (చీరాల), జె. కోటేశ్వరరావు (నగరం), ఆర్. నాగమల్లేశ్వరరావు (రేపల్లె).మహిళా

కార్యదర్శులు: పి.నాగలక్ష్మి (నిజాంపట్నం), కె. సుజాత (పర్చూరు), కె. కల్యాణి (వేమూరు).ఇతర సభ్యులు: వెబ్ బ్రాడ్‌కాస్టింగ్ సెక్రటరీగా డి. సుధీర్, క్రీడల కార్యదర్శిగా ఎ.గోపి కృష్ణ, స్టేట్ ఈసీ మెంబర్లుగా పి. తులసి రావు, బి.ప్రేమ్ కుమార్‌లు ఎన్నికయ్యారు.సమస్యల పరిష్కారానికి కృషి:ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పి. సుధీర్ మాట్లాడుతూ.. గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తమ కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రెవెన్యూ యంత్రాంగానికి, ప్రజలకు మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తా మని ధీమా వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యుల

2-2P5 9_2-2P5.qxd 01/Feb/26 11:16 PM Page 1

బడ్జెట్ వేళ.. కంచిపట్టు చీరె

తమిళ సంస్కృతిని ప్రతిబింబించిన నిర్మలమ్మ వస్త్రధారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ ఆదివారం పార్లమెంట్‌లో బడ్జెట్ సందర్భంగా ఈసారి ఆమె కంచిపట్టు చీర ధరించారు. తమిళనాడుకు చెందిన చేనేత వస్త్ర సంస్కృతికి కంచీపురం సిల్క్ ప్రతిబింబమైన విషయం తెలిసిందే. సంప్రదాయమైన కంచీ పట్టు చీరలో మంత్రి సీతారామన్ బడ్జెట్ ప్రసంగం చేసారు. పర్పుల్ కలర్‌లో ఆ పట్టు చీర ఉన్నది. లైట్ గోల్డెన్ బ్రౌన్ చెక్స్ ఆ చీరపై నేశారు. తమిళంలో ఆ చెక్స్‌ను కట్టం అని పిలుస్తారు. కాఫీ బ్రౌన్ బోర్డర్‌లో ఉన్న ఆ చీరకు త్రెడ్ వర్క్ చేశారు. ఈ నేపథ్యంలో తమిళ వస్త్రధారణలో మంత్రి నిర్మల ఆకర్షణీంగా తయారయ్యారు. 9వ సారి మంత్రి నిర్మల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. అయితే ప్రతిసారి ఆమె ప్రత్యేక చీరకట్టులో పార్లమెంట్‌కు హాజరయ్యారు. బడ్జెట్ ప్రసంగం వేళ ఆమె వేషధారణ అందర్నీ ఆకట్టుకునేది. అయితే స్థానిక చేనేతను ప్రోత్సహించే రీతిలో అనేక ప్రాంతాలకు చెందిన చీరలను ఆమె పలు సందర్భాల్లో ధరించారు. 2025లో మంత్రి నిర్మలా సీతారామన్ బీహార్‌కు చెందిన మధుబని ఆర్ట్ శారీలో దర్శనం ఇచ్చారు. హ్యాండ్లూమ్ పట్టు చీరకు పేరుగాంచిన మధుబని డిజైన్‌లో ఆమె గత ఏడాది బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బీహారీ జానపదులకు నివాళిగా ఆ చీరను పద్మశ్రీ గ్రహీత దులారీ దేవి ఆ చీరను మంత్రి నిర్మలకు గిఫ్ట్‌గా ఇచ్చారు. కచ్చి లైన్ స్కెచింగ్, భర్ని కలర్ స్టయిల్స్‌తో ఆ చీరను తయారు చేశారు. 2024లో మంగళగిరి హ్యాండ్లూమ్ చీరలో మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను చదివారు. తెలుపు రంగు చీరకు బ్రైట్ మెజెంటా బోర్డర్ ఉంది. ఫైన్ కాటన్, సింపుల్ జరీ బోర్డర్‌తో ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరికి చెందిన చేనేత కార్మికులు ఆ చీరను రూపొందించారు. ఇక ఏడాది మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో మంత్రి నిర్మల బెంగాల్‌కు చెందిన తుషార్ పట్టు చీరను కట్టుకున్నారు. స్టోరీటెల్లింగ్ ప్యాటర్న్ ఆ పట్టుచీరలో ప్రత్యేకమైన అంశం. 2023లో టెంపుల్ బోర్డర్ సిల్క్ చీరతో ఆమె పార్లమెంట్‌కు వచ్చారు. ఒడిశాకు చెందిన బొమ్‌కాయి చీరకట్టుతో ఆమె 2022లో బడ్జెట్‌ను చదివారు. ఇక 2021లో తెలంగాణకు చెందిన పోచంపల్లి పట్టుచీరలో మంత్రి నిర్మల బడ్జెట్ ప్రసంగానికి హాజరయ్యారు. 2020లో బ్లూ బోర్డర్ ఉన్న పసుపు రంగు సిల్క్ చీరలో ఆమె బడ్జెట్‌కు వచ్చారు. 2019లో పింక్ కలర్ మంగళగిరి చేనేత చీరను ధరించారు.

మహిళా సంఘాల బలోపేతానికి 'షీమార్ట్'లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : మహిళల నేతృత్వంలో రిటైల్ ఔట్‌లెట్‌లను ప్రోత్సహించడానికి బడ్జెట్‌లో చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక మద్దతు కోసం 'షీ మార్ట్'లను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. లక్‌పతి దీదీ కార్యక్రమం విజ యం ఆధారంగా సెల్ప్ హెల్ప్ ఎంట్రప్రెన్యూర్ (షీ) రిటైల్ ఔట్‌లెట్స్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేస్తాం. క్రెడిట్ లింక్డ్ జీవనోపాధి నుంచి స్వయం సహాయక సంస్థల యజమానులుగా మహిళలు మారడానికి ఇది సహాయపడుతుందని మంత్రి సీతారామన్ అన్నారు. మహిళా సమాఖ్య లు, కమ్యూనిటీల యాజమాన్యంలో ఏర్పాటు చేసే రిటైల్ అవుట్‌లెట్‌లను స్వయం సహాయక వ్యవస్థీకృత మార్టులు (షీ మార్ట్) అని అంటారు. గ్రామీణ మహిళలు నిర్వహించే వ్యాపార సంస్థలకు బలమైన మార్కెట్ సృష్టించడం, స్థానిక ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం దీని లక్ష్యం.

మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేయడం, మహిళా యజమానులు వ్యాపార రంగంలో రాణించడం, మహిళలకు స్థిరమైన ఆదాయ వనరులను సృష్టించడానికి ఈ పథకం దోహదపడుతుంది.

విదేశీ ఆస్తులు వెల్లడించని వారికి మరో అవకాశం!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: విదేశీ ఆస్తులు వెల్లడించని వారికి మరో అవకాశం కల్పించారు. భారత పౌరసత్వం ఉన్న పౌరులు తప్పనిసరిగా విదేశీ ఆస్తులు, ఆదాయాల వివరాలు ఇవ్వాలి. లేదంటే తర్వాత వాటిపై పన్నులతోపాటు భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తారు. తాజా బడ్జెట్ 2026లో ఇలాంటివారికి కాస్త ఊరట కలిగించే నిర్ణయం తీసుకున్నారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. విదేశీ ఆస్తులు వెల్లడించని వారిని రెండు కేటగిరీలుగా విభజించారు. మొదటిది కేటగిరి విదేశాల్లో ఒక కోటి వరకు ఆదాయం లేదా ఆస్తి కలిగి, ఆ విషయం వెల్లడించకపోతే ఇకపై సాధారణ పన్ను 30 శాతం చెల్లించాలి. అదనంగా పెనాల్టీ బదులు మరో 30 శాతం పన్ను చెల్లిస్తే చాలు. ఇక కేటగిరి బిలో విదేశాల్లో ఐదు కోట్ల విలువైన ఆస్తులు లేదా ఆదాయం ఉన్నవారిని పరిగణిస్తారు. వీరు ముందుగా ఆస్తి వివరాలు వెల్లడించకుంటే తర్వాత రూ.1 లక్ష చెల్లిస్తే చాలు. ఇదంతా తర్వాత ఆరు నెలల్లోనే చేయాలి. ఎన్ఆర్ఐకి సంబంధించిన ఆస్తి కొంటుంటే అమ్మే వాళ్లకు టీడీఎస్ కట్ చేసి డబ్బు చెల్లించాలి. ట్యాన్‌తో సంబంధం లేకుండా ప్యాన్ నెంబర్‌తో టీడీఎస్‌ను డిపాజిట్ చేయొచ్చు. బెట్టింగ్, ఇతర ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నందున గేమింగ్ సంస్థలపై పన్నులు రెట్టింపు చేసింది. సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ)ని పెంచింది. సెక్యూరిటీ గార్డులు, డ్రైవర్లు వంటి మ్యాన్ పవర్ సంస్తలు అందించే సేవలపై పన్ను తగ్గించారు.

వికసిత భారత్ లక్ష్య సాధన దిశగా..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ప్రతి కుటుంబం, వర్గం, ప్రాంతం, రంగానికి వన రులు, సౌకర్యాలు, అవకాశాలను అందుబాటులో ఉండేలా చూడటం ద్వారా ప్రతి ఒక్కరూ అర్థవంతమైన తీరులో భాగస్వాములు కావాలన్న 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్'కు లక్ష్యానికి అనుగుణంగా ఉందని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఆర్థిక మంత్రి ఒక సమగ్రమైన రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఉత్పాదకత పెంపు, వ్యవస్థాపకత ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం. ఉపాధి అవకాశాలు, శిక్షణ, నాణ్యమైన సహాయక పరికరాల ద్వారా దివ్యాంగులను శక్తిమంతులను చేయటం. మానసిక ఆరోగ్యం, ట్రామా కేర్ పొందేలా బల హీనవర్గాలకు సాధికారత కల్పించడం. అభివృద్ధి, ఉపాధి అవకాశాలను వేగవంతం చేయడానికి పూర్వోదయ రాష్ట్రాలు, ఈశాన్య ప్రాంతంపై దృష్టి సారించడం' అని నిర్మలా సీతారామన్ వివ రించారు.

రైతుల ఆదాయం పెంచటం

రైతుల ఆదాయాన్ని పెంచే విస్తృత లక్ష్యంలో భాగంగా 500 జలాశయాలు, అమృత్ సరోవర్‌ల సమగ్ర అభివృద్ధి, తీర ప్రాంతాలలో మత్స్య రంగ విలువ వ్యవస్థను బలోపేతం చేయడం, చేపల రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో కలిసి అంకురాలు మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ మార్కెట్ అనుసంధానాలను కల్పించే నిబంధనలను బడ్జెట్‌లో పొందుపరిచారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కీలకమైన రంగాల్లో పశుసంవర్ధక రంగం ఒకటిగా ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఈ విధానాల ద్వారా పశుసంవర్ధక రంగంలో వ్యవస్థాపకత అభివృద్ధికి మద్దతునిస్తుంది. రుణ ఆధారిత రాయితీ పథకం, పశుసంవర్ధక సంస్థల విస్తరణ, ఆధునికీకరణ. పశుసంపద, డైరీ, పౌల్ట్రీ ఆధారిత సమగ్ర విలువ ఆధారిత అనుసంధాన వ్యవస్థలను సృష్టిని పెంపొందించడం. పశుకాపరుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటును ప్రోత్సహించడం.

తీరప్రాంతాల్లో కొబ్బరి, చందనం, కోకో, జీడిపప్పు వంటి అధిక విలువ కలిగిన పంటలకు మద్దతు ఇవ్వడం ద్వారా "ఉన్నత విలువ కలిగిన వ్యవసాయం'8 గురించి కేంద్ర ఆర్థిక మంత్రి ప్రధానంగా దృష్టి సారించారు.'ఈశాన్య రాష్ట్రాల్లో అగర్ చెట్లు.. పర్వత ప్రాంతాల్లో బాదం, వాల్‌నట్స్, పైన్ నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్ సాగుకు కూడా మద్దతు లభిస్తుంది' అని అన్నారు.

'ప్రపంచంలోనే కొబ్బరి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉంది. దాదాపు 10 మిలియన్ల రైతులు సహా 30 మిలియన్ల మంది ప్రజలు జీవనోపాధి కోసం కొబ్బరిపై ఆధారపడుతున్నారు. కొబ్బరి ఉత్పత్తిలో పోటీతత్వాన్ని మరింత పెంచడానికి, ప్రధాన కొబ్బరి సాగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉత్పాదకత లేని చెట్ల స్థానంలో కొత్త మొక్కల రకాలను నాటడం వంటి వివిధ చర్యల ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేందుకు నేను ఒక కొబ్బరి అభివృద్ధి పథకాన్ని ప్రతిపాదిస్తున్నాం' అని కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంలో భాగంగా పచ్చి జీడిపప్పు, కోకో ఉత్పత్తిలో భారత్‌ను స్వయం సమృద్ధిగా మార్చడానికి, ఎగుమతి పోటీ తత్వాన్ని పెంచేందుకు, 2030 నాటికి భారతీయ జీడిపప్పు- కోకోలను అంతర్జాతీయ ప్రీమియం బ్రాండ్‌లుగా మార్చేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని 2026-27 బడ్జెట్ ప్రతిపాదించింది.

భారతీయ చందన వ్యవస్థకు పూర్వ వైభ వాన్ని తీసుకొచ్చేందుకు, సాగు పంట అనంతర ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వాలతో భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేయనుంది. ఎక్కువ దిగుబడినిచ్చే పాత తోటలను పునరుద్ధరించడానికి.. వాల్‌నట్స్, బాదం, పైన్ నట్స్ వంటి వాటిని అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయడాన్ని విస్తరించేందుకు, యువతను భాగస్వామ్యం చేస్తూ విలువ జోడింపు ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే ప్రత్యేక కార్యక్రమానికి బడ్జెట్ మద్దతునిస్తుంది.

భారత్ విస్తార్

వ్యవసాయ వనరులను పొందేందుకు వర్చువల్ ఇంటిగ్రేటెడ్ వ్యవస్థ (భారత్ విస్తార్) ప్రారంభించనున్నట్లు ఆర్థికమంత్రి ప్రతి పాదించారు. 'విస్తార్'ను బహుభాషా ఏఐ సాధ నంగా రూపొందించనున్నారు. ఇది అగ్రిస్టాక్ పోర్టల్‌లను, వ్యవసాయ పద్ధతులకు సంబంధించిన ఐకార్ ప్యాకేజీని ఏఐ వ్యవస్థలతో అనుసంధానిస్తుంది. ఇది వ్యక్తిగతీకరించిన సలహాల విషయంలో మద్దతునివ్వటం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది. దీనితో పాటు రైతులు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పించటంతోపాటు నష్టభయాన్ని ఇది తగ్గిస్తుంది.

రైతుల ఆదాయం హెచ్చింపు

దివ్యాంగులు, బలహీన వర్గాలకు అండదండలు

పూర్వోదయ రాష్ట్రాలు, ఈశాన్య ప్రాంతంపై ప్రత్యేక దృష్టి

లక్షిత చర్యలను ప్రకటించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల

కొబ్బరి ప్రోత్సాహక పథకం, చందనం సాగుకు ప్రోత్సాహం

జీడిపప్ప, కోకో, అక్రోటు, బాదం, పైన్‌నట్స్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు

ఐదు మెడికల్ హబ్‌లు, లక్ష ఎహెచ్‌పిలు

వైద్య అనుబంధ నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక పథకం

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రూ. 53.50 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైద్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ. 1,05,530 కోట్లను కేటా యించారు. దేశాన్ని వైద్య పర్యాటక రంగానికి ప్రపంచ గమ్యస్థానంగా ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా ఐదు ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్రాలకు మద్దతు ఇస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. వైద్య అనుబంధ నైపు ణ్యాల అభివృద్ధికి ప్రత్యేక పథకం తీసుకువస్తున్నట్లు తెలిపారు. సుమారు లక్ష ఎహెచ్‌పిల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

నాణ్యమైన ఆయుర్వేద ఔషధ ఉత్పత్తుల ఎగుమతులకు ప్రత్యేక పథకం తీసుకువస్తున్నట్లు చెప్పారు. మూడు కొత్త ఆయుర్వేద అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, జామ్‌నగర్‌లో ఆయుర్వేద ఔషధ అభివృద్ధి సంస్థ నెలకొల్పనున్నట్లు పేర్కొన్నారు. సుమారు లక్ష హెల్త్ ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయుర్వేద, యోగా, మానసిక ఆరోగ్య సేవలతోపాటు వైద్య విద్య విస్తరణపై దృష్టి సారించినట్లు చెప్పారు.యోగా, ఆయుర్వేద సేవల కోసం సుమారు 1.5 లక్షల సేవకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్ సహా విదేశాల్లో యోగా, ఆయుర్వేదానికి పెరుగుతున్న డిమాండ్‌ను ఇది నూచిస్తోందన్నారు. ఆయుష్ పార్మసీలు, డ్రగ్ టెస్టింగ్ ల్యాబోరెటరీలు, ఆయుర్వేద ఉత్పత్తుల ఎగుమతులకు కృషి చేస్తామని ప్రతిపాదించారు. కొవిడ్19 తర్వాత ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిందని తెలిపారు.

మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాల్లో అంతరాలను పరిష్కరించేందుకు ప్రముఖ మానసిక ఆరోగ్య సంస్థ అయిన ఎన్ఐఎం హెచ్ఏ ఎన్ఎస్ (నిమ్‌హాన్స్)2.0ని స్థాపించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఈ చర్య మానసిక ఆరోగ్య సంరక్షణ, ట్రామా సేవలకు కేంద్రం నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నట్లు చెప్పారు. మానసిక ఆరోగ్యం, ట్రామా కేర్‌కు నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని.. ఇప్పటి వరకు ఉత్తర భారతదేశంలో మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం ఎలాంటి జాతీయ సంస్థలు లేవన్నారు. అందువల్ల తాము తాజాగా నిమ్‌హాన్స్-2.0ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఇందుకోసం రాంచీ, తేజ్‌పూర్‌లలో జాతీయ మానసిక ఆరోగ్య సంస్థలను ప్రాంతీయ అత్యున్నత సంస్థలుగా అప్‌గ్రేడ్ చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశవ్యాప్తంగా అత్యవసర ట్రామా కేర్ సౌకర్యాలను బలోపేతం చేయడానికి చర్యలను తీసుకుంటున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వైద్య అత్యవసర పరిస్థితులు తరచుగా కుటుంబాలపై, ముఖ్యంగా పేదలపై ఊహించని ఆర్థిక భారాలను మోపుతాయని ఆమె అన్నారు.

ఇందుకోసం అత్యవసర, ట్రామా కేర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా ఆసుపత్రులలో ఈ సామ ర్థ్యాలను 50 శాతం బలోపేతం చేస్తామని ప్రకటించారు. దేశంలో పశువైద్య వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇవ్వనున్నట్టు తెలిపారు. పశువైద్య కళాశాలలు, పారా పశువైద్య కళాశా లలు, బ్రీడింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. పశువైద్య వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సాహంతో పాటు ప్రత్యేక రుణాలు, ప్రోత్సాహాలు అందించేలా నూతన విధానం తీసుకువస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

ఆరు కీలక రంగాల్లో సంస్కరణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఆర్థిక సుస్థిరత కోసం ఆరు కీలక రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఆదివారం పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. చాంపియన్ ఎంఎస్ఎంఇల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. రూ. 10 వేల కోట్లతో వచ్చే ఐదేళ్లకు బయోఫార్మా శక్తి పథకం తీసుకొస్తున్నామని తెలిపారు. ఫార్మా, విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో కొత్త విద్యా సంస్థలు ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. దేశీ సెమీ కండక్టరన రంగం వృద్ధి కోసం ఇండియా సెమీ కండక్టర్ మిషన్ 2.0 తీసుకొస్తున్నామని నిర్మాలా సీతారామన్ తెలిపారు. సెమీ కండక్టర్ మిషన్ 2.0 కోసం రూ. 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఎపి సహా ఐదు రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించ నున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఒడిశా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక మైనింగ్ మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రపంచ స్థాయి కంటైనర్ ఉత్పత్తి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. హైటెక్ టూల్ రూమ్స్, జౌళిరంగం ఆధునీకరణ, పరిశ్రమలకు విద్యా సంస్థల అనుసంధానం వంటి అంశాలపై దృష్టి సారించినట్లుగా పేర్కొన్నారు.

మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామి నిర్మలాసీతారామన్ తెలిపారు. జౌళి ఉత్పత్తుల అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. బయోఫార్మా, సెమీకండక్టర్, ఎంఎస్ఎంఇలకు చేయూత అందిస్తామని.. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. దీర్ఘకాలిక భద్రత, నగరాల అభివృద్ధికి ఆర్థిక జోన్లు ఏర్పాటు చేస్తున్నామని, క్రీడా ఉత్పత్తుల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తామని అన్నారు.మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు.

విద్యకు రూ. 1.39 లక్షల కోట్లు

బడ్జెట్‌లో 2.6 శాతం నిధులు

ఐదు వర్సిటీ టౌన్‌షిప్‌ల ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రూ. 53.50 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ. 1,39,289 కోట్లను కేటాయించింది. ఇది బడ్జెట్‌లో 2.6 శాతం. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాలికల వసతి గృహం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ప్రధాన పారిశ్రామిక లాజిస్టిక్స్ కేంద్రాలకు సమీపంలో 5 యూనివర్సిటీ టౌన్‌షిప్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. టౌన్‌షిప్‌లలో నివాస సౌకర్యాలు, పరిశోధన మౌలిక సదు పాయాలతో పాటు యూనివర్సిటీలు, కాలేజీలు ఉంటాయి. దేశవ్యాప్తంగా 15,000 కంటే ఎక్కువ పాఠశాలల్లో కంటెంట్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్‌కు మద్దతు అందిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు.

పశువైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు రుణ సంబంధిత మూలధన సబ్సిడీ మద్దతు పథకాన్ని ప్రకటించారు. గుజరాత్ జామ్‌నగర్‌లోని ఆయుష్ ఫార్మసీలు, ఔషధ పరీక్ష ప్రయోగశాలలు, డబ్ల్యూహెచ్‌వో సంప్రదాయ వైద్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. వెయ్యి కంటే ఎక్కువ గుర్తింపు పొందిన భారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం సహాయక పరికరాల ఉత్పత్తిని పెంచడానికి ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నిధులు కేటాయించనున్నట్లు ప్రతిపాదించారు. విద్య నుంచి ఉపాధి, వ్యవస్థాపకత వరకు అనే స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయనున్నామని, వికసిత్ భారత్‌కు కీలకమైన సేవా రంగంపై దృష్టి సారించే చర్యలను సిఫార్సు చేయనుందని ఆర్థికమంత్రి తెలిపారు.

కృత్రిమమేధ(ఏఐ)తో పాటు ఆవిర్భవిస్తున్న కొత్త సాంకేతికతలకు మద్దతిచ్చేందుకు నిధులు కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతిపాదిత కమిటీ ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదక శక్తిగా సేవల రంగంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలను సిఫార్సు చేస్తుందని నిర్మల అన్నారు. యువ భారత్ ఆకాంక్షలను నెరవేర్చడానికి స్పష్టమైన మార్గాన్ని అందించడం ఆ చొరవ లక్ష్యమన్నారు.

యువ భారతదేశం ఆకాంక్షలను నెరవేర్చేందుకు చర్యలను అందించడానికి, ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదకంగా సేవల రంగంపై దృష్టి సారించే చర్యలను సిఫార్సు చేయడానికి హై పవర్‌తో కూడిన సంస్థల స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు.

కృత్రిమ మేధస్సుతో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు. రైతులు, మహిళలు, యువత, దివ్యాంగులతో సహా ప్రజలందరికీ కొత్త అవకాశాలను పొందేందుకు వీలుగా సాంకేతికతను స్వీకరించడం కోసం ఏఐ మిషన్, నేషనల్ క్వాంటం మిషన్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫండ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అండ్ ఇనోవేషన్ ఫండ్‌ల ద్వారా కొత్త సాంకేతికతలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని మంత్రి ప్రకటించారు.

సంక్షేమం, అభివృద్ధే కేంద్ర బడ్జెట్

కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో దేశాన్ని అద్భుతంగా ముందుకు నడిపించే బడ్జెట్ ఉపాధి అవకాశాలను, మౌలిక వసతులకు పెద్దపీట వేసిన బడ్జెట్ అన్నారు. రక్షణ, రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి, గ్లోబల్ బయోఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా భారతదేశం ఎదగడంలో హైదరాబాద్ కీలక పాత్ర వికసిత్ భారత్ రూరల్ అజీవికా మిషన్ గ్రామీణ్‌కి నిధుల పెంపు ఉచితం కంటే ఉపాధి అవకాశాలు కల్పించడమే బడ్జెట్ లక్ష్యం అన్నారు. గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే బడ్జెట్‌ను రూపొందించారన్నారు.

వైకల్యాన్ని జయించి స్ఫూర్తిగా నిలిచిన రచయిత్రి సాయి జ్యోతికు సత్కారం

మంగళగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : మంగళగిరి పట్టణంకు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు, అంధ రచయిత్రి చింతక్రింది సాయి జ్యోతి రచించిన చేయి వీడని చెలిమి నవలను ఇటీవల విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా

ఆదివారం ఏపీఎంఎస్ఐడిసి ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావును వారి కార్యాలయంలో రచయిత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. అంధురాలైన సాయి జ్యోతి మొబైల్‌లోని వాయిస్ ఇన్‌పుట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రచనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె రచించిన చేయి వీడని చెలిమి నవల ప్రతిని ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు అందజేశారు. వైకల్యాన్ని జయించి తన ప్రతిభతో యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన సాయి జ్యోతిని ఛైర్మన్ హృదయపూర్వకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని నవలలు, కవితలతో గొప్ప సాహిత్య ఆవిష్కరణలు చేయాలని, ఎందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో సాయి జ్యోతి చేస్తున్న రచనలు ఈనాటి యువత జీవితాలపై సానుకూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. అటు జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ, ఇటు సాహిత్య రంగంలోనూ ఆసక్తితో రాణించడం హర్షణీయమని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తన ప్రతిభను తీసుకువెళ్లాలని రచయిత్రి కోరగా, ఆమె ప్రతిభకు తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ చొరవతో ప్రభుత్వం తరపున మరింత ప్రోత్సాహం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

జేకేసీ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైన టీ10 క్రికెట్ టోర్నమెంట్

గుంటూరు విద్య, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచే యువతే రేపటి సమాజానికి ఆదర్శమని మాజీ ఎమ్మెల్సీ, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ డా. రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. గుంటూరు నగరంలోని ప్రముఖ జేకేసీ కళాశాల మైదానంలో ఖిఏ.పీ పవనిజం అసోసియేషన్ఖి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ10 (టి 10) క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఆదివారం నాడు అట్టహాసంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు (ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో) జరగనున్న ఈ టోర్నమెంట్ పోటీలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ డా. రాయపాటి శ్రీనివాస్ మరియు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని, గెలుపోటములను సమానంగా స్వీకరించే తత్వాన్ని అలవర్చుకోవాలని క్రీడాకారులకు సూచించారు. పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ ఏ.పీ పవనిజం అసోసియేషన్ యువత కోసం ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



అనంతరం అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకుని, బ్యాటింగ్ చేసి ఉత్సాహపరిచారు. ఈ టోర్నమెంటులో గుంటూరు జిల్లా వ్యాప్తంగా 24 జట్లు పాల్గొన్నాయని, విజేతలకు నగదు బహుమతులను ప్రశంసా పత్రాలను చివరి రోజు అతిథుల చేతుల మీదుగా అందించనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు ఏ.పీ పవనిజం అసోసియేషన్ అధ్యక్షులు . మోహన్ గోపికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపుత్ర సత్యం సింగ్, రావిపాటి సాయి, మత్తు లక్ష్మయ్య, ఆనంద్, వినోద్, వినయ్, అంజి, యశ్వంత్, సుమంత్, భరత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమష్టి కృషితో సమస్యలకు పరిష్కారం

-ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్

గుంటూరు విద్య ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : ఉద్యోగులు సమిష్టిగా ఉంటే సమస్యలు సత్వరం పరిష్కరించే అవకాశం కలుగుతుందని ఏపీ ఎన్జీవో, ఏపీ జెఎసి అధ్యక్షులు విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఆదివారం హిందూ కళాశాల

హైస్కూల్ సమావేశ మందిరంలో స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యాశాఖలో కీలక భూమిక పోషించే మినిస్టీరియల్ ఉద్యోగులు సమస్యలు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, సిబ్బంది కొరత వల్ల ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. దశాబ్దాల తరబడి ఇక్కడ ఉద్యోగుల నియామకం చేయకపోవడంతో పని విభజన లో ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా పదోన్నతులు లేక ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఆయా సమస్యలు పరిష్కరించేందుకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుంది అన్నారు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని అయితే ఉద్యోగులు ఇందుకు సహకారం అందించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్జెడి డీఈఓ కార్యాలయాల్లో మినిస్ట్రీయల్ విభాగం ఉద్యోగులు 1500 మందికి పైగా ఉన్నారని వారి వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం, పదోన్నతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులంతా ఏకతాటిపై నిలిచి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నారు. ఏపీ ఎన్జీవో ఇందుకు సంఘీభావం తెలియజేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డివి రమణ మాట్లాడుతూ న్యాయపరమైన డిమాండ్స్ ప్రభుత్వం పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షులు పద్మకుమారి, శ్రీనివాసరావు, స్వాములు ,కే శ్రీనివాసు, వేణుగోపాలరావు వెంకటప్పయ్య, రాజేంద్ర ,ముత్యాల నాయుడు సత్యనారాయణ, రవి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వజ్ర బాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద వయస్సులో వచ్చే నేత్ర సంబంధిత వ్యాధులు,చర్మవ్యాధులు పట్ల అవగాహన కలిగా ఉండాలి

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : 60సంవత్సరాలు వయస్సు తర్వాత వచ్చే కంటి,చర్మ సంబంధిత వ్యాదులు సహజంగా వస్తుంటాయని ఆయా వ్యాధులపై అవగాహన కల్గిఉండాలని,అవగాహన సంస్థ ఆరోగ్యసభలో పాల్గొన్న వ్యాధి నిపుణులు డాక్టర్ రాహుల్ కృష్ణ,డాక్టర్ శ్రావణీలు మాట్లాడుతూ అన్నారు. అవగాహన సంస్థ కార్యాలయంలో చర్మవ్యాధులు,నేత్ర సంబంధిత సమస్యలపై ఆరోగ్యసభ జరిగింది. డాక్టర్ రాహుల్ కృష్ణ మాట్లాడుతూ చర్మవ్యాధులు ఇన్ఫెక్షన్,అలర్జీ రోగ నిరోధక శక్తి సమస్యలు,జన్యువరమైన సమస్యల వల్ల వస్తాయన్నారు. చర్మం పొడిబారటం,పగుళ్ళు రావడం,దురదలు జరుగుతుంటాయని వాటిని గమనించి వెంటనే చర్మవ్యాధి నిపుణులను సంప్రదించాలన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు చర్మవ్యాధులు మొదలైతే తొందరగా తగ్గకపోవచ్చు జాగ్రత్తగా ఉండాలన్నారు. నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ బయట ప్రపంచానికి మీరు బంధం ఏర్పరిచే పంచేంద్రియాలు కన్ను అన్నిటికన్నా ముఖ్యమైన విషయాన్ని గుర్తించి నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధారణంగా పెద్దవయస్సువారిలో కాటరాక్ట్,గ్లుకోమా,టినోపతి,చత్వారం,ఇన్ఫెక్షన్ లాంటి సమస్యలు వస్తుంటాయన్నారు. సమస్యలను తేలిగ్గా తీసుకోకుండా వెంటనే డాక్టర్ను సంప్రదించి తగిన వైద్యం

తీసుకుంటే కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. సభలో నేత్ర,చర్మ సమస్యలకు సంబంధించి సభ్యులు లేవనెత్తిన సందేహాలను డాక్టర్ శ్రావణ్,డాక్టర్ రాహుల్ ప్రశ్నలు నివృత్తి చేశారు. అనంతరం అవగాహన సంస్థ సభ్యులు ఇరువురు వైద్యులను ఘనంగా సత్కరించారు. సభలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ సౌమ్య,యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్‌లు ప్రసంగించారు.

శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

మంగళగిరి, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: మంగళగిరి మండలం, నిడమర్రులోని పద్మశాలీయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి-అమ్మవార్లకు అక్షింతలు సమర్పించి, కళ్యాణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షి ంచారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, భావనాఋషి స్వామివారి కృపతో సమాజంలో సద్భావన, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్



పర్వతం మధుసూదన్ రావు, పద్మశాలీయ సేవా సంఘం పెద్దలు, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం

గుంటూరు విద్య ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : రెడ్డిపాలెం ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మ వారి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా

జరిగింది. 14 వ వార్షిక మహోత్సవంలో భాగంగా త్రయాహ్నిక దీక్ష మూడవ రోజు 20 మంది జంటలు సామూహిక కల్యాణం లో పాల్గొన్నారు, ప్రధాన అర్చకులు గంగరాజు గోపి కృష్ణ శర్మ మరియు వేద పండితుల సమక్షంలో కన్నులవిందుగా నిర్వహించారు, ప్రముఖ ప్రవచన కారులు నోరి శ్రీరామ్ ప్రవచనం వేలాది మంది భక్తులను అలరించింది. గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,బీజేపీ నేత డాక్టర్ టీవీ రావు,కార్పొరేటర్ బాలాజీ కూటమి నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు,కమిటీ సభ్యులు అందరికీ శేష వస్త్రం,అమ్మవారి మెమ్మెంటో అందించారు,కమిటీ సభ్యుల పర్యవేక్షణలో 10 వేల మందికి అన్నదానం చేశారు. గౌరవ అధ్యక్షుడు ఈదా సాంబిరెడ్డి అధ్యక్షుడు గాదె సుబ్బారెడ్డి,ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్ శర్మ,కమిటీ సభ్యులు కంది సంజీవరెడ్డి ఈదా పరశురామి రెడ్డి,అంచురి సాంబిరెడ్డి,నర్సిరెడ్డి యరసాని రోసిరెడ్డి,పిట్టల శ్రీనివాస్,కోట వెంకటేశ్వర రెడ్డి,కనికిరెడ్డి సీతారామిరెడ్డి,మారెళ్ల సీతారామిరెడ్డి,బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి

గుంటూరు విద్య, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ అఖిల భారత విద్యా హక్కు వేదిక పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 1 ఫిబ్రవరి 2026 ధర్నా చౌక్ విజయవాడ నందు జరిగిన ప్రజా ధర్నా విజయవంతమైనట్లు గుంటూరు జిల్లా ఏపీటీఎఫ్ జనరల్ సెక్రటరీ కె. నరసింహారావు తెలియజేసారు. ఈ ధర్నా కార్యక్రమమునకు ఆంధ్రప్రదేశ్ విద్యాపరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక కేంద్ర విద్యావిధానం ఎన్ ఇ పి 2020 పేరుతో మత ఉన్మాదన్ని, మనువాదాన్ని ప్రోత్సాహిస్తూ, చరిత్రను వక్రీకరించి విద్యలో కాషాయికరణ చేస్తున్నారని ఆవేదన

వ్యక్తం చేసారు. దీనిస్థానంలో ప్రభుత్వం లౌకిక, ప్రజాతంత్ర, స్వతంత్ర, శాస్త్రీయ విద్యావిధానాన్ని తీసురావాలని డిమాండ్ చేసారు. ఎపిటిఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి. పి. పి పేరుతో ప్రైవేటు పరం చేయడం బడుగు బలహీన విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమేనని, విద్యను ఉమ్మడి జాబితా నుండి రాష్ట్ర జాబితా కు మార్చాలని,ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20గా రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలనీ, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల గరిష్ట పనిభారాన్ని 32 పీరియడ్స్ మాత్రమే ఉండాలని, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలన్నిటిలో మాతృభాషా మాధ్యమాన్ని అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు కేటాయింపులు 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేసారు.

డాక్టర్ కోటేశ్వరరావు ఆశయాలు నెరవేరుస్తాం

పికేఆర్ అండ్ కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ స్వర్గం పుల్లారావుఐఆర్ఎస్

గుంటూరు విద్య ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : తమ తల్లిదండ్రుల పేరున స్థాపించిన పులిపాటి కోటమ్మ, రామయ్య డాక్టర్ కోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డాక్టర్ కోటేశ్వరరావు కలలు కన్న ఆశయాలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని ట్రస్టు వైస్ చైర్మన్ స్వర్గం పుల్లారావు, ఐఆర్ఎస్ పేర్కొన్నారు. ప్రముఖ సంఘ సేవకులు, మహాదాత డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు స్మృతి సభ స్థానిక వల్లూరివారి తోట పీకేఆర్ అండ్ కేఆర్ ట్రస్ట్ భవనంలో నిర్వహించారు.

ట్రస్టు సభ్యులు తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన ట్రస్టు ప్రెసిడెంట్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ గొప్ప ఆశయాలతో డాక్టర్ కోటేశ్వరరావు ఏర్పాటుచేసిన ట్రస్టు ద్వారా పేద విద్యార్థిని విద్యార్థులకు కావలసిన వసతి ఉచిత భోజన సౌకర్యాలు అందజేసేందుకు నిజాయితీగా, కేవలం సేవా దృక్పథంతో మాత్రమే తమ ట్రస్టు సభ్యులు కృషి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు కోట సత్యం, జిసిహెచ్ వీరయ్య, విజేత వాసుదేవరావు, మసనం దామోదర్ ఏడుకొండలు, ,హైకోర్టు అడ్వకేట్ సంజీవరెడ్డి,యువ న్యాయవాది పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు

బల్లికురవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై మండలంలోని కొప్పెరపాడు దాబా హోటల్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన స్థలానికి సమీపంలో ఉన్న వికలాంగుల సంఘం అధ్యక్షులు దమ్ము అంజయ్య సత్వరం స్పందించి గాయపడ్డ వారికి వెంటనే వైద్య చికిత్స అందేలాగా తమ వంతు బాధ్యతను నెరవేర్చారు. గాయపడ్డ వారిలో అద్దంకి మండలం గోవాకు చెందిన ధనరాజుపల్లి సాంబయ్య, ఇండ్ల విష్ణు రోజువారి కూలి పనులలో భాగంగా ఈ ఆదివారం కూడా పనులకు వచ్చారు. పనులు ముగిసిన అనంతరం గోవాడకు వెళ్లే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సాంబయ్యకు తలకు గాయాలు కాగా, విష్ణుకి కాళ్లకు గాయాలు అయ్యాయి. సమీపంలోనే ఉన్న దమ్ము అంజయ్య మిత్రబృందం, తన్నీరు శ్రీను, అశోక్ ప్రమాద సమాచారాన్ని నాం హైవే అంబులెన్స్‌కి అందజేశారు. క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడ్డ వారి సమాచారిన్న గోవాడలోని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

ప్రైవేటు ఉపాధ్యాయ సంఘ నేతలకు గౌరవ పురస్కారాలు

గుంటూరు విద్య,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : తులసి విష్ణు ప్రసాద్ (అప్పుస్మా, రాష్ట్ర అధ్యక్షుడు), నాయుడు

చక్రనాగ్ (అప్పుస్మా,గుంటూరు జిల్లా అధ్యక్షుడు) నేషనల్ స్కూల్ లీడర్స్ సమ్మిట్ 2026 లో హిస్ ఎక్సలెన్సీ, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా ప్రదానం చేసిన ప్రతిష్టాత్మక టైమ్స్ ఆఫ్ ఇండియా అవార్డును అందుకున్నారు . ఇది అచంచలమైన అంకిత భావం, దార్శనిక నాయకత్వం మరియు జీవితాలను మరియు భవిష్యత్తులను రూపొందించడంలో విద్య యొక్క పరివర్తన శక్తికి ఒక అద్భుతమైన నిదర్శనం. ఈ అవార్డును స్వీకరించిన శుభ సందర్భంలో వారికి పిటి ఎల్ పి యు, రాష్ట్ర అధ్యక్షులు కె. బాబ్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కోశాధికారి, రాష్ట్ర నాయకులు మరియు హర్ష ఐ ఐ టి మెడికల్ అకాడమీ, మేనేజింగ్ డైరెక్టర్, ఎస్. శ్రీనివాస రెడ్డి గుంటూరు, ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసినారు.

తెదేపా జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ జన్మదిన వేడుకలు

గంపలగూడెం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు, ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్న జిల్లా రైతు సంఘం నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు

గంపలగూడెం తోటమూల వై జంక్షన్ లో భారీ కేక్ కట్ చేసి అనురాధకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న కృషిని ప్రశంసించారు. అనురాధ నాయకత్వం, క్రమశిక్షణ, నిబద్ధత పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈర్ల గంగమ్మకు ప్రత్యేక పూజలు

బల్లికురవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : మండలంలోని భక్తుల పాలిట కొంగుబంగారమై బాసిల్లుతున్న ఈర్ల గంగమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. సంతమాగులూరు సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పెంట్యాల వెంకట సుబ్బారావు తన మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ పూజారి చల్లగుండ్ల శ్రీనివాసరావు అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం సర్వాంగ సుందరంగా అలంకరణ చేశారు. అన్న సంతర్పణ కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి మలినీడి గోవిందరావు, సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, అద్దంకి డీసీ ఉపాధ్యక్షులు కోయ పేరయ్య, మండల పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు, సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, సంతమాగులూరు సీఐ కాకుమాను వెంకటరావు దంపతులు, మార్టూరు సీఐ శేషగిరిరావు, ఎస్సైలు యామినేని నాగరాజు, పట్టాభి రామారావు, షేక్ సైదాలు, ఈ కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. అద్దంకి, సంతమాగులూరు, మార్టూరు, సర్కిల్ పరిధిలోని పలువురు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

శ్రీగంగమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొన్న బూచేపల్లి, దద్దాల

కనిగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : చీమకుర్తి మండలం రామతీర్థంలో కొలువై ఉన్న శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన అమ్మవారి మొక్కుబడి పొంగళ్ళు కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లాపార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. మన్నం శ్రీధర్‌బాబు, మన్నం హరికృష్ణ, మన్నం రామకృష్ణ కుటుంబ సభ్యులు అమ్మవారికి మొక్కుబడిగా పొంగళ్ళు సమర్పించారు. హాజరైన నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసనసభ్యులు కరణం బాలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదేన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మదతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, ద్వారశిల శేషిరెడ్డి, రమేష్‌రెడ్డి, టి.రాజారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరిని సత్కరించిన జిల్లా గవర్నర్ వేణు

సంతనూతలపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : వాసవి క్లబ్స్ అభ్యున్నతకు పాటుపడుతున్న వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాదరావును వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ అమరా వేణు తదితరులు సత్కరించారు. ఆదివారం నాడు చీరాలలో జరిగిన జిల్లా లోని వాసవి క్లబ్స్ అధికారులు శిక్షణా కార్యక్రమంలో ఈ సందర్భంగా ప్రసాదరావును సత్కరించారు. జిల్లాలో నూతన క్లబ్స్ మద్దిపాడు, కొండపి కేంద్రాల్లో ఏర్పాటులో విశేష కృషి చేసినందుకు గాను జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాదరావును వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ అమరా వేణు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మామిడి శ్రీనివాసరావు, నవ నిర్మాణ కోచ్ పరశు నాగరాజు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్స్ కొంజేటి సురేష్‌బాబు, కనుమర్లపూడి హరిప్రసాద్, గార్లపాటి బ్రహ్మానందం, వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, వేమూరి నాగమణి, మద్దిపాడు వాసవి క్లబ్ అధ్యక్షులుగా గుగ్గిలం సోమశేఖర గుప్త, కొండపి వాసవి క్లబ్ అధ్యక్షులు పద్మనాభుని శ్రీనివాసరావు తదితరులు ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ అమరావేణు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎంఎస్ఎంఇలకు రు.10,000లతో ప్రత్యేక గ్రోత్ ఫండ్

విజయవాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : ఎంఎస్ఎంఇల కోసం రు.10,000లతో ప్రత్యేక గ్రోత్ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ ఇండస్ట్రీస్ అధ్యక్షులు హానరరీ ప్రెసిడెంట్ బాయన వెంకటరావు తెలిపారు. భారతదేశ బడ్జెట్ 26-27లో ఎంఎస్ఎంఈ రంగ ముఖ్యాంశాలను ఆయన విశ్లేషిస్తూ వేగంగా ఎదగదల సమస్థల టెక్నాలజీ అప

గోమాతను పూజిస్తే విశేష ఫలితం ఉంటుంది

-అఖిల విశ్వ గాయత్రీ పరివార్ ప్రచారక్ దమ్మాల వెంకటేశ్వర్లు

పొన్నూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: గోమాతను పూజించడం వల్ల సమస్త దేవతలను రాధించిన ఫలితం దక్కుతుందని అఖిల విశ్వ గాయత్రీ పరివార్ పొన్నూరు శాఖ ప్రచారక్ దమ్మాల వెంకటేశ్వర్లు సూచించారు.

స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో ఆదివారం గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మాల మాట్లాడుతూ గోపూజ చేయడం వల్ల సకల పాపాలు నశించి, ఐశ్వర్యాలు, ఆరోగ్య వృద్ధి కలుగుతాయన్నారు. కార్తీకమాసం వంటి పవిత్ర మాసాల్లో గోవుకు ప్రదక్షిణలు చేయడం, ఆహారం పెట్టడం ద్వారా మహాలక్ష్మి అనుగ్రహం, పూర్వీకుల ఆశీస్సులు లభిస్తాయన్నారు. గోపూజ వల్ల తెలిసీ తెలియక చేసిన పాపాలు నశిస్తాయన్నారు. మహాలక్ష్మి అనుగ్రహంతో ఆర్థిక సమస్యలు తొలిగి, ధన లాభం కలుగుతుందన్నారు. గోమూత్రం, ఆవుపాలు, పెరుగు వంటివి ఆరోగ్యానికి చాలా మంచివన్నారు. గోపూజ మానసిక ప్రశాంతతను ఇస్తుందన్నారు. ఆవు వెనుక భాగంలో మహాలక్ష్మీ, పాదాల వద్ద ఇతర దేవతలు ఉంటారని భక్తుల విశ్వాసమన్నారు. గోపూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. డొక్కు వెంకటేశ్వరరావుకు సంబంధించిన గోశాలలోని ఆవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల దర్శనార్థం దేవాలయ ప్రాంగణంలో ఉంచారన్నారు. భక్తులు గోవుకు బెల్లం,కథలీఫలాలు తదితరాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

సందడి సందడిగా విజ్ఞాన్ బాల మహోత్సవ్

-క్రీడలకు సమయం కేటాయించాలి
-విజ్ఞాన్స్ వర్సిటీ ఇంచార్జి వీసి ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్
-రోండో రోజూ వైభవంగా కొనసాగిన విజ్ఞాన్ బాల మహోత్సవ్-2కే26
-పోటాపోటీగా కొనసాగుతున్న పోటీలు
-అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
-విజేతలకు నేడు రూ.5లక్షల నగదు బహుమతులు అందజేత
-నేటి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రానున్న సూర్యతేజ

పొన్నూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: ఒకటి కాదు రెండు కాదుఏకంగా 50కిపైగా ఈవెంట్లుకనుచూపు మేర ఎటువైపు చూసినా విద్యార్థులు .క్రీడా-సాంస్కృతిక సంబరాల్లో మునిగిపోయారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, పుట్‌బాల్, చెస్, అథ్లెటిక్స్‌తో పాటు క్లాసికల్ డాన్స్ సోలో, వెస్ట్రన్, ఫోక్ గ్రూప్, వెస్ట్రన్ డాన్స్ గ్రూప్,

కర్ణాటిక్, స్టోరీ టెల్లింగ్, స్పెల్‌బి.....ఇలా అనేక విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఉర్రూతలూ గించారు. ఒకరితో ఒకరు నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు.చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న రాష్ట్ర స్థాయిలో రోండో ఎడిషన్ విజ్ఞాన్ బాల మహోత్సవ్-2కె26 రోండు రోజు ఆదివారం సందడి సందడిగా సాగింది. క్రీడా మైదానాల నుంచి సాంస్కృతిక వేదికల వరకు ఎక్కడ చూసినా విద్యార్థుల ఉత్సాహం, కేరింతలు, చప్పట్ల శబ్దాలతో యూనివర్సిటీ ప్రాంగణం కళకళలాడింది.

సోమవారం జరిగే ముగింపు వేడుకలకు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లవరపు సూర్యతేజ (ఐఆర్ఎంఎస్) ముఖ్య అతథిగా హాజరుకానన్నారు. వివిధ క్రీడా సాంస్కృతిక పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నేడు రూ.5లక్షల నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేయనున్నారు.

క్రీడలకు సమయం కేటాయించాలి: ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ వీసి ప్రొఫెసర్ కేవీ క్రిష్టకిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువుపై దృష్టి పెట్టినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఫిజికల్‌గా ఫిట్‌గా ఉంటే మెంటల్‌గా కూడా బలంగా ఉంటారన్నారు. దీంతో ఆత్మవిశ్వాం పెరుగుతుందని చెప్పారు. ఇలాంటి బాల మహోత్సవాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తి, క్రమశిక్షణ, సహకారం వంటి విలువలు పెంపొందుతాయని చెప్పారు. చిన్ననాటి నుండే ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే విద్యార్థులే భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడతారని అన్నారు. అంతేకాకుండా సమయపాలన, లక్ష్య నిర్ధారణ, శ్రద్ధగా వినడం, నిర్వహణ నైపుణ్యాలు, అప్‌డేట్‌గా ఉండడం, కమ్యూనికేషన్, నెట్‌వర్కింగ్, పఠన అలవాట్లు వంటి అంశాల్లో విద్యార్థులు నిష్ణాతులవుతారని తెలియజేశారు.

పోటా పోటీగా క్రీడలు-కళలతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:

విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడుతున్నారు. క్రీడా పోటీలలో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బాస్కెట్‌బాల్, పుట్‌బాల్, చెస్ అథ్లెటిక్స్, వంటి విభాగాల్లో ఉత్కంఠభరితమైన పోటీలు జరిగాయి.

నృత్య-సంగీత విభాగంలో క్లాసికల్ డాన్స్ సోలో, వెస్ట్రన్, ఫోక్ గ్రూప్ తదితర పోటీల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నాటక సాహిత్య విభాగంలో స్కిట్, మైమ్, ఎలక్యూషన్(తెలుగు, ఇంగ్లీషు), ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, స్టోరీ టెల్లింగ్, స్పెల్‌బి వంటి పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను చాటి చెప్పాయి. పోటీలన్నీ ప్రస్తుతం సెమీ ఫైనల్స్ దశకు చేరుకోగా, సోమవారం ఫైనల్స్ పోటీలు జరగనున్నాయి. విజేతలకు ముగింపు కార్యక్రమంలో ట్రోఫీలను, ప్రశంసాపత్రాలతోపాటు నగదు బహుమతులను అందజేవారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గాయత్రీ మహా యజ్ఞం

పొన్నూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: "ఓం భూర్భువ: స్వ: తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్" అనే గాయత్రీ మహా మంత్రంతో స్వర్ణపురి పట్టణం పులకించి పోయింది. పట్టణంలోని అతి మహిమాన్వితమైన, పురాతనమైన శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం24కుండముల

గాయత్రీ మహా యజ్ఞం ముగింపు జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గాయత్రీ హోమాన్ని నిర్వహించారు. పలువురికి ఉపనయన కార్యక్రమాలు జరిగాయి. అఖిల విశ్వ గాయత్రీ పరివార్ పొన్నూరుశాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రుత్విక్కు డివిఆర్ మూర్తి మాట్లాడుతూ ఆధ్యాత్మికతను కుల, మతాలకు అతీంగా విశ్వవ్యాప్తి చేయడమే గాయత్రీ పరివార్ యొక్క ముఖ్య లక్ష్యమని చెప్పారు. గాయత్రీ మహామంత్రం జపిస్తే గాయత్రీ మాత యొక్క అనుగ్రహాన్ని పొందవచ్చన్నారు. మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, విద్యావ్యాసంగం పట్ల శ్రద్ధ తదితర నైతిక విలువలు అలవడతాయన్నారు. మహాయజ్ఞంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తాము వెంట తెచ్చిన హోమద్రవ్యాలను అగ్నిదేవునికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. గత 24సంవత్సరాల నుంచి ఈ మహా క్రతువును నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పరివార్ సభ్యులు దమ్మాల వెంకటేశ్వర్లు, పులిపాటి శ్రీనివాసరావు, భవానీశంకర్, నారాకోడూరు పీఠం నిర్వాహకులు చండూరు వెంకట చలపతిరావు, మామిళ్ళపల్లి మీసేవా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని భక్తులకు ఏర్పాట్లు చేశారు.

రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థి వేదాన్ష్

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి1, ప్రభాత వార్త : మండలంలోని చమళ్లమూడి గ్రామం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి ఉప్పాళ వేదాన్ష్ రాష్ట్రస్థాయి ఆంగ్ల స్పెల్ బీ పోటీలో రెండవ స్థానం నిలిచినట్లు ఎంఈఓ సత్యనారాయణమూర్తి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓలు సత్యనారాయణమూర్తి, నిర్మల మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులలో ఆంగ్లభాషా పరిజ్ఞానాన్ని, పదకోశాన్ని పెంపొందించే లక్ష్యంతో మండలంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలలో స్పెల్బి లీఫ్ వర్డ్ పోటీలు నిర్వహించామన్నారు. దీనిలో భాగంగా ముంబైకి చెందిన విభా ఫౌండేషన్ సౌజన్యంతో ఎస్.సి.ఈ.ఆర్.టి రాష్ట్రస్థాయిలో విజయవాడ మెరీస్టెల్లా కళాశాలలో గత నెల 31వ తేదీన రెండు నుండి పన్నెండు తరగతుల వరకు స్పెల్ బీ (పదములకు అక్షరాలు పలుకుట, ఉచ్చరణలో స్పష్టత) పోటీలు నిర్వహించిందన్నారు. ఆంగ్లపదాల స్పెల్లింగ్ కు సంబంధించి కాన్సెప్ట్ లతో విద్యార్థులకు ఆన్లైన్ లో తర్ఫీదు నివ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండల, జిల్లాస్థాయిలో ఆన్లైన్ పరీక్షలు నిర్వహించి అందులో ప్రతిభ చూపిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేసామని తెలియజేశారు. విభా ఫౌండేషన్ నిర్వహించిన ఈ పోటీలకు జోనల్ స్థాయిలో చమళ్ళమూడి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండు, ఐదు తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉప్పాళ వేదాన్ష్, సిహెచ్.వెంకటసాయి ఎంపిక అయ్యారని చెప్పారు. వీరిలో వేదాన్ష్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచి మండలం పేరును రాష్ట్రం నలుమూలల విస్తరింప జేశాడు. ఇలాంటి పోటీల్లో రెండవ తరగతి

విద్యార్థి రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవడం ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల కృషి, నైపుణ్యాన్ని అర్థం చేసుకోవచ్చని వివరించారు. ఎస్.సి.ఈ.ఆర్.టి డైరెక్టర్ ఎం.వి కృష్ణారెడ్డి చేతుల మీదుగా విజేత వేదాన్ష్ ధ్రువపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచేందుకు విశేష కృషిచేసిన గైడ్ టీచర్ షహనాజ్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావులను మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కూటమి నేతలు, విద్యార్థులు, తదితరులు అభినందించారు.

పదవీ విరమణ సర్వ సాధారణం

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, శేష జీవితం ఆనందంగా గడపాలని వట్టిచెరుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. శాంతమ్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర బిసి వసతీగృహ సంక్షేమాధికారి తోట సాంబశివరావు పదవీ విరమణ సన్మాన సభ స్థానిక జడ్పీ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శాంతమ్మ మాట్లాడుతూ 40 సవంత్సరాల విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు. ఉద్యోగులు పనిచేస్తున్న సమయంలో అందిన సేవలే గుర్తింపునిస్తాయని వివరించారు. హాస్టల్ సంక్షేమ అధికారిగా అందించిన సేవలు మరువలేనివని తెలిపారు.ఈ సందర్భంగా వారంతా ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తోకల శారద, పి.నాగేశ్వరరావు, ఎస్కే భాషా, రామారావు, వెంకట శివరామ ప్రసాద్, ఎస్కె సుభాని, రామకృష్ణ, గోపీనాథ్, కవిత, నాగమణి, శ్రీలక్ష్మి, వెంకట సుబ్బారావు, లలిత కుమారి, సిఆర్పిలు కళ్యాణి, కొండలు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

8న సినీ లలిత సంగీత విభావరి

పొన్నూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: మాసం మాసం మానసోల్లాసం సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన రేపల్లెలోని శ్రీశృంగేరి శంకరమఠంలో సినీ లలిత సంగీత విభావరి కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సాహిత్యాభిమానులు, సాహితీ వేత్తలు, విద్యావేత్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆధునిక యుగంలో సమాజంలోని మనుష్యుల్లో కొంత వరకైనా ప్రశాంతతను చేకూర్చేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామన్నారు. ఇప్పటికి 19నెలల పూర్తయిందని, 20వ నెలలోకి అడుగిడుతున్నట్లు చెప్పారు. ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్యాంసులు, సినీ గాయకులు తాడేపల్లి సాయిప్రసాద్, నన్నపనేని విజయలక్ష్మి, దాసరి జయ పూర్ణావతిలతో సంగీత విభావరి కార్యక్రమం జరుగుతుందన్నారు.

కోర్టుల్లో వల్నరబుల్ విట్నెస్ డిపోజిషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

వల్నరబుల్ విట్నెస్ కమిటీ చైర్‌పర్సన్ జస్టిస్ గీతా మిట్టల్

గుంటూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : లైంగిక నేరాల బాధితులు, పిల్లలు, బెదిరింపుల మధ్య ఉన్న సాక్షులు మళ్లీ మానసిక వేదనకు గురికాకుండా, వారి వాంగ్మూలాలను సురక్షితమైన, భద్రమైన, పిల్లల అనుకూల వాతావరణంలో నమోదు చేసేందుకు అన్ని కోర్టుల్లో వల్నరబుల్ విట్నెస్ డిపోజిషన్ సెంటర్లు (వి డబ్ల్యూ డిసిలు) ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా నియమించిన వల్నరబుల్ విట్నెస్ కమిటీ చైర్‌పర్సన్ జస్టిస్ గీతా మిట్టల్ స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టు నియమించిన వల్నరబుల్ విట్నెస్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వల్నరబుల్ విట్నెస్

సెంటర్ల కమిటీ సహకారంతో ఆదివారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఎస్.ఆర్. శంకరన్ హాల్‌లో న్యాయాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ గీతా మిట్టల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలు, వికలాంగులు, దుర్వినియోగానికి గురైన బాధితులు వంటి వల్నరబుల్ సాక్షులకు అనుకూలమైన కోర్టు వాతావరణాన్ని కల్పించడమే కమిటీ లక్ష్యమని చెప్పారు. స్క్రీన్లు, అనువాదకులు, విరామాలు, సహాయక వ్యక్తులు వంటి ప్రత్యేక చర్యలను వినియోగించి, నిందితుడి హక్కులకు భంగం కలగకుండా న్యాయమైన వాంగ్మూలం అందేలా చూడాలని పేర్కొన్నారు. సాక్షులు నిందితులను ఎదుర్కోకుండా ప్రత్యేకంగా వేచి ఉండే గదులు, వీడియో కాన్ఫరెన్స్ గదులు, సహాయక వ్యక్తుల వినియోగం, నిందితులతో ముఖాముఖి కలవకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రధాన కోర్టు ప్రాంతానికి దూరంగా, పిల్లలకు అనుకూలంగా బొమ్మలు, ఆటవస్తువులు, పుస్తకాలు ఉండే విధంగా అన్ని వయస్సుల వారికి తగిన ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాక్షుల భద్రత కోసం ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఉండాలని అన్నారు. వాంగ్మూలం సమయంలో తల్లిదండ్రులు, సంరక్షకులు లేదా కౌన్సిలర్ వంటి నియమిత సహాయక వ్యక్తి సాక్షితో పాటు ఉండవచ్చని చెప్పారు. సాక్షుల పేరు, చిరునామా, పాఠశాల లేదా గుర్తింపు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు ఎట్టకుండా కఠినంగా నిషేధించాలని ఆమె స్పష్టం చేశారు. న్యాయమూర్తులు, కౌన్సిలర్లు సహా సిబ్బంది అంతా పిల్లలు, లైంగిక దాడి బాధితులు వంటి వల్నరబుల్ వ్యక్తులతో వ్యవహరించే తీరుపట్ల తగిన శిక్షణ పొందాలని ఆమె తెలిపారు. దర్యాప్తు లేదా తీర్పు సమయంలో సరళమైన, అర్థమయ్యే భాషను ఉపయోగించాలని, అవసరమైతే అనువాదకులు, సంకేత భాష నిపుణులు, ప్రత్యేక ఉపాధ్యాయులను వినియోగించాలని సూచించారు. ప్రశ్నలు అర్థం చేసుకునే సామర్థంపై దృష్టి పెట్టి,

మానసిక వేదనను తగ్గిస్తూ, నిరంతర సహాయాన్ని అందించాలని పేర్కొన్నారు. సాక్షుల హక్కులు, నిందితుడికి న్యాయమైన విచారణ హక్కు మధ్య సమతుల్యత ఉండాలని ఆమె నొక్కి చెప్పారు.ప్రతి ఒక్కరికీ సమానత్వం, న్యాయానికి చేరువ కల్పించాలనే చట్ట బద్ధతను పాటించాలని న్యాయాధికారులను ఆమె కోరారు. వల్నరబుల్ సాక్షులు సివిల్ లేదా క్రిమినల్ కేసుల్లో, కుటుంబ వివాదాల్లో, కస్టడీ వివాదాల్లో, లైంగిక దుర్వినియోగ బాధితులుగా, పితృత్వ కేసుల్లో, జువెనైల్ జస్టిస్ బోర్డుల ముందు, చిల్డ్రన్స్ కోర్టుల్లో హాజరవుతారని ఆమె తెలిపారు.జుజూదీదిల వినియోగం క్రిమినల్ కేసులకే కాకుండా సివిల్ కేసులు, కుటుంబ కోర్టులు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, చిల్డ్రన్స్ కోర్టుల వంటి ఇతర న్యాయ విభాగాలకు కూడా అనుమతించాలన్నారు. అన్ని న్యాయ విభాగాల్లో వల్నరబుల్ సాక్షుల వాంగ్మూలాల రికార్డింగ్‌కు అనుమతి ఇవ్వాలని ఆమె సూచించారు.పిల్లలు పలు ఇంటర్వ్యూలు ఎదుర్కోవడం, ట్రయల్‌కు ముందు దీర్ఘకాలం వేచిచూడటం, కోర్టు ఆలస్యాలు, నిందితుడిని ఎదుర్కోవడం, క్లిష్టమైన న్యాయ భాషలో ప్రశ్నలు, అవసరం లేని ప్రశ్నలు, నిజాయితీగా ఇచ్చిన సమాధానాలను నమ్మశక్యం కానివిగా చూపించడం వంటి కారణాల వల్ల పూర్తి స్థాయిలో తమ వాంగ్మూలాన్ని ఇవ్వలేకపోతున్నారని ఆమె అన్నారు.అనుచిత ప్రశ్నలు, న్యాయవాదుల అడ్డంకులు, పెద్దలు ఎలా సమాధానం చెప్పాలనే సూచనలు, సాక్షులను ఇబ్బంది పెట్టేలా రూపొందించిన క్రాస్ ఎగ్జామినేషన్, అనుమతికి సంబంధించిన పరిమితులు, కథనాలను మార్చుకోవాల్సిన పరిస్థితులు, మానసిక వేదన వల్ల ప్రక్రియ ఆలస్యం కావడం వంటి సమస్యలను ఆమె వివరించారు. నేరస్తుడిని ఎదుర్కోవడం, హింసాత్మక అనుభవాలను మళ్లీ చెప్పుకోవడం, దూషణాత్మక క్రాస్ ఎగ్జామినేషన్ వల్ల ద్వితీయ మానసిక గాయాలు కలుగుతున్నాయని చెప్పారు.దర్యాప్తు నుంచి తీర్పు వరకు వివిధ దశలలో పాటించాల్సిన మార్గదర్శకాలను అనేక న్యాయ తీర్పులు నిర్దేశించాయని, వాటిని పోలీసులు, వైద్యులు, మేజిస్ట్రేట్లు తప్పనిసరిగా పాటించాలని ఆమె తెలిపారు. ఈ మార్గదర్శకాలు ఐక్యరాజ్యసమితి మార్గదర్శకాలు, అంతర్జాతీయ పత్రాలు, భారతదేశంలోని చట్టాలు, అలాగే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, కెనడా, దక్షిణాఫ్రికా, యూకే, యూఎస్ఎ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల న్యాయ తీర్పుల ఆధారంగా రూపొందించబడ్డాయని ఆమె చెప్పారు.ఈ అన్ని అడ్డంకులను అధిగమించేందుకే వల్నరబుల్ విట్నెస్ కోర్ట్‌రూమ్‌లను ఆలోచించి అమలు చేస్తున్నామని జస్టిస్ గీతా మిట్టల్ తెలిపారు. కోర్టుకు ముందు సందర్శన, కోర్టు హాజరు, వాంగ్మూలం, క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో న్యాయ మూర్తులు నాయకత్వం చూపుతూ సాక్షులతో నేరుగా మమేకం కావాలని, గౌరవంతో వ్యవహరించాలని, ప్రశ్నలు న్యాయంగా, వయస్సుకు తగినట్లుగా ఉండాలని, సాక్షుల గౌరవం, ఆత్మగౌరవం మొత్తం ప్రక్రియలో కాపాడాలని ఆమె సూచించారు. గుంటూరు విచ్చేసిన జస్టిస్ గీత మిట్టల్ కు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వల్నరబుల్ విట్నెస్ డిపోజిషన్ సెంటర్ల కమిటీ అధ్యక్షులు జస్టిస్ జి. రామకృష్ణ ప్రసాద్, న్యాయ మూర్తులు జస్టిస్ ఆర్. రఘునందన రావు, జస్టిస్ వి. సుజాత, జస్టిస్ ఎస్. సమత, జస్టిస్ వి. గోపాల కృష్ణ, జస్టిస్ కిరణ్మయి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. కళ్యాణచక్రవర్తి, ఇతర జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ అధికారులు, పోలీస్ అధికారులు సరిత, తదితరులు పాల్గొన్నారు.

అంబటి రాంబాబుపై దాడి హేయమైన చర్య మండిపడ్డ బలసాని,సుచరిత

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : కాపు నేత, వైసీపీ సీనియర్ నాయకులు, మాజీమంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, వైసిపి నేతలపై టిడిపి గుండాలు దాడి చేయడం చాలా దుర్మార్గమైన చర్యని ప్రత్తిపాడు

నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్, మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. టిడిపి గుండాల చేతిలో గాయపడి జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న నియోజకవర్గ బీసీ నాయకుడు దారం అశోక్ కుమార్ యాదవ్, కార్యకర్త లక్ష్మణ్ లను కలసి పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరాధిస్తారు. ఈ సందర్భంగా బలసాని, సుచరిత మాట్లాడుతూ.. జనువరి 31వ తేదీ రాత్రి టిడిపి గుండాలు దాడి చేసి గాయపరచటం చాలా బాధాకరమైన విషయం అన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం రావణకాష్టల మండిపోతుందని, ఏకంగా టిడిపి గుండాలు కర్రలతో దాడి చేయడం ఆప్రజాస్వామ్య మన్నారు. అంబటి మాటల్లో ఏమాత్రం తప్పులేదని, ఆయన దేవాలయానికి వెళ్లి వస్తున్న సమయంలో టిడిపి గుండాలు ఒక్కసారిగా దాడిచేసి ఆయన వాహనాన్ని అడ్డుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ ఆయన మీద దాడి చేయడంతో ఆయన నోరుజారీ మాట్లాడడం జరిగిందన్నారు. ఆ సందర్భంలో చంద్రబాబు ఉన్నా అలాగే మాట్లాడతారన్న విషయాన్ని గుర్తెరగాలని తెలిపారు. మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాకు పార్టీలో క్రమశిక్షణ నేర్పించాడని వివరించారు. అంబటి ఇంటిని టిడిపి గుండాలు ధ్వంసం చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారే కానీ శాంతిభద్రతల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పోలీసులు ఏ విధంగా కూటమి ప్రభుత్వానికి బానిసలుగా బతుకుతున్నారని, ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. పోలీసుల తీరు మార్చుకోవాలన్నారు. చంద్రబాబు పాలనపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని, సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు ఏకంగా రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు ఎవరికి భయపడే వ్యక్తి కాదన్న విషయాన్ని ఆయన తెలిపారు. వెంటనే చంద్రబాబు నాయుడు పరిపాలనలో తీరు మార్చుకోవాలని 2029 ఎన్నికల్లో జగన్ సీఎం అయితే పరిస్థితి తారుమారుగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. వీరి వెంట వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

చిత్రకళను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

శ్రీకర కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కూరపాటి సాంబశివరాజు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : నేటి సమాజంలో చిత్రకళ అంటే పిల్లలకు తెలియని పరిస్థితిగా మారిపోయిందని, ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత చిత్రకళను

ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీకర కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కూరపాటి సాంబశివరాజు పిలుపునిచ్చారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని వెల్లటూరి ఆర్ట్స్ అకాడమీలో జరిగాయి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచి

2-2pg10 12 GNT_2-2pg10.qxd 01/Feb/26 10:30 PM Page 1

మహిళల ఛాంపియన్‌షిప్‌లో

భారత్ విజయం

న్యూఢిల్లీ: ఆతిథ్య నేపాల్‌పై 1-0 తేడాతో విజయంతో భారత్ తమ శాప్ అండర్ 19 మహిళల ఛాంపియన్‌షిప్ 2026 ప్రచారాన్ని ప్రారంభించింది. రెండవ అర్ధభాగంలో ఆట పునఃప్రారంభమైన వెంటనే పెర్ల్ ఫెర్నాండెజ్ (49వ నిముషం) ఆటలో ఏకైక గోల్ చేసింది. భారత్ ప్రారంభంలోనే ఆధిక్యాన్ని పొందాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించినా బంతిని తన నియంత్రణలోకి తీసుకురావడంలో విఫలమైంది. 10వ నిమిషంలో నేపాల్‌కు సొంతంగా ఒక అవకాశం లభించినా భారత గోల్ కీపర్ మున్నీ అడ్డుకుంది. మొదటి అర్ధభాగంలో ఎక్కువ భాగం రెండు జట్లు మిడ్‌ఫీల్డ్ లో పోరాటం చేసినా గోల్ చేసే అవకాశం లభించలేదు. రెండవ అర్ధభాగం ఇరు జట్లు హోరాహోరీగా పోరాడినా, భారత్ దాడిలో ముందుకు దూసుకెళ్లి కేవలం నాలుగు నిమిషాల్లోనే ఆధిక్యాన్ని సంపాదించింది. సబ్‌స్టిట్యూట్ ప్రీతికా నేపాల్‌కు చెందిన మాయా మాస్కేను దాటేసి, బాక్స్‌లోకి దూసుకెళ్లి, కట్‌బ్యాక్ ఇచ్చింది. నేపాల్ గోల్ కీపర్ భారత బ్యాక్‌లైన్‌ను దాటడానికి చేసిన ప్రయత్నాలను యంగ్ టైగెర్స్‌లు పదే పదే అడ్డుకుంది. ఆతిథ్య జట్టుకు గోల్డెన్ ఛాన్స్ వచ్చినా కెప్టెన్ సుశీల కెసి భారత పెనాల్టీ ప్రాంతంలోకి రాకుండా అడ్డుకుంది. చివరి దశలో భారత్ తిరిగి వేగం పుంజుకుంది, నేపాల్ సమం చేయడానికి అవకాశాలను సృష్టించకుండా నిరోధించింది. 89వ నిమిషంలో ఎలిజబెత్ చేసిన సుదీర్ఘ క్లియరెన్స్ తర్వాత ప్రీతికా ఛేజ్ చేసి విజయం వైపు దూసుకెళ్లింది.

థాయిలాండ్ మాస్టర్స్‌లో

ఛాంపియన్‌గా దేవిక

న్యూఢిల్లీ: థాయిలాండ్ మాస్టర్స్ 2026, మహిళల సింగిల్స్‌లో దేవిక సిహాగ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం బ్యాంకాక్‌లోని నిమిబుటర్ స్టేడియంలో జరిగిన 2026 థాయిలాండ్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్‌లో దేవిక సిహాగ్ తన జోరును కొనసాగించింది, మహిళల టైటిల్‌ను కైవసం చేసుకునే వరకు తీసుకెళ్లింది. మలేషియాకు చెందిన గో జిన్ వీ 8-21, 3-6 స్కోరు చేసిన తదుపరి గాయం కారణంగా రెండవ గేమ్‌కు దూరం కావడంతో ఫైనల్‌లో చాలా సులభమైన విజయాన్ని సాధించింది. ఇది దేవికకు తొలి వరల్డ్ టూర్ టైటిల్ మరియు 2024లో సింధు సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ టైటిల్ తర్వాత మహిళల సింగిల్స్ విభాగంలో భారత్‌కు తొలి సూపర్ 300+ టైటిల్‌గా నిలిచింది. సైనా నెహ్వాల్, పివి సింధు తర్వాత బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300+ ఈవెంట్లలో మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న మూడవ భారతీయురాలు కూడా దేవిక చరిత్ర సృష్టించింది. ఈ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్‌లో మాజీ టాప్10 క్రీడాకారిణి, హోమ్ ఫేవరెట్ సుపానిడా కటేథాంగ్‌పై భారీ విజయం సాధించిన తర్వాత భారత్ యువ క్రీడాకారిణి దేవిక టోర్నమెంట్ అంతటా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది, వరుస ఐదు మ్యాచ్‌ల్లో గెలిచింది. వాటిలో మూడు సీడెడ్ ఆటగాళ్లపై విజయాలు ఉన్నాయి. ఫైనల్స్ ఆమె దూకుడుగా ఆడటం ద్వారా తన ప్రత్యర్థిని మొదటి, రెండో గేమ్‌లో రెండంకెలకు కూడా చేరుకోనివ్వకుండా 21-8 తేడాతో గెలిచింది.

ప్రో రెజ్లింగ్ లీగ్‌లో.. ఫైనల్‌కు ఢిల్లీ వారియర్స్

న్యూఢిల్లీ: ప్రో రెజ్లింగ్ లీగ్ 2026లో ఉత్కంఠభరితమైన సెమీ ఫైనల్ 2లో మహారాష్ట్ర కేసరిని ఓడించి ఢిల్లీ దంగల్ వారియర్స్ ఫైనల్‌కు చేరుకుంది. ఒక బౌట్ నుండి మరొక బౌట్ కు నాటకీయంగా మారిన ఈ పోటీలో ఢిల్లీ జట్టు 5-4 తేడాతో విజయం సాధించింది. 62 కిలోల మహిళల పోటీలో ఢిల్లీ అంజ్లి ద్వారా మొదటి స్థానంలో నిలిచింది. ఆమె దుడోవా బిల్యానా జిమ్నోవాపై అద్భుతమైన ప్రదర్శన చేసింది. పవర్ మినిట్‌లో టేక్‌డౌన్‌లు, పుష్‌అవుట్‌లు మరియు నిర్ణయాత్మక నాలుగు పాయింట్ల మూవ్‌ను మిళితం చేసి, అంజ్లీ 12-4 తేడాతో ఢిల్లీకి తొలి ఆధిక్యాన్ని అందించింది. మహిళల టైలో (57 కిలోలు) మనీషా భన్వాలా కార్లా గొడినెజ్‌పై ఆధిపత్యం చెలాయించడంతో మహారాష్ట్ర 15-0 టెక్నికల్ సుపీరియారిటీ విజయాన్ని సాధించి టైను సమం చేసింది. హెవీవెయిట్ పోరులో కెప్టెన్ రాబర్ట్ బరాన్ రెండవ పీరియడ్‌లో ప్రత్యర్థిపై పూర్తి నియంత్రణ సాధించింది రోనక్‌ను 11-1తో ఓడించి మహారాష్ట్రను ఆధిక్యంలో ఉంచాడు. మహిళల పోటీలో (53) నిషు భన్వాలా సారికాపై ఆధిక్యం పెంచింది. రెండవ పీరియడ్‌లో మహారాష్ట్ర 7-6 తేడాతో విజయం సాధించి 3-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఓటమి ఒత్తిడిని ఎదుర్కొంటూ, పురుషుల విభాగంలో (57) శుభం కౌశిక్ పవర్ మినిట్‌లో ఢిల్లీకి అద్భుతమైన నాలుగు పాయింట్లతో లోటును తగ్గించాడు. ఆ తర్వాత నాలుగు పాయింట్ల టేక్‌డౌన్‌తో 11-10 విజయాన్ని సాధించి ఢిల్లీని పోటీలో నిలిపాడు. యూరోపియన్ ఛాంపియన్ అనస్తాసియా అల్బీనా హర్షిత మోర్‌తో తన అనుభవాన్ని ప్రదర్శించడంతో (76) మహిళల 7-5 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌ను తీసుకువచ్చింది. ప్రారంభ పోటీ తర్వాత ఢిల్లీ తొలిసారిగా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

ఆస్ట్రేలియా ఓపెన్ ఛాంపియన్‌గా అల్కరాజ్



న్యూఢిల్లీ: టెన్నిస్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ చరిత్ర సృష్టించాడు. హోరాహోరీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో సెర్బియా దిగ్గజం నొవాక్ జకోవిచ్‌ను ఓడించి మరో గ్రాండ్ స్లామ్ టైటిల్ సాధించి ఛాంపియన్‌గా నిలిచాడు. మెల్‌బోర్న్ పార్క్‌లో ఆదివారం దాదాపు మూడు గంటలపాటు సాగిన ఈ ఫైనల్‌లో మ్యాచ్‌లో జకోవిచ్ పై అల్కరాజ్ 2-6, 6-2, 6-3, 7-5 తేడాతో నెగ్గాడు. మెల్‌బోర్న్ పార్క్‌లో 11వ టైటిల్‌ను గెలుచుకోవాలనే లక్ష్యంతో జోకోవిచ్ ఈ ఫైనల్‌ను ఘనంగానే ప్రారంభించాడు. మొదట్లో జకోవిచ్ ప్రత్యర్థి అల్కరాస్‌పై పైచేయి సాధించాడు. తొలి సెట్‌ను 6-2తో గెలుచుకున్నాడు. కానీ రెండో నుంచి సీన్ రివర్స్ అయ్యింది. అల్కరాజ్ ఊహించని రీతిలో కమ్‌బ్యాక్ ఇచ్చాడు. దీంతో 6-2తో ఈ సెట్‌ను దక్కించుకున్నాడు. ఆ తర్వాత మూడో సెట్ ప్రారంభానికి ముందు జకోవిచ్ మెడికల్ బ్రేక్ తీసుకున్నాడు. బ్రేక్ తర్వాత కూడా సెర్బియన్ స్టార్ ఫిట్‌నెస్ లోపం స్పష్టంగా కనిపించింది. కోర్టులో చురుగ్గా కదులుతూ అల్కరాజ్ ఆధిపత్యం ప్రదర్శిస్తుండగా, కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు జకోవిచ్ తీవ్రంగా కష్టపడాల్సి వచ్చింది. అయినప్పటికీ మూడో (6-3) సెట్‌నూ అల్కరాజ్ నెగ్గాడు. ఇక నాలుగో సెట్ లో ఒక దశలో 5-5తో ఉత్కంఠ నెలకొన్నా చివరికి అల్కరాజ్ 7-5తో నెగ్గాడు.

వరల్డ్ కప్‌కు కౌంట్‌డౌన్

ఐదు రోజుల్లో టి20 ప్రారంభం.. 15న భారత్, పాక్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్

న్యూఢిల్లీ: టీ20 వరల్డ్ కప్ 2026 కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మరో ఏడు రోజుల్లో భారత్, శ్రీలంకలలో ఈ క్రికెట్ పండుగ మొదలుకానుంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు తలపడుతున్నాయి. ఈ జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. యుఎస్ఎ నమీబియా, నెదర్లాండ్స్ మరియు పాకిస్తాన్‌లతో కూడిన గ్రూప్ ఎ లో భారత్ ఉంది. ఇక ప్రస్తుత ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న టీమ్ ఇండియా మళ్లీ టైటిల్ గెలవాలని పట్టుదలతో ఉంది. ఈ నెల 7వ తేదీన అమెరికాతో జరిగే మ్యాచ్‌తో భారత్ తన ప్రపంచకప్ ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. అనంతరం 12న ఢిల్లీలో నమీబియాతో తలపడుతుంది. ఇక క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూసే భారత్-పాకిస్థాన్ హైవోల్టేజ్ పోరు 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరగనుంది. గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌ను 18న అహ్మదాబాద్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ ఆడుతుంది. ఇక భారత జట్టులో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉన్నారు. బౌలింగ్‌లో బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ భరోసా ఇస్తున్నారు. కానీ, ఒక స్టార్ ఆటగాడికి మాత్రం టీ20 వరల్డ్ కప్ ఆడే అదృష్టం ఇంకా కలగలేదు. అతనే స్టార్ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్. టీ20 క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ చాహల్ కావడం విశేషం. చాహల్ ఇప్పటివరకు 329 టీ20 మ్యాచ్‌లు ఆడి 23.60 సగటుతో ఏకంగా 384 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లోనూ 80 మ్యాచ్‌ల్లో 96 వికెట్లు తీశాడు. ఇంతటి అద్భుత రికార్డు

ఉన్నా, 35 ఏళ్ల చాహల్‌కు ఇప్పటివరకు ఒక్క వరల్డ్ కప్ మ్యాచ్ ఆడే అవకాశం రాకపోవడం గమనార్హం. చాహల్ మాత్రమేకాదు, టీమ్‌ఇండియా స్టార్‌బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా ఈ విషయంలో దురదృష్టవం తుడిగా నిలిచాడు. రెండు ఫార్మాట్లలో భారత్‌కు కెప్టెన్‌గా ఉన్నగిల్, ఇప్పటివరకు ఒక్క టీ20 ప్రపంచకప్ కూడా ఆడలేదు. ఈసారి కూడా సెలక్టర్లు గిల్ కంటే సంజూ శాంసన్‌కే మొగ్గుచూపారు. ఇక చాహల్ విషయానికి వస్తే, అతను 2023 ఆగస్టులో వెస్టిండీస్‌తో తన చివరి అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత జట్టులో చోటు కోల్పోయిన అతను, ప్రస్తుతం భారత్‌న్యూజిలాండ్ సిరీస్‌లో హిందీ కామెంటేటర్‌గా కొత్త అవతారంలో కనిపిస్తున్నాడు. మైదానంలో ఉండాల్సిన ఆటగాడు మైక్ పట్టుకుని విశ్లేషణలు ఇస్తున్నాడు. సూర్యకుమార్ యాదవ్ లేదా అభిషేక్ శర్మ వంటి బ్యాటర్లను కాదని, బౌలర్‌ను ఎంచుకోవడం చర్చనీయాంశమైంది.

న్యూ మెక్సికో ఓపెన్‌లో కృష్ణకు షాట్‌పుట్ టైటిల్

న్యూఢిల్లీ: న్యూ మెక్సికో ఓపెన్-2026లో షాట్‌పుట్‌లో భారత్ షట్లర్ కృష్ణ జయశంకర్ ఇండోర్ మహిళల షాట్ పుట్ జాతీయ రికార్డును తిరిగి రాసింది. ఆమె 16.63 మీటర్ల కొత్త వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనతో మహిళల షాట్‌పుట్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. న్యూ మెక్సికోలోని అల్బుకెర్కీలో ఆదివారం జరిగిన ఇండోర్ మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో కృష్ణ తన జాతీయ రికార్డును మెరుగుపరుచుకుంది. కృష్ణ తన రెండవ ప్రయత్నంలో 16.63 మీటర్ల బెస్ట్ విసిరి తన మునుపటి భారతీయ రికార్డును (16.03 మీ) అర మీటర్ కంటే ఎక్కువ మెరుగుపరుచుకుని ఈ సంవత్సరంలో తన రెండవ టైటిల్‌ను గెలుచుకుంది. ఆమె 15 మీటర్ల కంటే ఎక్కువ దూరం ఒకే ఒక్క త్రో మాత్రమే చేయగలిగినప్పటికీ, రజత పతక విజేత హన్నా రిచర్డ్‌సన్ 15.94 మీటర్లను అధిగమించగలిగింది. 23 ఏళ్ల కృష్ణ యుఎస్ఎ యొక్క ఎన్‌సిఎఎ లోని నెవాడా విశ్వవిద్యాలయం తరపున పోటీ పడుతోంది. షాట్ పుట్ మరియు డిస్కస్ త్రో రెండింటిలోనూ ప్రాతినిధ్యం వహిస్తోంది.

ఈక్విటీ మార్కెట్లకు బడ్జెట్ షాక్

రూ.10 లక్షలకోట్ల టర్నోవర్ లాస్ నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

ముంబయి,ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్ 2026 ప్రకటన స్టాక్ మార్కెట్లకు భారీ షాక్ ఇచ్చింది. ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్‌లావాదేవీలపన్ను పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడ్డారు. ఫలితంగా, గత ఆరేళ్లలో బడ్జెట్ రోజున సూచీలు ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. బడ్జెట్ రోజు ట్రేడింగ్‌లో సుమారు 10 లక్షలకోట్లు టర్నోవర్ ఆవిరి అయిపోయిందని ట్రేడర్లు అంచనావేసారు. ఆదివారం జరిగిన ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు దాదాపు 2 శాతం మేర నష్టపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 80,723 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 495 పాయింట్లు కోల్పోయి 24,825 వద్ద ముగిసింది. రోజు మధ్యలో అమ్మకాల ఒత్తిడి తారాస్థాయికి చేరడంతో సెన్సెక్స్ ఏకంగా 3,000 పాయింట్ల వరకు పతనమై 79,899.42 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. నిఫ్టీ కూడా 24,572 స్థాయికి పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఎస్టీటీ పెంపును ప్రకటించడమే ఈ అమ్మకాలకు ప్రధాన కారణమైంది. ఫ్యూచర్స్ ట్రేడ్స్‌పై పన్నును 0.02 శాతం నుంచి 0.05 శాతానికి, ఆప్షన్స్ ప్రీమియంపై పన్నును 0.1 శాతం నుంచి 0.15 శాతానికి పెంచారు. ఈ నిర్ణయంతో ట్రేడింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. మార్కెట్‌లోని భయాలకు అద్దం పట్టే ఇండియా విక్స్ సూచీ దాదాపు 12 శాతం ఎగబాకింది. ఈ నష్టాలు కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 2 శాతం పైగా నష్టపోయాయి. ఐటీ రంగం మినహా అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లు అత్యధికంగా 6 పతనమవగా, మెటల్ షేర్లు 4 శాతం నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, ఓఎన్‌జీసీ వంటి షేర్లు 6 శాతం వరకు నష్టపోగా, ప్రతికూల మార్కెట్‌లోనూ విప్రో, టీసీఎస్ వంటి ఐటీ స్టాక్స్ 2 లాభపడి కాస్త ఊరటనిచ్చాయి. బిఎస్ఇలో మొత్తం 1759 కంపెనీలషేర్లు పెరిగితే 2375 కంపెనీల షేర్లు క్షీణించాయి. కేవలం 182 కంపెనీలషేర్లు యథావిధిగా కొనసాగాయి.

క్రిప్టో లావాదేవీలు జాప్యంచేస్తే జరిమానా

ఏప్రిల్ 1వ తేదీ నుంచే అమలులోకి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1: కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో క్రిప్టో లావాదేవీలు సకాలంలో తెలియజేయకపోతే జరిమానాలు విధించాలనినిర్ణయించారు. కొత్త ప్రతిపాదనలు వచ్చే ఏప్రిల్ 1వ తేదీనుంచి అమలులోకి వస్తాయి. ఆదాయపుపన్ను చట్టం 2025 ప్రకారం సెక్షన్ 509నిర్దేశించిన విధంగా క్రిప్టో లావాదేవీలు వివరాలు సకాలంలో వెల్లడించకపోతే భారీ జరిమానా కూడా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. క్రిప్టో ఆస్తులు ఎప్పటికప్పుడు చట్టసంస్థలకు నివేదించాలని

కోరారు. రోజుకు రూ.200 చొప్పున జరిమానా ఉండాలనిసూచించారు. సరైన వివరాలు నిర్దిష్టమైన వ్యవధిలో ఇవ్వకపోతే రూ.50వేలు జరిమానా కూడా ప్రతిపాదించారు. నివేదికలు ఇవ్వకపోతే రోజుకు రూ.200, వివరాలు లేకుండా రూ.50వేలు జరిమానాలు ఈ బడ్జెట్ నుంచే అమలవుతాయి. క్రిప్టో ఎక్ఛేంజిలు, ఇతర సంస్థలు ఎప్పటికప్పుడు నిర్దేశిత నియంత్రణ సంస్థలకు నివేదికలు ఇవ్వాల్సి ఉంటుంది. క్రిప్టో కస్టమర్ల రోజువారి లావాదేవీలు ఆదాయపు పన్నుశాఖకు కూడా అందచేయాలి. జాప్యంతో రిటర్నులు దాఖలుచేసినవారికి ఎలాం టి చర్యలు జరిమానా అన్నది మాత్రం స్పష్టంచేయలేదు. అసంపూర్తి వివరాలపైనా స్పష్టత ఇవ్వలేదు.

ఎంఎస్ఎంఇ రంగానికి రూ.10 వేల కోట్లతో ప్రత్యేక నిధి

ముంబయి,ఫిబ్రవరి 1: చిన్నమధ్యతరహాసూక్ష్మ పరిశ్రమలరంగం ఎంఎస్ఎంఇ భారత్ ఆర్థిక వృద్ధికి గ్రోత్ ఇంజిన్ వంటిదని అందుకోసమే ప్రత్యేకంగా రూ.10వేల కోట్లతో గ్రోత్‌ఫండ్ ఏర్పాటుచేసినట్లు కేంద్రంప్రకటించింది. తొమ్మిదవ బడ్జెట్‌లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కొన్ని ఉపశమనాలు కల్పించింది. ఈ రంగంలో వృత్తి నైపుణ్యం ఉన్న కార్మిక కొరత ఎక్కువ ఉందని ఏకీభవించారు. ట్రేడ్ రిసీవబుల్స్ వ్యవస్థ (ట్రెడ్స్)ద్వారా ప్రభుత్వం రూ.7 లక్షలకోట్ల నిధులను అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. ఎంఎస్ఎంఇలనుంచి అన్ని కొనుగోళ్లను ఈ ప్లాట్‌ఫామ్‌పైనుంచే నిర్వహిస్తారు. ప్రభుత్వరంగ సంస్థలు కొనుగోళ్లు ఎంఎస్ఎంఇలనుంచి మాత్రమే కొనుగోలుచేయాలని నిర్దేశించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా క్రెడిట్ గ్యారంటీ ఫండ్‌ట్రస్ట్ ఏర్పాటుచేసింది. ట్రెడ్స్ ప్లాట్‌ఫామ్‌పై ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ కోసం ఉపకరిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ ఈమార్కెట్‌ప్లేస్ ట్రెడ్స్‌తో మొత్తం సమాచారం పంచుకోవాలి. ఎంఎస్ఎంఇ రంగంలో ఛాంపియన్లుగా పారిశ్రామిక వేత్తలను తీరినచదిద్దే లక్ష్యం ఉందని ఆర్థికమంత్రి వెల్లడించారు.మొదటిసారి వ్యాపారంచేసేవారికి ఈ ఫండ్ తోడ్పాటునిస్తుంది. స్వయం సమృద్ధినిదులు 2021లో ఏర్పాటుచేసారు. ఆనాడు ఎంఎస్ఎంఇలకు రూ.2వేల కోట్లుకేటాయించారు. ఎంజినరేగా తరహాలోనే ఎంఎస్ ఎంఇ రంగం కూడా ఉపాధిరంగం రోజుకు రూ.300 నుంచి రూ.500 వరకూ చెల్లించే విధంగా మార్పులుచేసింది. అలాగే ప్రభుత్వం రూ.1200 కోట్లతో ఫండ్‌ఆఫ్ ఫండ్స్, రూ.9 వేల కోట్లతో గ్యారంటీ ఎమర్జన్సీ క్రెడిట్‌లైన్, రూ.1500 కోట్లు ఎంఎస్ఎంఇ పనితీరు వృద్ధికోసం, రూ.3860 కోట్లు పిఎం విశ్వకర్మ కింద కేటాయింపులు జరిపింది. ఇవన్నీ కూడా ఎంఎస్ఎంఇ రంగానికి ఊతం ఇచ్చేవేనని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

షేర్ల బైబ్యాక్, డివిడెండ్‌లు కూడా ఎల్టీసిజియే

ఆర్థికశాఖ ప్రతిపాదనలు ఏప్రిల్ నుంచి అమలులోకి..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ప్రభుత్వం ఇకపై షేర్ల బైబాక్‌ను కూడా పన్నుల వ్యవస్థపరిధిలోకి తెస్తోంది. బైబాక్ లావాదేవీలనుంచి వచ్చే రాబడులు, డివిడెండ్ ఆదాయాలను కూడా మూలధన లబ్ధికిందనే పరిగణించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న వ్యవస్థీకృత లోపాలను అరికట్టి మధ్యవర్తిత్వ ఛాన్స్‌లు కూడా తగ్గించాలని నిర్ణయించింది. ఇప్పటివరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను శ్లాబ్‌లపరిధిలోనే పరిగణించేంది. ప్రత్యేకించి డివిడెండ్ ఆదాయవనరులను ఈకోవలోనే చూసేది. ఇకషేర్ల కొనుగోళ్లు బైబాక్ వంటివి మూలధన లబ్ధికిందకే వస్తాయని, అందువల్ల మూలధన లబ్ధిపైనా పన్నులు ఉంటాయని సూచించింది. దీర్ఘకాలిక మూలదన లబ్ధి పై 12.5శాతం ఉంటుందని నిర్ణయించారు. ప్రమోటర్లు,నాన్‌ప్రమోటర్లు ఈ అధిక పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈ పన్నురేట్లు అమలవుతాయి. కార్పొ రేట్‌ప్రమోటర్లు 22శాతం, నాన్ కార్పొరేట్ ప్రమో టర్లు యథావిధిగా 30శాతం పన్ను శ్లాబులోనే చెల్లించాల్సి ఉంటుంది. షేర్లబైబాక్‌పై పన్ను విదింపు ఇన్వెస్టర్లకు ఉపశమనం కలిగిస్తుందని ఆర్థికశాఖ కార్యదర్శి చెపుతున్నారు. ఇప్పటివరకూ భారీ కంపెనీలన్నీ కూడా వేలకోట్ల విలువైన షేర్లను బైబాక్‌చేసిన సంగతి తెలిసిందే. నిఫ్టీ ఐటి సూచీ 0.6శాతం ఆదివారంపెరిగితే విప్రో,టిసిఎస్‌లు రెండు, 1.7శాతం చొప్పున పెరిగాయి.

సెక్యూరిటీ లావాదేవీ పన్నుతో బ్రోకరేజి సంస్థల షేర్లు ధమాల్..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: సెక్యూరిటీ లావాదేవీలపై పన్ను విధిస్తున్నట్లు కేంద్ర బడ్జెట్‌లో పొందుపరచడంతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అలాగే బ్రోకరేజి ఆధారిత ఎక్స్ఛేంజి సంబంధిత కంపెనీల షేర్లు భారీగాఅంటే 12శాతం పతనం అయ్యాయి. సెక్యూరిటీ లావాదేవీల పన్నును డెరివేటివ్స్‌పై పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌వెల్లడించారు. దీనితో ఎస్టీట ఫ్యూచర్ కాంట్రాక్టులపై 0.02 నుంచి 0.05శాతం పెరుగుతున్నట్లు వెల్లడి అయింది. ఫ్యూచర్స్ ఆప్షన్ల విభాగంలో ఈపెంపుతో బ్రోకరేజి స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఎంసిఎక్స్ 11.60శాతం క్షీణించి రూ.2232.15 వద్దట్రేడ్ అయితే ఏంజెల్‌వన్ 8.61శాతం క్షీణించి రూ.2320వద్ద స్థిరపడింది. ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసులు సంస్థ కూడా 8.06శాం క్షీణించి రూ.303.80 వద్ద ఇనలిచింది. బిలియన్‌బ్రెయిన్స్ గారేజి వెంచర్స్ గ్రో కంపెనీ 5.11శాతం, ఆనంద్‌రాఠి షేర్ బ్రోకర్లు 2.03శాతం చొప్పున క్షీణించాయి. ఫ్యూచర్స్ ఆప్షన్స్ ట్రేడింగ్‌కు కేంద్రం వ్యతిరేకం కాదని, చిన్న ఇన్వెస్టర్లు నష్టాల పాలవుతున్నారని, అందువల్లనే ఎస్టీటి కేవలం ఎఫ్‌అండ్‌వో రంగంపైనే పెంచామని అన్నారు. 90శాతం మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఎఫ్‌అండ్‌వో విభాగంలో నష్టాలపాలవుతున్నారు. లక్షరూపాయల ఫ్యూచర్స్ విక్రయిస్తే ట్రేడర్లు రూ.20 చెల్లించాలి. అంతకుముందురూ.12.50 మాత్రమే ఉండేది. పదివేల ఆప్షన్ కాంట్రాక్టుసేల్‌కు ఎస్‌టిటి రూ.6.25 ఉంచి రూ.10 వరకూ పెంచిందని బ్రోకింగ్ సంస్థలు చెపుతున్నాయి.

బిఎస్ఎన్ఎల్‌కు రూ.28,473కోట్లు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1: ప్రభుత్వరంగంలోని బిఎస్ఎన్ ఎల్‌కు కేంద్రం బడ్జెట్‌లో రూ.28,473 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌కంటే 33శాతం తక్కువగానే కేటాయింపులు జరిపింది. వయబులిటీ గ్యాప్‌ఫండింగ్ ద్వారా 476 కోట్లు, ఉద్యోగుల పదవీవిరమణకింద కొంత కేటాయింపులు మొత్తం రూ.30,188 కోట్లు కేటాయించింది. అదనంగా 24 వేల 4జి సైట్‌లు ఏర్పాటుచేస్తోంది. ప్రస్తుతం ఉన్న లక్ష 4జి సైట్లకుతోడు అదనంగా వీటిని ఏర్పాటుచేస్తుంది.2024లో కేంద్రం 56,785కోట్లు కేటాయించింది. 2025లో 82,054కోట్లు కేటాయిస్తే మూలధన వ్యయం కింద బిఎస్ఎన్ఎల్‌కు విడతలవారీగా 2019 నుంచి ఇప్పటివరకూ రూ.3.22 లక్షలకోట్లు విడుదచలేసింది. ఈ మొత్తంలోనే 2022లో 1.64 లక్షలకోట్లు, 4జి, 5జి స్పెక్ట్రమ్‌కోసం 203లో రూ.89వేల కోట్లు కేటాయింపులు జరిపింది. మంబైల్‌సర్వీసులను వచ్చేఏడాదిచివరికి 50 శాతం పెరగాలన్న లక్ష్యం విధించింది. ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్ 15నుంచి 20శాం పెంచాలని నిర్ణయిం మచారు. సగటు రాబడి సర్కిళ్లవారీగా రూ.175వరకూ ఉన్నట్లు తేలింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14